

# 19 సూర్య ఉత్తరాంధ్ర

నేటి దినపత్రిక

www.suryaa.com

19వ వసంతంలోకి ...

విశాఖపట్నం, శ్రీకాకుళం విజయనగరం

ఆదివారం 21-12-2025 పేజీలు : 20


## విశాఖ వేదికగా నేడు
# మహిళా టీ20




➢ విశాఖ వేదికగా జరగనున్న మ్యాచ్
➢ తలపడుతున్న భారత్ - శ్రీలంక జట్లు
➢ మ్యాచ్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు

2వ పేజీలో



## వచ్చే జూన్ నాటికి
# చెత్త రహిత రాష్ట్రం

3వ పేజీలో





➪ జనవరి 26 వరకు రోడ్డుపై వేస్ట్ అనేది కనపడకుండా టార్గెట్ పెట్టుకున్నాం ➪ స్వచ్ఛ రథాల సంఖ్య వందకు పెంచి అందుబాటులోకి తీసుకొస్తాం ➪ నిజమైన స్వచ్ఛ సేవకులు పారిశుధ్య కార్మికులే ➪ వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నాం ➪ ఆన్లైన్ నుంచి సుపరిపాలనకు పాలకు శ్రీకారం ➪ దేశానికే తలమానికంగా ఏపీని మార్చుతాం ➪ సూపర్ సిక్స్ అమలు చేసి మీ రుణం తీర్చుకున్నాం ( ముఖ్యమంత్రి చంద్రబాబు )

## ఆనందపురం పోలీసులకు
# కొత్త చిక్కులు...!



- గోమాంసం కేసులో కోర్టు స్పష్టమైన ఆదేశాల .!
- గో మాంసాన్ని ధ్వంసం చేయాలని కోర్టు ఉత్తర్వులు..!
- రోజులు గడుస్తున్న ఇంకా కోల్డ్ స్టోరేజ్ లోనే గో మాంసం..

2 లో

## విశాఖలో వాజ్‌పేయి కాంస్య
# విగ్రహావిష్కరణ



- ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రి బండి సంజయ్, అనగని సత్యప్రసాద్ హాజరు

2వ పేజీలో



## మట్టి తవ్వ కాలలో పురాతన
# శ్రీ రాముని రాతి విగ్రహం

➢ భారీగా తరలివచ్చి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు ➢ విగ్రహం ప్రతిష్ఠించి శ్రీ రాముని ఆలయం నిర్మించాలని కోరుతున్న భక్తులు

(వార్త 3వ పేజీలో )

## తీరానికి కొట్టుకొచ్చిన
# భారీ నీలి తిమింగలం

అచ్చుతాపురం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్: సముద్ర జీవులు మృత్యువాతపడి తీరానికి కొట్టుకొచ్చే సందర్భాలు చాలానే ఉంటాయి..

2వ పేజీలో



# విశాఖ వేదికగా నేడు మహిళా టి 20

(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)

విశాఖ వేదికగా ఆదివారం భారత్ – శ్రీలంక ఉమెన్స్ జట్టు మధ్య టి20 మ్యాచ్ జరగనుంది.ఇప్పటికే మ్యాచ్ నిర్వహణకు సంబంధించి ఏ సి ఏ ప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. విశాఖలో ఈనెల 21 అలాగే 23వ తేదీలలో రెండుసార్లు ఈ జట్లు తలపడనున్నాయి.టి20 మ్యాచ్ కావడంతో ఈ మ్యాచ్ను తిలకించేందుకు క్రికెట్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.అటు భారత్ ఇటు శ్రీలంక జట్ల బలబలాలు చూసుకుంటే, ఈ రెండు జట్లు సమ ఉజ్జిగా ఉన్నట్లు తెలుస్తుంది.అయితే భారత్ కు విశాఖ హెూం గ్రౌండ్ కావడంతో ఎక్కువ భారత్ కే విజయ అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.విశాఖ మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో భారత పురుషుల జట్టు ఆడిన చాలా మ్యాచులలో విజయం సాధించిన దాఖలాలు ఉన్నాయి.ఇప్పుడు భారత మహిళా జట్టు వంతు వచ్చింది.ఈ జట్టు కూడా పురుషుల జట్టుకు ఏమీ తీసుకోకుండా అన్ని విభాగాలలో బలంగా ఉంది. ప్రత్యర్థి జట్టును ఓడించే సత్తా కూడా ఉంది. అయినప్పటికీ కూడా శ్రీలంక జట్టు భారత్ చేతిలో అంత సులువుగా ఓడిపోయే పరిస్థితిలో లేదన్నది వాస్తవం. భారత్ హెూమ్ గ్రౌండ్ లోనే భారత్ జట్టును ఓడించాలని శ్రీలంక జట్టు కసిగా ఉంది. చివరి ఓవర్ చివరి బంతి వరకు పోరాడాలని లక్ష్యంతో శ్రీలంక ఉంది.ఎట్టి పరిస్థితిలో కూడా భారత చేతిలో ఓడిపోకూడదనే అభిప్రాయంతో స్పష్టంగా ఉంది. అటు భారత్ కూడా శ్రీలంకకు అటు బౌలింగ్ లోను ఇటు బ్యాటింగ్ లోను గట్టిగా కౌంటర్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉంది.అమి తుమి తేల్చుకునేందుకు రెడీ అయింది. అయితే భారత్ బౌలింగ్లో కొంచెం లోటుపాట్లు ఉన్నాయి సరిదిద్దుకుంటే సరిపోతుంది. ఇక బ్యాటింగ్లో చూడనవసరం లేదు భారత మహిళ బ్యాట్స్మెన్ను ఎటువంటి బాల్ అయినా గ్రౌండ్ బయటకి పంపించగల సత్తా గల సమర్థులు.ఈ ఆదివారం మధురవాడ క్రికెట్ స్టేడియంలో జరిగే మ్యాచ్ మాత్రం మంచి రసవత్తరంగా జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.అటు క్రికెట్ అభిమానులు కూడా ఈ మ్యాచ్ను తిలకించేందుకు చాలా ఆసక్తిగా ఉన్నారు.భారత జట్టుకు మద్దతుగా భారీ ఎత్తున అభిమానులు గ్రౌండ్ కు చేరుకోనున్నారు.మ్యాచ్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బందు లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**సిరీస్ లో తొలి మ్యాచ్..**హర్మత్ ప్రీత్ కౌర్ సారథ్యంలో భారత్ బలగం, చమరి ఆటపత్తు నాయకత్వంలో శ్రీలంక సేన సమ మారానికి సమాయత్తమయ్యారు. ఇటీవల ఇక్కడ జరిగిన మహిళల వన్డే వరల్డ్ కప్ మ్యాచ్లకు క్రీడాభిమానుల నుంచి విశేష ఆదరణ లభించిన నేపథ్యంలో ఆదివారం జరగనున్న టీ20 మ్యాచ్కు ప్రాధాన్యత పెరిగింది. అంతేకాకుండా వన్డే వరల్డ్ కప్పు గెలుచుకున్న భారత్ మహిళా క్రికెటర్లు మరోసారి ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో ఆడనున్న నేపద్యంలో క్రీడాభిమానులలో ఆసక్తి నెలకున్నది. భారత్ జట్టులో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్, జెమీమా రోడ్రిగ్స్, శృతి వ సేందాన రిచా ఘోష్, దీప్తి శర్మతోపాటు ఆంధ్ర క్రికెటర్ శ్రీచరణి ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు.అన్ని రంగాలలో పటిష్టంగా ఉన్న భారత్ మహిళలకు వరల్డ్ కప్ విజయంతో పెంపొందించుకున్న ఆత్మవిశ్వాసం తోడుకానుంది. ఇక శ్రీలంక జట్టులో టాప్ ఆర్డర్ బ్యాటర్లతోపాటు స్పిన్నర్లు ప్రభావం చూపే అవకాశాలున్నాయి.

**వరల్డ్ కప్ ఫైనల్ తర్వాత తొలి మ్యాచ్...**వరల్డ్ కప్ ఫైనల్లో విజయం సాధించిన తర్వాత భారత్ మహిళా క్రికెటర్లు దాదాపు 40 రోజుల తర్వాత మ్యాచ్ ఆడనున్నారు. దీంతో మ్యాచ్కు మూడు రోజుల ముందుగానే నగరానికి చేరకున్న భారత్ మహిళలు పిట్నెస్ సాధనపై దృష్టి సారించారు. శ్రీలంక మహిళా క్రికెటర్లు కూడా వరల్డ్ కప్ మ్యాచ్ల తర్వాత సిరీస్ ఆడనున్న నేప వైద్యంలో ముమ్మరంగా బ్యాటింగ్ బౌలింగ్ సాధన చేశారు.

# అనందపురం పోలీసులకు కొత్త చిక్కులు...!!

**● లక్షల టన్నుల గో మాంసం ఖననం చేసేందుకు మినీ మేషాలు లెక్కిస్తున్న పోలీసులు ● ఆనందపురం పోలీసుల తీరుపై హిందూ సంఘాల మండిపాటు ● తమ మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరికలు ● ఈ కేసులో సీపీ,డీసీపీ దృష్టి సారించాలని సంఘాలు వినతి**




(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆనందపురం లో గోమాంసం కేసు అనందపురం పోలీసుల కు కొత్త చిక్కులు వచ్చి పడ్డాయి.ఇప్పటికే ఈ విషయంలో ఈ స్టేషన్ పోలీస్ అధికారుల పై చాలా విమర్శలు వచ్చాయి. వీళ్ళు సక్రమంగా విధులు నిర్వహించి ఉంటే అక్కడ కోల్డ్ స్టోరేజ్ లో గో మాంసం పెద్ద ఎత్తున నిల్వ చేయడానికి అవకాశం ఉండేది కాదని పలువురు చెబుతున్నారు.వీరు ముందుగానే చర్యలు తీసుకుని ఉంటే పరిస్థితి వేరేలా ఉండేదిని అనేక విమర్శలు వెల్లువెత్తుతాయి.తాజాగా మిత్ర కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న లక్షల కొలది అక్రమ గో మాంసం ఖననం చేసేందుకు ఇటీవలే అనందపురం పోలీసులు భీమిలీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.అంతకు ముందు ఇదే కేసులో ముద్దాయి అయిన మరో వ్యక్తి కూడా ఈ గోమాంసం మాకు ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేసినట్లు భోగట్టా.అయితే తాజాగా గోమాంసం కేసు విషయంలో కోర్టు స్పష్టమైన ఆదేశాలను వెలువరించింది.లక్ష 89 టన్నుల అక్రమ గో మాంసం ధ్వంసం చేయమనిభీమిలి 15 ఏఏంఎం ప్రత్యేక 20 రోజుల క్రితమే కోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈ కేసు విషయంలో రాజకీయ నేతలు కూడా ఇన్వాల్వ్ అయినట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలోకోర్టు ఇచ్చిన ఆదేశాలు మేరకు గో మాంసం ధ్వంసం లేదా కనడం చేసేందుకు పోలీసులు వెనకడుగు వేస్తున్నట్లు తెలుస్తుంది.ఈ విషయంలో అనందపురం పోలీసుల నిర్లక్ష్యం పై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. గో మాంసం కేసులో కొత్త చిక్కులు వచ్చి పడటంతో ఆనందపురం పోలీసులు తల పట్టుకుంటున్నారు. వీరికి పైనుంచి తీవ్రంగా ఒత్తిడి వస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. అందుకే వీరు ఈ కేసు విషయంలో జాప్యం చేస్తున్నట్లు తెలుస్తుంది.అధికారులకు స్పష్టమైన సమాధానం చెప్పకుండా తమకు నచ్చినట్లు అధికారులకు చెప్పుకొని కాలయాపన చేస్తునట్లు ఇప్పుడు బహిరంగంగా ఆరోపణలు వస్తున్నాయి. కోర్టు ఆదేశాలను పాటించకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వహించడం పట్ల హిందూ ధార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. విశ్వ హిందూ పరిషత్ సంఘాలు కూడా మొదటి నుంచి పోలీసులు తీరుపై విమర్శలు చేస్తూనే ఉన్నాయి.అయితే ఇదిలా ఉండగా సీపీ ఆదేశాలతో డీసీపీ మణికంఠ రంగంలోకి దిగడం,కీలక ముద్దాయి అయిన మహ్మద్ పర్వాన్ ను కస్టడీ కి తీసుకోవడం జరిగింది.తర్వాత మరో ముద్దాయిని పట్టుకొని జైలుకు పంపించడం కూడా జరిగింది.అయితే ఈకేసు లో డిసిపి మణికంఠ దృష్టి సారించకపోతే దేశ వ్యాప్తంగా ఈ కేసులో అనేక చిక్కులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడేది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ కూడా స్థానిక ఆనందపురం పోలీసులు వ్యవహార శైలే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. కోర్ట్ ఆదేశాలతో కోల్డ్ స్టోరేజ్ లో ఉన్న గోమాంసాన్ని చేయాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకుండా తాత్సారం చేయడం పట్ల ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. అయితే గో మాంసం ఖననం చేసేందుకు కోర్టు లో డిసిపి తమదైన శైలిలో గట్టి పోరాటం చేశారనే తెలుస్తుంది. అయితే ఈ కేసులో కోర్టు తీర్పు ఇచ్చిన ఇప్పటి వరకు ఇంత పెద్ద మొత్తంలో ఉన్న గో మాంసం ఎక్కడ ఖననం చేయాలో తెలియక పెద్ద చిక్కుల్లో పడినట్లు సమాచారం. ఒక్క పక్క ఈ స్టేషన్ పరిధిలో అనేక సివిల్ కేసుల జాతర.. దానికి తోడు గో మాంసం పై దృష్టి పెట్టలేక.. గాలికి వదిలేశారనే విమర్శలు కూడా వెల్లువెత్తుతున్నాయి. ఆర్డర్ వచ్చిన కొత్త లో తహసీల్దార్ కు లెటర్ పెట్టి గో మాంసం ఖననానికి ఏదైనా ప్రాంతం చూపించాలని కోరిన పోలీసులు.. తహశీల్దార్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో పోలీసులు చిక్కుల్లో పడ్డారు. అక్కడ నుండి పోలీసులు పట్టించుకునే దాఖలలు లేవని తెలుస్తుంది. మళ్ళీ నేరుగా సీపీ, డీసీపీ రంగంలోకి దిగితేనే ఈ కేసు మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. అక్రమ గో మాంసం ఖననం జరిగితే కానీ హిందూ ధార్మిక సంఘాలు శాంతించేలా కనిపించడం లేదు.హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా భారీ ఎత్తున గోమాంసాన్ని అక్రమంగా నిలవచేసి విదేశాలకు పంపించేందుకు ప్రయత్నం చేసిన వారిపై ఇప్పటివరకు సరైన చర్యలు పూర్తిస్థాయిలో చేపట్టలేదని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా కోటి ఇచ్చిన తీర్పుతో కోల్డ్ స్టోరేజ్ లో పారి స్థాయిలో ఉన్న గోమాంసాన్ని ధ్వంసం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను ఇక్కడ నుండి బదిలీ చేయాలని కోరుతున్నారు..!మళ్ళీ డిప్యూటీ సీఎం కు చేరిన గో మాంసం పంచాయతీ..!!

## విశాఖ లో వాజ్ పేయి కాంస్య విగ్రహావిష్కరణ

**విశాఖ సిటీ, డిసెంబర్ 20, మేజర్న్యూస్:** భారత మాజీ ప్రధాని, దివంగత అటల్ బిహారీ వాజ్ పేయీ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ విశాఖ బీచ్ రోడ్డు లో ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ భాజపా అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొని విగ్రహాన్ని కి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ..అటల్,మోడీ సుపరిపాలన యాత్ర అనేది చాలా గొప్ప కార్యక్రమం మాధవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమం మహాద్భుతమన్నారు. ప్రతి జిల్లాలో విగ్రహాలు పెట్టి.. ఆయన గొప్పతనం గురించి నేటి తరానికి తెలియ చెప్పడం ఆషామాషీ కాదు నేను ఈకార్యక్రమం గురించి.. తెలుసుకుని ఆశ్చర్యపోయాను. దేశంలో ఎక్కడా లేని విధంగా బీజేపీ ఏపీ శాఖ ఒక చరిత్ర సృష్టించింది. యన్డీఏ ప్రభుత్వంలో అందరినీ మెప్పించి, ఒప్పించి చేయడం చిన్న విషయం కాదుఈ యాత్రకు మద్దతు ఇచ్చిన చంద్రబాబు,పవన్ కళ్యాణ్, ఇతర కూటమి పార్టీల నేతలకు నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నేను మంత్రి సత్యకుమార్ కలిసి సెంట్రల్ ఆఫీసులో పని చేశాం.తిండి లేదు.. చెప్పులు లేవు.. ఎన్నో ఇబ్బందులు పడి పైకి ఎదిగాంఉమ్మడి ఏపీలో వచ్చిన కీలక నేతలు బిర్యానీలు పెట్టించేవారువిశాఖ లో ఏదో అద్భుతం ఉంది.. ఇది ప్రేమకు చిహ్నంబీపీ షుగర్ ల ఉన్న వారు ఇక్కడకు వస్తే పోతాయివిశాఖ వాసుల పోరాటం తరతరాలకు స్ఫూర్తివిశాఖ అభివృద్ధి చెందింతే.. ఉత్తరాంధ్రే కాదు..దేశం మొత్తం అభివృద్ధి చెందుతుంది.అందుకే మోడీ ప్రభుత్వం నేడు, గతంలో వాజ్ పేయ్ ప్రభుత్వం అభివృద్ధికి సహకారం అందించారు. బీజేపీ కి మేయర్ ను అందించిన గొప్ప నగరం విశాఖ ఈ పవిత్ర గడ్డపై మనందరి స్ఫూర్తి ప్రదాన వాజ్ పేయ్ విగ్రహం నా చేతుల మీదుగా ఆవిష్కరించుకోవడం నా పూర్వ జన్మ సుకృతం.

## తీరానికి కొట్టుకొచ్చిన భారీ నీలి తిమింగలం

మొదటిపేజీ తరువాయి

సముద్రంలో జీవించే వివిధ రకాల ప్రాణాలు వీడిచి ఒడ్డుకు కొట్టుకొచ్చిన సందర్భాలు అనేకం.. అయితే, కొన్నిసార్లు అరుదైన చేపలు,తిమింగలాలు కూడా తీరానికి కొట్టుకుస్తుంటాయి.. ఈరోజు అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం పూడిమడక సముద్ర తీరానికి అరుదైన నీలి తిమింగలం (బ్లూ వేల్) కొట్టుకొచ్చింది.. సుమారు 30 అడుగులు పొడువైన బ్లూ వేల్.. దాదాపు 10 టన్నుల వరకు బరువు ఉంటుందని అంచనా వేస్తున్నారు.. ఇవి బంగాళాఖాతంలో చాలా అరుదుగా ఉంటాయని.. సముద్రంలో మరీ లోతుకు వెళ్లి మృత్యువాత పడడంతో.. ఆ తర్వాత తీరానికి కొట్టుకొచ్చి ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు.

### సిఐఐ సదరన్ రీజినల్ కౌన్సిల్ సభ్యులతో

## ఎంపి శ్రీ భరత్ ఇష్టాగోష్టి..




**విశాఖపట్నం, డిసెంబర్ 21, మేజర్న్యూస్:** ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే సూత్రంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడులకు సులభతర విధానాలను అమలు చేస్తోందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ పునరుద్ఘాటించారు..విశాఖపట్నంలో సి ఐ ఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) సదర్న్ రీజినల్ కౌన్సిల్ సభ్యులతో శ్రీభరత్ బీచ్ రోడ్ లోని రాడిసన్ బ్లూ హెూటల్లో ఇష్టాగోష్టి జరిపారు....ఇటీవల విజయవంతంగా నిర్వహించిన 30వ సి ఐ ఐ పార్ట్నర్షిప్ సమ్మిట్తో పాటు, విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ ప్రకటించబడిన నేపథ్యంలో రాష్ట్రం అంతటా ఈ ప్రాంతంలో ఏర్పడుతున్న కొత్త పెట్టుబడి అవకాశాలను పరిశీలించాలని పరిశ్రమ నాయకులను ఆహ్వానించాను.గతంలో తాను స్వయంగా వ్యాపార కార్యకలాపాల్లో పొందిన అనుభవాలను పంచుకుంటూ, ప్రభుత్వ విధానాలు ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించేలా ఉండాలంటే ఎలా సహకరిస్తాయో, లేదా అధిక నియంత్రణలు, క్లిష్టమైన అనుసరణ నిబంధనలు, యాదృచ్ఛిక అమలు విధానాల వల్ల వ్యాపారాల ఎదుగుదలను ఎలా అడ్డుకుంటాయో వివరించారు.... అంతేకాకుండా, కాలం చెల్లిన, అనవసరమైన చట్టాలు, నిబంధనలను రద్దు చేయడంలో వెనుకంజ వేసి, కొత్త చట్టాలు, నియమాలను తరచూ జోడించే ధోరణి ఈ సమస్యను మరింత తీవ్రతరం చేస్తోందని పేర్కొన్నారు. ఈ సవాలును ఎదుర్కొనే దిశగా ఎన్డీయే ప్రభుత్వం ప్రగతిశీల శాసన సంస్కరణలను అమలు చేస్తోందని, అందులో భాగంగా రీపీలింగ్ అండ్ అమెండింగ్ బిల్-2025, జన్ విశ్వాస్ బిల్-2025 వంటి ముఖ్యమైన చర్యలను తీసుకుంటోందని ఈ సందర్భంగా శ్రీభరత్ వివరించారు.

## మట్టి తవ్వ కాలలో బయట పడ్డ పురాతన

# శ్రీ రాముని రాతి విగ్రహం

**- భారీగా తరలివచ్చి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు**

**- విగ్రహం ప్రతిష్టించి శ్రీ రాముని ఆలయం నిర్మించాలని కోరుతున్న భక్తులు**

**మధురవాడ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మధురవాడ, వాంబేకాలనీ, టిడ్కో నివాసాల వద్ద 80 అడుగుల రోడ్డు విస్తరణ పనులు ఇటీవల కొద్దిరోజులుగా నిర్వహిస్తున్నారు. ఈ రోడ్డు విస్తరణ పనులలో భాగంగా జీవీఎంసీ సిబ్బంది శుక్రవారం రాత్రి మట్టి తవ్వకాలు నిర్వహించారు. మట్టి తవ్వి వేరొక ప్రాంతంలో వేయగా శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి గోవును కట్టేందుకు అటు వైపుకు వెళ్తుండగా కాలుకి శ్రీరాములు విగ్రహం తగిలగా ఆయన ఆ విగ్రహాన్ని గుర్తించి టిడ్కో గృహాల సంక్షేమ సంఘం సోషల్ మీడియా గ్రూపులో పోస్ట్ చేసినట్లు తెలిపారు. శనివారం సమాచారం తెలుసుకున్న వాసు అనే పురోహితుడు ఆ విగ్రహాన్ని శుభ్రపరిచి అభిషేకం చేసి విగ్రహం లభించిన ప్రదేశానికి తీసుకువచ్చి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ సమాచారం గంటల వ్యవధిలో చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలకు చేరింది. ఆ సమాచారం తెలుసుకున్న పరిసర ప్రాంతాలయిన వాంబే కాలనీ, టిడ్కో కాలనీ, మిదిలాపురి ఉడాకాలనీ, మధురవాడ ప్రాంతాల ప్రజలు భారీగా విగ్రహం ప్రతిష్టించిన ప్రాంతం వద్దకు తరలివచ్చి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ శ్రీ రాముని విగ్రహం స్వయంబూ గా ప్రత్యక్ష మయ్యారని అన్నారు. శ్రీ రాముని రాతి విగ్రహం పురాతన మైనదని జీవీఎంసీ సిబ్బంది రహదారి పనుల్లో భాగంగా మట్టిని లోతుగా తవ్వటంతో శ్రీ రాముని విగ్రహం బయట పడిందని అన్నారు. శ్రీరాముడు మా ప్రాంతంలో బయటపడటం మాకు చాలా ఆనందంగా ఉందని తెలుపుతూ భావోద్వేగానికి లోనయ్యి భక్తి పార్వశ్యంతో జై శ్రీరామ్ నినాదాలతో మారు మ్రోగించారు. శ్రీరాముని విగ్రహం బయట పడిన ప్రాంతంలో విగ్రహం శాస్త్రోక్తంగా ప్రతిష్టించి శ్రీ రాముని ఆలయం నిర్మించాలని భక్తులు కోరారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్మించకపోతే స్థానిక భక్తులు చందాలు వేసుకుని శ్రీ రామునికి ఆలయం నిర్మిస్తామని తెలిపారు. మరి కొందరు పురావస్తు శాఖ, మరియు దేవాదాయ శాఖ అధికారులు విగ్రహాన్ని పరిశీలించి వాస్తవంగా విగ్రహం పురాతన మైనదని తెలితే ఆ ప్రాంతంలో మరింత తవ్వకాలు చేసి శ్రీ రాముని విగ్రహం కాకుండా మరింత సమాచారం సేకరించి వివరాలు వెల్లడించాలని ఆశిస్తున్నారు.



## పోస్కో చట్టంపై గీతం న్యాయ కళాశాల

# అవగాహన కార్యక్రమం




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** లైంగిక వేధింపుల నుంచి బాలలను సంరక్షించే ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రమ్ సెక్సువల్ అఫెన్సెస్ (పోస్కో) చట్టంపై స్థానిక విశాఖ వ్యాలీ సమీపంలోని బాలికాసంరక్షణ కేంద్రంలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయ కళాశాల డీన్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్, డెఎరక్టర్ డాక్టర్ సి. హెచ్.లక్ష్మణరావు, గీతం న్యాయ సలహా కేంద్రం కోఆర్డి నేటర్ ఎన్.అప్పలరాజు హజరై పోస్కో చట్టం బాలలను లెఎంగింక వేదింపుల నుంచి ఎలా సంరక్షిస్తుందో వివరించారు. మంచి స్పర్స, చెడు స్పర్స మధ్య తేడాను ఎలా గుర్తించాలో వివరించారు. గీతం న్యాయ సలహా కేంద్రం సభ్యులు బాలికలకు పలు ఆత్మ రక్షణ విధానాలను తెలియజేశారు. అపరిచిత వ్యక్తుల నుంచే కాక బాగా పరిచయం ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే తల్లిదండ్రుల దృష్ఠికి తీసుకువెల్లాలని సూచించారు. ఈ సందర్భంగా బాలికా సంరక్షణ పట్ల నిబంద్దతతో ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

# అక్రమ కట్టడాలపై రెవెన్యూ సిబ్బందిపై ఆగ్రహించిన మండల ప్రత్యేక అధికారి

**● కృష్ణాపురం ప్రభుత్వ లేఔట్ లో భారీగా అక్రమ కట్టడాల నిర్మాణం ● రాజకీయ నాయకుల అండదండలతో రెచ్చిపోతున్న ఆక్రమణదారులు ● అక్రమ కట్టడాలను తొలగించాలని ఆదేశించిన ప్రత్యేక అధికారి జ్ఞానవేణి**



**పద్మనాభం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం హయాంలో పేదలందరికీ పక్కా ఇల్లు ఉండాలనే మంచి ఆలోచనతో పేదలందరికీ ఇల్లు అనే మంచి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మందికి పట్టాలను మంజూరు చేయడం జరిగింది. అయితే అదే అదునుగా చూసుకొని చాలామంది ఆక్రమణదారులు పద్మనాభం మండలం కృష్ణాపురం పంచాయతీలో ఉన్న ప్రభుత్వ లేఔట్ లో అక్రమ నిర్మాణాలను చేపట్టారు. శనివారం మండల ప్రత్యేక అధికారి జ్ఞానవేణి కృష్ణాపురం ప్రభుత్వ లేఔట్ ను సందర్శించడం జరిగింది. అయితే కృష్ణాపురం ప్రభుత్వ లేఔట్ లో చాలావరకు అక్రమ నిర్మాణాలు చేపట్టడం జరిగిందని సాక్షాలతో సహా స్థానికులు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగింది. సర్వేనెంబర్ 60-1లో సురాల దుర్గాభవాని పేరుతో గతంలో 54 వ నెంబర్ పట్టాను మంజూరు చేయడం జరిగింది. అయితే వాళ్లు రాజకీయ, ధన బలాన్ని ఉపయోగించి అప్పటి రెవిన్యూ అధికారులను మభ్యపెట్టి అదే లేఔట్ లో 276వ నెంబర్ గల పట్టాను సృష్టించి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాన్ని చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అప్పటి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో 72 గజాల వరకు ఇంటి నిర్మాణం వరకు అవసరమైన స్థలాన్ని కేటాయించారు. అయితే సురాల దుర్గా భవాని మాత్రం ప్రభుత్వం వారు కృష్ణాపురం పంచాయతీలో వేసిన ప్రభుత్వ లేఔట్ లో చూపించని 276వ నెంబర్ గల పట్టాను సృష్టించి, 72 గజాలకు బదులుగా సుమారు 100 గజాల వరకు అక్రమ కట్టడం నిర్మించినట్లు ప్రత్యేక అధికారి దృష్టికి తీసుకొని వెళ్లారు. అంతేకాకుండా గతంలో మండల రెవెన్యూ అధికారులు దృష్టికి ఈ అక్రమ కట్టడాల గురించి తీసుకొని వెళ్ళగా స్పందన కరువైందని, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకొని వెళ్లి ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జి ఆర్ ఎస్)లో ఫిర్యాదు కూడా చేసినట్లు పేర్కొన్నారు. వెంటనే స్పందించిన మండల ప్రత్యేక అధికారి రెవిన్యూ అధికారులను, గృహ నిర్మాణ శాఖ అధికారులను వివరణ అడగగా, వాళ్లు కూడా 276వ నెంబరు గల పట్టా కృష్ణాపురం లేఔట్ లో అధికారికంగా లేదని, జియో టాకింగ్ కూడా చేయలేదని, అనధికార కట్టడంగా నిర్ధారించడం వలన ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కూడా నిలిపివేసినట్లు మండల, గ్రామ రెవిన్యూ అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రత్యేక అధికారి జ్ఞానవేనికి వివరణ ఇవ్వడం జరిగింది. వెంటనే స్పందించిన ప్రత్యేక అధికారి ఇటువంటి అక్రమ కట్టడాలను నిర్మిస్తే సహించేది లేదని, ఇటువంటి అక్రమ నిర్మాణాలుకు తొలి దశలోనే అడ్డుకట్ట వేయాలని అధికారులను ఆదేశించారు. మరీ ముఖ్యంగా అక్రమ నిర్మాణాలను తొలగించాలని కూడా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ఎవరైతే పట్టాలు పొంది నిర్మాణాలను చేపట్టకుండా వదిలేసారో, వాళ్లంతా కూడా వీలైనంత త్వరగా నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. ఇంటి నిర్మాణం చేపట్టడానికి ఇబ్బంది పడే వాళ్లకు డ్వాక్రా నుండి లోన్ ఇప్పించే ఏర్పాటు కూడా చేస్తామని పేర్కొన్నారు. ప్రత్యేక అధికారి వెంట రెవిన్యూ సిబ్బంది,హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

# వచ్చే జూన్ నాటికి చెత్త రహిత రాష్ట్రం





**విశాఖ సిటీ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జూన్ 2026 నాటికి రాష్ట్రాన్ని ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. 175 నియోజకవర్గాలలో ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం తాళ్లపాలెం బంగారయ్య పేటలో శనివారం నిర్వహించిన స్వర్ణాంధ్రచంద్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఉత్తమ తీరు కనబర్చిన పారిశుధ్య కార్మికులను సత్కరించి మొమెంటోలు అందజేశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ నిర్వహించేందుకు స్వయం సహాయక సంఘాల ద్వారా ఎస్వీడబ్ల్యూతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్, పంచాయతీరాజ్, సెర్ప్ మధ్య సీఎం సమక్షంలో ఎంఓయూ జరిగింది. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ రాష్ట్ర సచివాలయంలో ప్లాస్టిక్ నివారించామని చెప్పారు. గత ప్రభుత్వం 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను వారసత్వంగా ఇచ్చిందన్నారు. జనవరి 26కు రోడ్డుపై వేస్ట్ అనేది కనబడకుండా టార్గెట్ పెట్టుకున్నామని వెల్లడించారు. ప్రస్తుతం 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు పని చేస్తున్నాయని, వీటి ద్వారా పొడిచెత్తను సేకరిస్తున్నామని, వీటి సంఖ్య 100కు త్వరలోనే పెంచి మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో 5 లక్షల ఇళ్లల్లో హెం కంపోస్ట్ తయారు చేయాలని టార్గెట్టుగా పెట్టుకున్నామని చెప్పారు. ఇది 3.91 లక్షల ఇళ్లలో ఇది జరుగుతోందన్నారు. అలాగే రూరల్ ప్రాంతంలో 10 లక్షల ఇళ్లల్లో హెం కంపోస్ట్ తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంటే 3.30 లక్షల ఇళ్లల్లో చేస్తున్నామని పేర్కొన్నారు. మార్చి 26 నాటికి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకుంటామని వెల్లడించారు. ఇంటి వద్దే కూరగాయలు పండించుకుని తింటే ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. ప్రస్తుతం దేశం మొత్తం స్ఫూర్తినిచ్చేలా రాష్ట్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నడుస్తోందన్నారు. ప్రజల భాగస్వాములతో ఏ కార్యక్రమం చేసినా అది శాశ్వతంగా ఉంటుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పు వస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రతే కాదు, ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపించేది పారిశుధ్య కార్మికులేనని, వారికి కృతజ్ఞతలు తెలపాలని పేర్కొన్నారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీ తెచ్చి రీ సైక్లింగ్ చేపట్టామని చెప్పారు. కార్మికులు ఇళ్ల వద్ద చెత్తను సేకరిస్తున్నారు. తడి, పొడి చెత్తను వేరు చేస్తున్నారని, ప్రజలు వేర్వేరుగా చెత్తను అందిస్తున్నారని తెలిపారు. ఇది బలవంత కార్యక్రమం కాదు, భావితరాల కోసం చేసే కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ రథాలు తీసుకొచ్చామని, ప్లాస్టిక్, బాటిళ్లు వంటి వాటిని తీసుకుని వాటికి విలువకు సరిపడా సరుకులు అందిస్తున్నారన్నారు. వేస్ట్ నుంచి సంపద కలుగుతోందని, ఇది చాలా సంతోషమని అన్నారు. చెత్తను కంపోస్ట్ గా తయారు చేసి రైతులకు విక్రయిస్తున్నారని, గతంలో ఎక్కువ రసాయనాలు వాడే రైతులు, ఇప్పుడు కంపోస్ట్ ఎరువులు వాడుతున్నామని రైతులు చెప్తున్నారని తెలియజేశారు. పారిశుధ్య కార్మికులే నిజమైన స్వచ్ఛ సేవకులని, వారి భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్వచ్ఛాంధ్ర సాకారం కాకుండా స్వర్ణాంధ్ర సాకారం కాదని, అందుకే వారికి అవార్డులు ఇచ్చి గౌరవిస్తున్నామని వెల్లడించారు. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అన్ని గ్రామాలు ఓడీఎఫ్ గా ఉండాలన్నారు. మరుగుదొడ్లు కట్టుకుని వినియోగించుకోవాలని సూచించారు. గతంలో తాను ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడాను కానీ ఇప్పుడు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడుతున్నా అని పేర్కొన్నారు. కార్యాలయాల చుట్టూ తిరగకుండా సేవలు ఆన్ లైన్ ఉంచి సుపరిపాలనకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. పాలన ఎలా ఉండాలో ఏపీని చిరునామాగా మార్చుతామని తెలిపారు. తాను, తన మిత్రుడు పవన్ కళ్యాణ్, ప్రధాని ప్రజలకు మాటిచ్చామని సూపర్ 6 అమలు చేసి మీ రుణం తీర్చుకున్నామని అన్నారు. మంత్రి నారాయణ, కొల్లు రవీంద్ర, కొణతాల రామకృష్ణ సహా ప్రజా ప్రతినిధులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్లు, అధికారులు పాల్గొన్నారు.




## నేషనల్ ఫైనాన్సియల్ ఒలింపియాడ్లో గ్లోబల్ స్కూల్ విద్యార్థి ప్రతిభ



**రామభద్రపురం, డిసెంబరు 20( మేజర్ న్యూస్) :** నేషనల్ ఫైనాన్సిషయల్ ఒలింపియాడ్ పోటీల్లో గ్లోబల్ వ్యూ స్కూల్ విద్యార్థి వద్దే గగన్సాహు జాతీయ స్థాయిలో 3వ ర్యాంకు సాధించాడు. ఆర్బీఐ, కరూర్ వైశ్యా బ్యాంకు నిర్వహించిన ఈ పోటీల్లో ఇతను ఈ ర్యాంకు సాధించాడు. ఇతనిని పాఠశాల చైర్మన్ పోల వెంకటరమణ, కరస్పాండెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ సంధ్యా, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## చిత్రలేఖనంలో సాద్విక ప్రతిభ



**బాడంగి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో పీఎం శ్రీ బాడంగి జడ్పీ పాఠశాల విద్యార్థిని డి.సాద్విక డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించింది. ఇందన పొదుపు, శక్తి సంరక్షణ అంశాలను తన చిత్రకళ ద్వారా చక్కగా ఆవిష్కరించి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రామ్ సుందరరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి యూ. మాణిక్యం నాయుడు ఆమెకు షీల్డ్, ప్రశంసా పత్రం అందజేశారు. ఈ విజయంలో సాద్వికకు శిక్షణ అందించిన డ్రాయింగ్ ఉపాధ్యాయుడు కె.నారాయణమూర్తిని సాద్వికను పాఠశాల హెచ్ఎం, దత్తి సత్యనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందించారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### డాక్టర్ మనోజ్ఞ రమణి పిలుపు



**తెర్లాం డిసెంబరు 20 మేజర్ న్యూస్ :** నేడు దేశ వ్యాప్తంగా జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని పెరు మాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిణి డాక్టరు. మనోజ్ఞ రమణి పిలుపు నిచ్చారు. శనివారం ఆమె ను కలిసిన విలేకరులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి పరిధిలో 16బూతులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 11 సబ్ బూతులు ఉండగా 0–5 వయస్సు గల చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని ఆమె అన్నారు. అలాగే 22 23 తేదీలలో ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేసేందుకు గట్టిగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మొత్తం 50 మంది సిబ్బందితో పల్స్ పోలియో కార్య క్రమం నిర్విఘ్నంగా వేయతలచినట్టు ఆమె పేర్కొన్నారు. అలాగే డాక్టర్ సామంతుల వెంకటేష్ పర్యవేక్షణలో జరుగు పల్స్ పోలియోను విజయ వంతం చేసేందుకు అందరూ కలిసి సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

## సచివాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 20, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయ సిబ్బంది విధిగా సమయపాలన పాటించాలని మండల ప్రత్యేకాధికారి, హౌసింగ్ పీడీ మురళీ మోహన్ సూచించారు. శనివారం మండలంలో సారిపల్లి, సీతారామునిపేట, రామతీర్థం సచివాలయాలను ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడంతో పాటు రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని సూచించారు. సచివాలయ సిబ్బంది ఉదయం 10 గంటలకు సాయంత్రం 5 గంటలకు బయోమెట్రిక్ హాజరు వేయాలని చెప్పారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. ఆకస్మిక తనిఖీల్లో లోపాలు కనిపిస్తే చర్యలు తప్పవన్నారు.

# భోగాపురం మోడల్ స్కూల్ "ముస్తాబు" అదిరింది

### – కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ బంగార్రాజు



**భోగాపురం, డిసెంబర్ 21, మేజర్ న్యూస్ :** విద్యా విధానంలో చదువుతో మనం ఉండే పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చొరవ తీసుకోవాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగారు రాజు అన్నారు.

శనివారం భోగాపురం ఏపీ మోడల్ స్కూల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "ముస్తాబు" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉన్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని అప్పుడే వారి విద్యా సామర్థ్యం మరింత చక్కగా ఉంటుందన్నారు. పాఠశాలకు వచ్చిన విద్యార్థులందరూ భోజనం సమయంలో చేతులు శుభ్రం చేసుకొని భోజనం చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్న ఆలోచనతో ఈ పథకం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో డి.డి. స్వరూపారాణి, ఎంఈఓలు రమణ మూర్తి, చంద్రమౌళి, మాజీ ఏఎంసి చైర్మన్ కర్రోతు సత్యన్నారాయణ, ప్రిన్సిపల్ పార్వతి, నాయకులు కొమ్మూరు శుభోషణరావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ రహిత ఉత్పత్తుల తయారీపై అవగాహన పెంచుకోవాలి

### – నగర పాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** పర్యావరణ రహిత ఉత్పత్తుల తయారీ, నైపుణ్యాభివృద్ధిని పెంపొందించుకుని వ్యాపార వేత్తలుగా రూపాంతరం చెందాలని నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆనందగజపతి ఆడిటోరియంలో వివిధ రకాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కమీషనర్ పల్లి నల్లనయ్య ముందుగా తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన వివిధ రకాల ప్రదర్శనశాలలను సందర్శించారు. సౌర పునరుత్పాదకశక్తి, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వ్యర్థాల నుండి ఎరువులు తయారీ వివరాలను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం నాడు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని అన్నారు. ఇందులో భాగంగా వ్యర్థాల సేకరణ ఏర్పాటు ప్రాసెసింగ్ నకు సంబంధించిన ప్రయోగిక వ్యాపార నమూనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ కిల్లాన అప్పలరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు రమణమూర్తి, హరిబాబు వివిధ బ్యాంకుల ప్రతినిధులు, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలు ఆదాయం పెంచుకోవాలి




**రామభద్రపురం, డిసెంబరు 20(మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీలు ఆదాయం పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించాలని మండల అభివ ృద్ధి అధికారి ఎం. రత్నం సూచించారు. మండల అభివ ృద్ధి కార్యాలయంలో శనివారం స్వమిత్రపై పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, విఆర్వోలు, సర్వేయర్లకు ఒక్కరోజు శిక్షణా తరగత ఎలు నిర్వహించారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో ఉన్న వనరులను ఉపయోగించుకొని పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ముఖ్యంగా ఇంటి పన్నుల వసూళుతోపాటు ఇతర ఆదాయ మార్గాలపై కూడా దృష్టిసారించాలని సూచించారు. తద్వారా గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు.

# స్వచ్ఛమయం.. సామాజిక సంకల్పం



**భోగాపురం, డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** పల్లెలు పట్టణాలకు పట్టుగొమ్మలు.. నేడు అవే పల్లెలు కాలుష్య వాతావరణానికి బలైపోతున్నాయని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. ఇలా కాకుండా ఉండాలంటే స్వచ్ఛమయం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి సామాజిక కర్తవ్యమని గుర్తుచేశారు. శనివారం భోగాపురం మండల కేంద్రంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం వద్ద నిర్వహించిన స్వర్ణాంధ్ర–స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమానికి హాజరైన బంగార్రాజు పలు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వరరావు, ఎంపీడీవో డిడి స్వరూపారాణి, డిప్యూటీ ఎంపీడీవో గాయత్రి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, క్లస్టర్ ఇన్చార్జి పిడుగు తోటరావు, ఎంపీటీసీలు పిడుగు వెంకట సత్యం, గనగళ్ళ బాబాజీ, సీనియర్ నాయకులు కొమ్మూరు శుభోషణ రావు, ఉదయబాబు, రౌతు వాసు, ఆళ్ళ విశ్వేశ్వర రావు, బొద్ద హరిబాబు, పసుపులేటి లోకేష్, ఏఎంసీ డైరెక్టర్ గరి వెంకటరమణ, పల్ల రాంబాబు, మాత నవీన్ తదితర అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితర నాయకులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం




**- మిల్లర్ల వద్ద ధాన్యం ఇబ్బందులు లేకుండా చూడాలి**

**- ఉపాధి బిల్లుల చెల్లింపునకు ప్రత్యేక కార్యాచరణ**

**- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధుల దిశానిర్దేశం**

**శ్రీకాకుళం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జిల్లాలోని రైతాంగ సమస్యల పరిష్కారానికి, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించింది. శనివారం స్థానిక జెడ్పీ నూతన సమావేశ మందిరంలో చైర్‌పర్సన్ పిరియా విజయ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యేలు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా ధాన్యం సేకరణలో రైతులు పడుతున్న ఇబ్బందులపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. రైతుల నుండి అదనంగా ధాన్యం తీసుకునే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**- అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘ సమీక్ష**

సమావేశంలో ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వంలో ప్రారంభించినా సరే, ప్రజలకు మేలు చేసే మంచి పద్ధతులను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా క్షేత్రస్థాయిలో అభివృద్ధి జరగాలని, ఉపాధి హామీ పథకంలో పెండింగ్‌లో ఉన్న మెటీరియల్ బిల్లులను తక్షణమే అప్‌లోడ్ చేసి రైతులకు, కూలీలకు న్యాయం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు మాట్లాడుతూ.. సభలో అనవసర రాజకీయ విమర్శలు పక్కన పెట్టి, కేవలం ప్రజా సమస్యలపైనే చర్చ జరగాలని కోరారు. ఉపాధి పనుల నాణ్యతపై ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు నిమ్మక జయకృష్ణ, బగ్గు రమణమూర్తి వారి వారి నియోజకవర్గాల్లోని పరిస్థితులపై మాట్లాడారు.

**- ఆడిట్ ప్రక్రియ వేగవంతం చేయాలి**

జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి నిధుల వినియోగంలో పారదర్శకత ఉండాలని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే కూన రవికుమార్ సూచించారు. ముఖ్యంగా ఎల్.ఎఫ్ ఆడిట్ వద్ద పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనులు పూర్తయినప్పటికీ ఆడిట్ జాప్యం వల్ల నిధుల విడుదల ఆగిపోకూడదని, దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఉపాధి హామీ పథకంలో వస్తున్న మార్పులను గమనిస్తూ, పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసి చెల్లింపులు జరిగేలా చూడాలని అధికారులకు మార్గదర్శనం చేశారు.

**- ధాన్యం కొనుగోలులో పారదర్శకత: జాయింట్ కలెక్టర్**

ధాన్యం సేకరణ ప్రక్రియలో రైతులు ఎలాంటి నష్టానికి గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ స్పష్టం చేశారు. కొందరు మిల్లర్లు తేమ శాతం, నూకల సాకుతో రైతుల నుంచి అదనంగా ధాన్యం తీసుకుంటున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే వారిని వెంటనే బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఫిర్యాదు అందిన వెంటనే విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు.

**- వ్యవసాయం, ఉపాధిపై కలెక్టర్ భరోసా**

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎరువుల కొరత లేకుండా పొటాషియం, యూరియా సరఫరా చేస్తున్నామని తెలిపారు. రైతులకు మేలు చేసే ఉద్దేశంతోనే ప్రతి మిల్లర్‌కు రేటింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, దీనివల్ల రైతులు తమకు నచ్చిన, ఉత్తమ సేవలు అందించే మిల్లును ఎంచుకునే వెసులుబాటు కలుగుతుందని వివరించారు . డ్వామా పీడీ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ ఏడాది 4.44 లక్షల మంది వేతనదారులకు పని కల్పించినట్లు వివరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, జెడ్పీ సీఈఓ డి.సత్యనారాయణ, పలువురు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి, మత్తు పదార్థాలు నిర్మూలన ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత

**- గంజాయి విక్రయించిన, సేవించిన ఆస్తి జప్తు, సంక్షేమ పథకాలు తొలగింపు - డ్రగ్స్ లేని సమాజమే లక్ష్యంగా యువత బాధ్యతగా తీసుకోవాలి ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చాలి - రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు - అభ్యుదయం సైకిల్ యాత్రలో పాల్గొన్న మంత్రి**

**కోటబొమ్మాళి, డిసెంబరు 20, మేజర్‌న్యూస్:** మత్తు పదార్థాలు, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్క యువత బాధ్యతగా తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన శనివారం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కోసం చేపట్టిన 'అభ్యుదయం' సైకిల్ యాత్ర లో భాగంగా విద్యార్థులు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దీనిలో భాగంగా తొలుత స్థానిక కొత్తమ్మ తల్లి దేవస్థానం వద్ద సైకిల్ యాత్ర సభ్యులను పూలమాలలతో సత్కరించిన ఆయన యాత్రని ప్రారంభించారు. అనంతరం యువతతో కలిసి ఆయన స్వయంగా సైకిల్ తొక్కి యాత్రను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. డ్రగ్స్ వల్ల కలిగే కష్టాలు, నష్టాల గురించి ప్రతి ఒక్కరూ చర్చించుకోవాలని, అప్పుడే వీటిని అరికట్టడం సాధ్యమవుతుందని మంత్రి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్తులో డ్రగ్స్ లేని రాష్ట్రంగా మార్చాలని, విద్యార్థులే దీనిని బాధ్యతగా తీసుకుని అరికట్టేందుకు ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం పాయకరావుపేట నుండి డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆలోచనతో మొదలైన యాత్రలో తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ, గత 1070 కిలోమీటర్లుగా ఈ చైతన్య యాత్రను కొనసాగిస్తున్న 25 మంది పోలీసుల కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాయకరావుపేటలో మొదలైన ఈ యాత్ర ఇచ్ఛాపురంలో త్వరలోనే ముగుస్తుంది అన్నారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు చేసిన వారిపై కేసులు తోపాటు, ఆస్తులు జప్తు చేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. సుమారు 10 వేల ఎకరాల గంజాయి పంటను నాశనం చేసి ప్రత్యామ్నాయ వ్యవసాయానికి ప్రోత్సహించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టుతుంది అని తెలిపారు.



**- గంజాయి పై ఉక్కు పాదం**

జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి మాట్లాడుతూ, మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని, అటువంటి వాటిని ఎవరైనా విక్రయించిన, సేవించిన, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా యువత ఈ వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. గంజాయికు అలవాటు పడిన పిల్లలు తల్లిదండ్రులు మా వద్దకు వచ్చి, పిల్లలలో మార్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని తెలిపారు. గంజాయి యొక్క సమాచారాన్ని 1972,112 టోల్ ఫ్రీ నెంబర్ల, స్థానిక పోలీసు అధికారులకు తెలపాలని కోరారు అనంతరం 'డ్రగ్స్ వద్దు - భవిష్యత్తు ముద్దు' అనే నినాదాలతో కూడిన గోడపత్రికలను మంత్రి ఆవిష్కరించారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం అందరం కలిసి నడుం బిగిస్తామంటూ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" అంటూ యువత ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, తెదేపా మండల అధ్యక్షులు బోయిన రమేష్, కళింగ వైశ్య కార్పొరేషన్ చైర్మన్ బోయిన గోవిందరాజులు, టెక్కలి డి.ఎస్.పి డి. లక్ష్మణరావు, టెక్కలి రూరల్ సీఐ కే. శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై వి. సత్యనారాయణతో పాటు సంతబొమ్మాళి, నౌపడ, నందిగాం ఎస్ఐలు సింహాచలం, నారాయణస్వామి, షేక్ మహమ్మద్ అలీ, పోలీసు సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో హరిప్రసాద్, సీడీపీవో సిహెచ్ హైమావతి, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అందరం కలిస్తేనే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర సాధ్యం

**: బగ్గు రమణమూర్తి**



**పోలాకి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పోలాకి మండలం, మబగాం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, శుభ్రతపై ప్రతి ఒక్కరిలోనూ మార్పు రావాలని పారిశుద్ధ్యం, స్వేచ్ఛత, అవినీతి నిర్మూలనలో అధికారులు, ప్రజలు భాగస్వామ్యం ఉండాలన్నారు. శుభ్రత మీద ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలనేది స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్లాస్టిక్ ని ప్రతి ఇంటి, పరిసరాల్లో వాడకుండా చూడాలన్నారు. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం కృషి చేయాలని కోరారు. ప్రతి ఇంటికి చెత్త సేకరణ వాహనాలు వస్తున్నాయని వాటిని వేరు చేసే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గం సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు,కాయ రవి, ఎంపీడీవో , సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం ప్రజా జీవితానికి పెనుముప్పు

**- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత**

**- ఏపీ టీపీసీ చైర్మన్ వజ్జ బాబురావు**




**పలాస, డిసెంబరు 20, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వాడడం వల్ల ప్రజా జీవితానికి పెను ముప్పు సంభవించే ప్రమాదం ఉందని, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ ఇ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర లో భాగంగా జంట పట్టణాలలో భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి కేటీ రోడ్డు మీదుగా కాశీబుగ్గ పాత బస్టాండ్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. అనంతరం మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,పలాస ఏఎంసీ చైర్మన్ మల్లా శ్రీనివాసరావు,జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ రావు,కాశీబుగ్గ సీఐ రామకృష్ణ,కూటమి నాయకులు గురిటి సూర్య నారాయణ,సప్ప నవీన్,కొరికాన శంకర్ రావు,డొక్కరి శంకర్,కొవ్వూరు సురేష్ కుమార్ తో పాటు సచివాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర- స్వచ్ఛంధ్ర లో ప్రజలకు అవగాహన

### వార్డు కార్పొరేటర్ కెల్లా - అధ్యక్షులు ఏడవాక



**ఆరిలోవ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డు పరిధిలో ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలతో ఆరిలోవ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జీవీఎంసీ అధికారులు మలేరియా డెంగ్యూ ప్లాస్టిక్ నివారణ కొరకు ఏర్పాటు చేసిన కళాజాత ప్రదర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు స్థానిక నాయకులు, ప్రజలు చేత స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించి, తడి, పొడి చెత్త ప్రమాదకరమైన చెత్త వేరుచేసి ఇంటికి వచ్చే క్లాప్ వెహికల్ కు అందజేయాలని, ప్లాస్టిక్ కవర్లు బదులుగా గుడ్డ నార సంచులను వాడాలని ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, శానిటేషన్ మేస్త్రి కళ్యాణ్, సచివాలయం కార్యదర్శులు, యువత అధ్యక్షులు వడిసెల శ్రీను నాగేశ్వరరావు, దాలినాయుడు,శానిటేషన్ సూపర్వైజర్లు, ఆర్ పి లు తదితరులు పాల్గొన్నారు

## వినియోగదారుల అవగాహన కార్యక్రమం



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏ.యూ. హై స్కూల్ (టి.ఎం.) లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర వినియోగదారుల అవగాహన కార్యక్రమం ను ఏ.యూ. హై స్కూల్ పూర్వ విద్యార్థుల సంఘం మౌలానా అబుల్ కలాం ఆజాద్ ట్రస్ట్ సంయుక్తంగా నిర్వహించాయి.ఈ కార్యక్రమంలో భాగంగా ఏ.యూ. హై స్కూల్ పరిసర ప్రాంతాలను విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి శుభ్రం చేయగా, అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా హాజరైన ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.రాంబాబు విద్యార్థులతో కలిసి పాఠశాల మైదానాన్ని శుభ్రం చేసి, మొక్కలు నాటారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పరిశుభ్రత, నైతిక విలువలువిద్యార్థి దశ నుండె కలిగి ఉండాలని అన్నారు. డిసెంబర్ 24న నిర్వహించే జాతీయ వినియోగదారుల వారోత్సవాల సందర్భంగా, విద్యార్థులు మరియు సిబ్బందితో వినియోగదారుల అవగాహన ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సలోమీ, పి.ఇ.టి. రామకృష్ణ, యోగ ఉపాధ్యాయులు రమణ కుమార్, ఇతర ఉపాధ్యాయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రూ.15 లక్షల సీఎం రిలీఫ్ చెక్కులు

### అందించిన బండి సంజయ్

**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పేద, మధ్యతరగతి ప్రజలకు ఆంధ్రప్రదేశ్ లో పెద్దఎత్తున అందుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం పట్ల కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంతృప్తి వ్యక్తం చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలతో సాయం కోసం దరఖాస్తు చేసుకున్న 21 మందికి ప్రభుత్వం విడుదల చేసిన రూ.15.06 లక్షల విలువైన చెక్కులను శనివారం ఎం.వి.పి. కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో ఆయన అందజేశారు. అనారోగ్యం ఆధారంగా రూ.25 వేల నుంచి రూ.2 లక్షల వరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఏయే సమస్యలకు ఈ సాయం అందుతుందనేది గంటా శ్రీనివాసరావును సంజయ్ అడిగి తెలుసుకున్నారు. ఆకస్మిక అనారోగ్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న వారిని ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థికంగా ఆదుకుంటుందని గంటా తెలిపారు. కార్యక్రమంలో నార్త్ ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, కార్పొరేటర్ పి.వి. నరసింహం, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, జి. సుభాష్ చంద్రబోస్, గంటా నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బంటుపల్లి గ్రామపంచాయతీలో జనసేనలో భారీగా చేరికలు



**ఆనందపురం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామపంచాయతీలో జనసేన పార్టీ నాయకులు వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజు, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు ఆధ్వర్యంలో కాలనీ నుండి వెన్ని అప్పలరాజు ఆధ్వర్యంలోసుమారు 30 మందికి పైగా యువకులు జనసేన లో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల, హాజరై ఈ సందర్భంగా ఇన్చార్జి సందీప్ మాట్లాడుతూ బంటుపల్లి గ్రామపంచాయతీలో జనసేన పార్టీ బలంగా ఉందనడానికి నామినేటెడ్ పదవుల్లో భాగంగా వేములవలస పిఎసిఎస్ చైర్మన్ పదవిని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రౌతు నాగరాజు కు పదవిఅందించడం జరిగిందని, గత పది సంవత్సరాల నుండి పార్టీలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయడం వల్ల ఈరోజు పంచాయతీకి గౌరవం దక్కిందని ఈరోజు కాలనీ నుండి 30 మంది యువకులు పార్టీలో చేరడం శుభపరిణామని పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ గుర్తింపు ఇస్తుందని అందుకు నాగరాజు ఉదాహరణగా తెలిపారు. అలాగే ప్రస్తుతం గ్రామంలో ఉన్న ప్రభుత్వ కాలనీలకు రోడ్లు మౌలిక సదుపాయాలు, పాఠశాల భవనం నిర్మాణానికినూతనంగా నిర్మిస్తున్నటువంటి నేషనల్ హైవేకు సమస్యలు తెలిపిన పిఎసిఎస్ చైర్మన్ ఇంచార్జ్‌దృష్టికి తీసుకొచ్చారు సానుకూలంగా స్పందించిన సందీప్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో సందీప్ తో పాటు నాగరాజును గ్రామ ప్రజలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి, జనసేన నాయకులు శీను బాబు, కృష్ణయ్య, మజ్జి శ్రీను మండల పార్టీ అధ్యక్షులు తమ్మిన అప్పలరాజు, ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉపాధ్యక్షులు బాలు శివకృష్ణ, డాక్టర్ పిన్నింటి సన్యాసిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామలక్ష్మి, స్థానిక నాయకులు మీసాల గాయత్రి అప్పలరాజు, దుర్గా నరసింహనాయుడు, గండ్రెటి వంశి, దొంతల అప్పలరాజు, చందక ఉపేంద్ర నాయుడు, కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య అనేది ఒక విశిష్టమైన సంపద

### ఏపిఎస్ సి హెచ్ ఈ చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి వెల్లడి




విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20 మేజర్ న్యూస్ : విద్య అనేది ఒక విశిష్టమైన సంపదని, సరవేగంతో పురోగతి సాగిస్తున్న ఆధునిక సాంకేతిక విజ్ఞానమని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి అన్నారు. శనివారం ఋషికొండ గాయత్రి విద్యాపరిషత్ డిగ్రీ, పీజీ కళాశాల అటానమస్ సెంట్రల్ ఆడిటోరియంలో 13వ గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా ఏపిఎస్సిహెచ్ఈ చైర్మన్ ఆచార్య కె. మధుమూర్తి పాల్గొని మాట్లాడుతూ ప్రతిభ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేసారు. అలాగే పట్టాలు అందించారు. ఆధునిక సాంకేతిక విజ్ఞానం కృత్రిమ మేధస్సు ఏఐ క్వాంటమ్ కంపూర్స్ లో మెలకువలను అందిపుచ్చుకుని సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచ దేశాల కు చాటి చెప్పాలని బలమైన సందేశంతో యువతరానికి స్ఫూర్తి కలిగించాయన్నారు. గాయత్రి విద్యా పరిషత్ చైర్మన్ డి దక్షిణామూర్తి గ్రాడ్యుయేషన్ డే ప్రధానోత్సవానికి అధ్యక్షత వహించారు. గాయత్రి విద్యా పరిషత్ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ కె. సాయిరూప్ మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డేలో 1324 నుంది నమోదు చేసుకోగా డిగ్రీ నుంచి 810 మంది, పేజీ నుంచి 318 మిది. బి.టెక్ 204 నుంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. డిగ్రీ నుంచి 8 మందికి ఎం.బి.ఎ నుంచి ఒకరికి బంగారు పతకాలు, మరో ఆరుగురికి పిహెచ్ డి పట్టాలు అందించామన్నారు. ప్రిన్సిపల్ ఆచార్య కెయస్ బోస్ విద్యా సంభదిత విషయాలను వివరించారు. ఏడాది కాలంలో విద్యా సంస్థ అభివృద్ధి గురించి చదివి వినిపించారు. ఈకార్యక్రమంలో ఆచార్య పి. సోమరాజు, ఆచార్య పి.వి. శర్మ ఆచార్య, వివిక్ ఆర్ కృష్ణ ప్రసాద్, ఆచార్య కె.ఎస్ రజని, ఆచార్య డి. సరిత, డి. గిరిధర్, ఆచార్య ఐఎస్ పల్లవి. ఆచార్య పి.వి వినయ్. ఆచార్య కె.పి ఆర్ శాస్త్రి, డాక్టర్ డి. శ్రీదేవి. ఆచార్య ఎన్ వి రమణ మూర్తి, డాక్టర్ లక్ష్మినారాయణ తదితరులు పాల్గొనగా ఆచార్య పి.వి.శర్మ విద్యార్థులతో సత్య ధర్మాలు పాటిస్తూ ఉత్తమ సమాజం నిర్మాణం కోసం చిత్త శుద్దితో కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

## ఘనంగా అటల్ -మోడీ సూపర్ పాలన యాత్ర

**భీమిలి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** భీమిలి నియోజకవర్గంలో అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర ఘనంగా నిర్వహించారు. భారతదేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు అటల్ – మోడీ యాత్రలో భాగంగా విశాఖపట్నం జిల్లా, భీమిలి నియోజకవర్గం, తగరపువలస నుంచి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జీరు కైలాస్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు సీరపు రామలక్ష్మి, ఆనందపురం మండల బిజెపి అధ్యక్షురాలు పిల్లా విజయ, పద్మనాభం మండల బిజెపి అధ్యక్షురాలు తమటపు నాగమణి ఆధ్వర్యంలో బిజెపి కార్యకర్తలు శనివారం తగరపువలస నుంచి విశాఖపట్నం బీచ్ రోడ్డు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. విశాఖపట్నం బీచ్ రోడ్ లో ఉన్న పార్క్ హొటల్ సమీపములో మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్పేయి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు విచ్చేయుచున్న ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ కి స్వాగతం పలికేందుకు భీమిలి నియోజకవర్గం నుంచి సుమారు 500 మంది బిజెపి కార్యకర్తలు రాలిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా విశాఖపట్నం జిల్లా కమిటీ బిజెపి ఉపాధ్యక్షులు ఆనందపురం




జంక్షన్లో మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గంలో భవిష్యత్తులో భారతీయ జనతా పార్టీని ప్రతీ మండలంలో బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి ఒక ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ బీజేపీ కౌన్సిల్ సభ్యులు ఉప్పాడ అప్పారావు, తగరపువలస బిజెపి మండల అధ్యక్షులు చిల్ల త్రినాధరావు, యువ నాయకుడు సురేష్ రెడ్డి, పద్మనాభం బిజెపి ఉపాధ్యక్షులు మత్స సోమేశ్వరరావు, ఆనందపురం మండల బిజెపి ఉపాధ్యక్షులు పిల్ల సూర్యనారాయణ,విశాఖపట్నం జిల్లా కిషన్ మోర్చా మాజీ అధ్యక్షులు పి.వి.ప్రసాదరావు పట్నాయక్, భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాము నాయుడు,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి డిపి రాజు, ఇతర బిజెపి పదాధికారులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి యజ్ఞానికి రాక్షసుల్లా అడ్డుపడుతున్నారు




- రుషికొండకు బోడిగుండు కొట్టి యోగా దినోత్సవంపై విమర్శలా?
- ఒక్క మెడికల్ కాలేజీ కట్టలేని వ్యక్తులు పీపీపీ విధానంపై విష ప్రచారం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రాభివృద్ధి ఆగదు
- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంలో అంతా భాగస్వాములు కావాలి
- వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు పూర్తిలి
- అనకాపల్లి జిల్లాలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అనకాపల్లి ప్రతినిధి, డీసంబర్ 20, మేజర్‌న్యూస్:** రుషికొండ ప్యాలెస్ కోసం రూ.500 కోట్లు దుర్వినియోగం చేసిన వాళ్లు...ప్రజారోగ్యం కోసం యోగా నిర్వహించిన తమపై విష ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, రంగు రాళ్లపై బొమ్మల కోసం వందల కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారే కానీ ఒక్క మెడికల్ కాలేజీ అయినా కట్టారా అని ప్రశ్నించారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడుతుంటే జైల్లో పెడతామని బెదిరించడం వారి రాక్షసత్వానికి నిదర్శనమని సీఎం అన్నారు. శనివారం అనకాపల్లి జిల్లా తాళ్లపాలెంలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ముందుగా పారిశుధ్య కార్మికులతో ముచ్చటించి ఆ తర్వాత కంపోస్ట్ తయారీ యార్డును సందర్శించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. కేవలం ఒక కార్యక్రమంలా కాకుండా ప్రజల జీవన విధానంలో మార్పు తేవాలనే లక్ష్యంతో దీనికి శ్రీకారం చుట్టాము. 2026 జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ తయారు కావాలి. గ్రామాలు పరిశుభ్రంగా ఉండటమే కాదు...ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. ఈ స్వచ్ఛ ఉద్యమంలో ముందుండి నడిపిస్తున్న పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈసారి పర్యావరణంలో అవకాశాలు అందుకోవడం థీమ్‌గా తీసుకున్నాం. పర్యావరణం మనకు జీవనోపాధి కల్పిస్తుంది. సమగ్ర ఆర్థిక వృద్ధికి దోహద పడుతుంది. వ్యర్థాలు-మురుగు నీటి నిర్వహణ, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్టింగ్, పారిశుధ్య సేవలు, హరిత ఉత్పత్తులు, సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాలు...ఇవన్నీ స్థానికంగా ఉపాధి కల్పించేవే. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల రీసైక్లింగ్ పాలసీ 2025ను తీసుకువచ్చాం. పొడి, తడి చెత్తను వేరు చేయడంపై చాలామందిలో అవగాహన వచ్చిందని పలువురు పారిశుధ్య కార్మికులు స్వయంగా నాకు చెప్పారు. వ్యర్థాలను వనరుగా, సంపదగా మారుస్తూ సర్క్యులర్ ఎకానమీకి అసలైన అర్థాన్నిచ్చాం. స్వచ్ఛాంధ్ర ఉద్యమంలో పారిశుధ్య కార్మికులే నిజమైన సైనికులు. అందుకే వారి గౌరవం పెరిగేలా, వారి ఆరోగ్యానికి భద్రత కల్పించేలా చర్యలు తీసుకున్నాం. స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాకారం అవుతుంది. ఈ కార్యక్రమంలో అత్యుత్తమ సేవలు అందించిన వారికి 21 విభాగాల్లో 69 రాష్ట్ర స్థాయి, 1,257జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డులు ఇచ్చామని ముఖ్యమంత్రి తెలిపారు.

### - అభివృద్ధికి రాక్షసుల్లా అడ్డంకులు

ఓవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతుంటే కొందరు రాక్షసులు వివిధ రూపాల్లో అభివృద్ధి యజ్ఞాన్ని అడ్డుకుంటున్నారు. ఐటీ కంపెనీలకు భూములు ఇస్తే కేసులు వేస్తున్నారు. కానిస్టేబుళ్ల నియామకాలపైనా కోర్టులకు పోతున్నారు. పీపీపీలో మెడికల్ కాలేజీలు కడుతుంటే ప్రైవేటు పరమని అసత్యాలు ప్రచారం చేస్తున్నారు.



యోగా మన భారతీయ సంపద. యోగాకు ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారు. ప్రపంచ గుర్తించేలా, వైజాగ్ పేరు మారుమోగేలా యోగా డే నిర్వహిస్తే దానిపైనా తప్పుడు ఆరోపణలతో విష ప్రచారం చేస్తున్నారు. విశాఖను గంజాయి, డ్రగ్స్ కేంద్రంగా వారు చేస్తే ఏఐ, డేటా సెంటర్, యోగా క్యాపిటల్ గా మేము తయారు చేసాం. గంజాయి వనాలుగా మార్చిన ప్రాంతాన్ని అరకు వనంగా మార్చాం. కూటమి పాలనలో దందాలు లేవు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్ కు గుండు కొట్టించారు. రూ. 500 కోట్ల ప్రజాధనం వృథా చేశారు. సర్వే రాళ్లపై రూ.700 కోట్లు ఖర్చు చేశారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా లక్ష్య సాధనలో వెనక్కు తగ్గేది లేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### - ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ

'గత పాలకులు చెత్తపై పన్ను వేయడమే కాకుండా 86 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చెత్త మొత్తం తొలగించాం. 2026, జూన్ నాటికి ప్లాస్టిక్ రహిత ఏపీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు, రీసైక్లింగ్ యూనిట్లు, కంపోస్ట్ తయారీతో ఏ రోజు చెత్తను ఆరోజు ప్రాసెస్ చేస్తున్నాం. జనవరి 26 నాటికి రాష్ట్రంలో రోడ్డుపై చెత్త అనేది కనపడకూడదు. ఫిబ్రవరి 15 నాటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతి ఇంటి దగ్గర చెత్త సేకరించేలా ఏర్పాట్లు చేస్తాం. అక్టోబర్ 26 నాటికి పొడి,తడి చెత్త వేరు చేయడం 100 శాతం పూర్తి కావాలి. గ్రామాల్లో 10 లక్షల ఇళ్లలో కంపోస్ట్ తయారుచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంటి వ్యర్థాలను కంపోస్ట్ గా తయారు చేసుకొని కూరగాయలు పండించుకోవచ్చు. వీలైనంత వరకూ కిచెన్ గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి. వచ్చే ఏడాది అక్టోబర్ 2 తర్వాత ఎక్కడా ప్లాస్టిక్ కనపడకూడదు. ప్రస్తుతం మన రాష్ట్రంలో 25 ప్రాంతాల్లో స్వచ్ఛ రథాలు ఉన్నాయి. త్వరలో మరో 100 ప్రారంభిస్తాం. ప్రతీ ఉమ్మడి జిల్లాకు 6 నుంచి 8 చొప్పున స్వచ్ఛ రథాలు కేటాయిస్తాం. స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేశాక గ్రామాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఇంట్లో చెత్త తీసి రోడ్డుపై వేసే అలవాట్లు మానుకోవాలి. అందరిలో సామాజిక స్పృహ రావాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు. లిపరిశ్రమల హబ్‌గా అనకాపల్లిలిగత పాలకులు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఆర్థికంగా దెబ్బతీశారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సూపర్ సిక్స్ అమలు చేశాం. ప్రధాని మోదీ, మిత్రులు పవన్ కల్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళుతున్నాం. ప్రజలకు ప్రభుత్వ సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకుంటున్నాం. నాతో సహా నేతలు, కలెక్టర్లు, ఎస్పీలు సహా గ్రామస్థాయి అధికారి వరకు ఎలా పని చేస్తున్నారో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాను. అనకాపల్లి జిల్లాను పరిశ్రమల హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం. ఇప్పటికే పరిశ్రమల కోసం రాంబిల్లి, పూడి, నక్కపల్లి, వల్లూరు, మాకవరపాలెంలో 24,843 ఎకరాలు అభివృద్ధి చేస్తున్నాం. కోడూరు, పరవాడ, అచ్యుతాపురంలో ఎంఎస్ఎంఈ పార్కులు తెస్తున్నాం. జిల్లాలో తొలి ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ నక్కపల్లిలో 93 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు అవుతోంది. మహిళల కోసం ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కోసం ఏ ఎల్ ఇ ఏ పి కు 32 ఎకరాలు కేటాయించాం. జిల్లాలో 46 భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి. దేశంలోనే రెండో అతిపెద్ద బెల్లం మార్కెట్ ఇక్కడ ఉంది. అనకాపల్లి బెల్లాన్ని కూడా ప్రమోట్ చేస్తాం. ఉత్తరాంధ్రలో అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం. ఇటీవల ఢిల్లీ పర్యటనలో ఉత్తరాంధ్ర అభివృద్ధికి పూర్వోదయ కింద కేంద్రాన్ని నిధులు కోరాము. అరకు కాఫీకి ప్రపంచ గుర్తింపు తెచ్చాం. కేజీ అరకు రూ.10,000కు కొనుగోలు చేశారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చని సీఎం అన్నారు. ప్రపంచమంతా విశాఖ వైపు చూస్తోందికూటమి ప్రభుత్వం వచ్చాక ప్రపంచమంతా విశాఖ వైపే చూస్తోంది. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, అంతర్జాతీయ స్థాయి ప్రాజెక్టులతో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారబోతున్నాయి. ఇటీవల విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సు ద్వారా రూ.13.26 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి 610 ఎంవోయూలు కుదిరాయి. ఎస్ఐపిబి ద్వారా మరో రూ.8.29 లక్షల కోట్లు పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా మొత్తం 23 లక్షల ఉద్యోగాలు రానున్నాయి. భాగస్వామ్య సదస్సులో అనకాపల్లి జిల్లాకు సంబంధించి 11 ఎంఓయూలు కుదిరాయి. విశాఖకు గూగుల్ వస్తోంది. ఇప్పటికే కాగ్నిజెంట్ వచ్చింది. టిసిఎస్ సహా అనేక ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడ కార్యకలాపాలు మొదలు పెడుతున్నాయి. ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ లాంటి ప్రపంచ స్థాయి సంస్థ జిల్లాలో పెట్టుబడి పెడుతోంది. రూ.1.85 లక్షల కోట్లతో ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ సంస్థ ద్వారా 20 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తోంది. టూరిజం, టెక్నాలజీ, నాలెడ్జ్ కు విశాఖ కేంద్రం కాబోతోంది. ఇప్పటికే రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామని ముఖ్యమంత్రి తెలిపారు.

# రైతులు కష్టం దొంగల పాలు

- ఎన్ జి నగరంలో చోరీకి గురైన ధాన్యం బస్తాలు
- వరుస సంఘటనలతో రైతుల్లో ఆందోళన



**దేవరాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆరుగాలం రైతులు కష్టించి పండించిన పంటను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారు. మండలంలోని ఎన్. గజపతినగరం గ్రామంలో శుక్రవారం రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పలువురు రైతులు తమ కల్లాల్లో వరి పంటను నూర్పిడి చేసి ధాన్యం బస్తాలను నిల్వ చేశారు. వీటిని గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు రైతుల కష్టాన్ని దోచుకున్నారు. దీనికి సంబంధించిన బాధిత రైతులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్. జి నగరం గ్రామానికి చెందిన రోంగలి వెంకటరావువి 15 బస్తాలు ధాన్యం, ఆదిరెడ్డి మౌళి 12 బస్తాలు, బర్ల త్రిమూర్తులు 8 బస్తాలు, చిరికి నారిబాబువి 8 బస్తాలు దొంగల పాలయ్యాయి. కళ్ళలలో ధాన్యం గాలి బోసి బస్తాలకు నింపి కల్లంపై ఉంచిన ధాన్యం బస్తాలను దొంగిలించారని రైతులు తెలిపారు. ఈ మేరకు స్థానిక ఎస్ఐ కి బాధిత రైతులు సమాచారం అందించారు. అలాగే గురువారం రాత్రి కూడా ఎం. అలమండ గ్రామంలో రైతులు కల్లాల్లో ఉన్న ధాన్యం బస్తాలను దొంగలు ఎత్తుకుపోయారని పలువురు రైతులు వాపోతున్నారు.

# మహాప్రభు మా గ్రామానికి త్రాగడానికికి నీళ్లు వచ్చేలా చేయండి




**అచ్చుతాపురం, డీసంబర్ 20, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం దోప్పర్ల గ్రామ పంచాయితీ శివారు తమ్మయ్యపేటలో గత వైయస్సార్ ప్రభుత్వంలో మంచినీటి సౌకర్యార్థం బోర్వెల్ నిర్మించి ఉన్నారు ఆ యొక్క పైప్ లైన్ మంచినీటి ట్యాంకు మిగతా ఖర్చులన్నీ ఆ గ్రామస్తులు సొంత నిధులతో ఏర్పాటు చేసుకొని మంచి నీరు త్రాగుతున్నారు ప్రస్తుతం గత నాలుగు రోజుల నుంచి దోప్పర్ల గ్రామ పంచాయతీ వారు ఎలక్ట్రికల్ మీటర్ సదుపాయం కల్పించలేకపోవడం వల్ల అచ్యుతాపురం ఎలక్ట్రికల్ ఏఈ ఆ యొక్క కనెక్షన్ ని డిస్కనెక్ట్ చేసి ప్యానెల్ బోర్డు తీసుకుని వెళ్లి ఉన్నారు పంచాయతీ నిర్లక్ష్యం వల్ల సుమారుగా 3 సంవత్సరముల నుండి అక్కడ ప్రజలు ఈ విధంగా ఇబ్బంది పడుతున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా దోప్పర్ల గ్రామపంచాయతీ వారు ఇప్పటి వరకు కరెంటు మీటర్ కు అప్లై చేయకపోవడం వలన ప్రజలందరూ ఇబ్బందులకు గురవుతున్నారు దీనిని పెద్దలందరూ గమనిస్తారని కోరుచున్నాము.




## ప్రజ సమస్య ల పరిష్కారానికి జానవాణి కార్యక్రమం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణంలో జరిగిన జనవాణి కార్యక్రమంలో నిమ్మక జయ కృష్ణ ఆధ్వర్యంలో శనివారం జనవాణి కార్యక్రమంలో చాలామంది పేద ప్రజలు తన యొక్క అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, టిడిపి, జనసేన.. కూటమి ప్రభుత్వ నాయకులు.. కార్యకర్తలు పాల్గొన్నారు. తిరుపతి రావు , జనసేన నాయకులు రాజేష్ కొండదాడి, ముంజేటి ఉమా మహేష్ బిజెపి పట్టణ అధ్యక్షులు, కుమార్ రాజా,బిజెపి సీనియర్ నాయకులు ఇంకా టిడిపి నాయకులు మొదలగున వారు పాల్గొన్నారు.. ఈ జనవాణి కార్యక్రమం ప్రతి శనివారము ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం3 గంటల వరకు జరుగుతుంది. కావున ఇంకా ఎవరైనా మీ ఇళ్ల స్థలాల కోసం, ఇల్లు కట్టడానికి లోన్ కోసం, కొత్త రేషన్ కార్డు, పెన్షన్ కోసం.. ఇంకా ఇతర పథకాల కోసం సంప్రదించలని వారు కోరారు.

# నాణ్యమైన పోషకాహారాన్ని అందించడమే ప్రధాన లక్ష్యం

### – అంగన్‌వాడీలకు పోషకాహార సరఫరాపై సమీక్ష – జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి




**పార్వతీపురం, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు నాణ్యమైన పోషకాహారాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నవంబర్ నెలకు సంబంధించి అంగన్‌వాడీ కేంద్రాలకు వివిధ నిత్యావసర వస్తువుల సరఫరా మరియు పంపిణీపై శనివారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేసే బియ్యం, కందిపప్పు, వంట నూనె అత్యుత్తమ నాణ్యతతో ఉండాలని, ఎక్కడా నిల్వలు నిలిచిపోకుండా సకాలంలో సరఫరా చేయాలని ఏపీ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అధికారులకు సూచించారు. అలాగే చిన్నారులకు, గర్భిణీలకు అందించే పాలు తాజాగా ఉండేలా చూడాలని, ఏపీ డెయిరీ ద్వారా సరఫరా ప్రక్రియలో ఎటువంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. కేంద్రాలకు అందే కోడిగుడ్ల నాణ్యతను నిరంతరం తనిఖీ చేయాలన్నారు. అలాగే చిన్నారుల శారీరక పెరుగుదలకు అవసరమైన బాలామృతం, పోషకాహార కిట్‌ల పంపిణీని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఐసీడీఎస్ అధికారులను ఆదేశించారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ప్రతి వస్తువు నాణ్యతను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించాలని, ఎక్కడైనా నాణ్యత లోపించినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ హెచ్చరించారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతున్నదీ లేనిదీ పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారిణి కనక దుర్గా, ఉప వైద్య ఆరోగ్య అధికారి, జిల్లా పౌర సరఫరా అధికారి, జిల్లా మేనేజర్ పౌర సరఫరాలు, గుడ్లు, పాలు సరఫరాదారులు, సిడిపిఒలు తదితరులు ఉన్నారు.

## సీతానగరం వద్ద సువర్ణముఖి నదిపై కొత్తగా నిర్మించిన బ్రిడ్జి ట్రైల్ రన్ సక్సెస్

**12 కోట్ల రూపాయలతో నిర్మించిన సువర్ణముఖి బ్రిడ్జి**
**2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో సువర్ణముఖి నదిపై బ్రిడ్జికి శంకుస్థాపన**
**పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**



**సీతానగరం, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం నియోజకవర్గంలో కీలకమైన రహదారులు, బ్రిడ్జ్ ల పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నాయి. సీతానగరం వద్ద సువర్ణ ముఖి నదిపై 12 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించగా, ఈరోజు ఉదయం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆధ్వర్యంలో బ్రిడ్జ్ ట్రైల్ రన్ నిర్వహించారు. 12 కోట్ల రూపాయలతో 2014లో అప్పటి టీడీపీ ప్రభుత్వంలో సువర?ముఖి నదిపై బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. గత ప్రభుత్వంలో పనులు నిలిచిపోగా, మరలా కూటమి ప్రభుత్వం వచ్చాక బ్రిడ్జి పనులను పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర పూర్తి చేయించి అందుబాటు లోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ద్వారపురెడ్డి శ్రీనివాస్. రౌతు వేణుగోపాల్ నాయుడు. బుడితి శీను శ్రీను. స్వఛరేద డైరెక్టర్ బొమ్మినాయిని లక్ష్మణరావు, గొట్టాపు అప్పారావు. తేలు శేఖర్ టీఅప్పలనాయుడుతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# స్వమిత్వ ద్వారా ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కులు

### సచివాలయం సిబ్బందికి స్వమిత్వపై శిక్షణా కార్యక్రమం : ఎంపీడీవో జి పైడితల్లి వెల్లడి

### అప్పారావు,భాస్కరరావు, శ్రీనివాసరావు, రవికుమార్ లలితకుమారి,సంధ్య





**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** స్వమిత్వ ద్వారా ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కులు కల్పిం చడం జరుగుతుందని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు. మండల పరిషత్తు అభివృద్ధి కార్యాలయంలో శనివారం గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కులు కల్పించేందుకు స్వమిత్వపై మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామ సచివాలయ సిబ్బందికి శనివారం అవగాహన సదస్సు మరియు శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.ఈసందరరేగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఎప్పటి నుండో ఇల్లు ఉన్నప్పటికీ అధిక శాతం మందికి ఆ ఇల్లుపై ఎటువంటి దస్తావేజులు లేవన్నారు. ఈమేరకు స్వమిత్వపై గ్రామ పంచాయతీల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులు,డిజిటల్ అసిస్టెంట్ లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు గ్రామ రెవెన్యూ అధికారులు,విలేజ్ సర్వేయర్లు సర్వే నిర్వహించాలని ఎంపీడీవో పైడితల్లి పేర్కొన్నారు. అనంతరం ప్రభుత్వ మార్గదర్శకా లకు అనుగుణంగా హక్కులు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు, గ్రామపంచాయతీ కార్యదర్శులు బంటు అప్పారావు, తిరుపతి భాస్కరరావు, సూరు శ్రీను వాసరావు,రంభ శశిభూషణరావు, నీరస రవికుమార్, మరడాన భార్గవ్, పి రాజేష్ కుమార్, ఆర్ రాంజీ, అడ్డూరి లలిత కుమారి,పువ్వల శిరీష,నారంశెట్టి కీర్తి,పి వెంకటలక్ష్మి, దువ్వ సంధ్య, గ్రామ సచివాలయ సిబ్బంది డొంకాడ రాజు, ఓలేటి గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబుతో విద్యార్థుల ఆరోగ్యంలో ఘననీయమైన మార్పు

### – ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించాలి – జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి








**పార్వతీపురం, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** ముస్తాబు తో విద్యార్థుల ఆరోగ్యంలో ఘననీయమైన మార్పు వచ్చిం దని జాయింట్ కలెక్టర్ యశ్వంత్ కుమార్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ముస్తాబు కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా పార్వతీపురం చాకలి బెలగాం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో శనివారం ఉదయం నిర్వహిస్తున్న ముస్తాబు కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల చదువుపైనే కాకుండా ఆరోగ్యం, మానసిక ఉల్లాసం కోసం పాఠశాలల్లో 'ఆనందలహరి' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అన్నారు.

ఈ కార్యక్రమలో పిల్లలతో నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఉదయం ప్రార్థనలో పిల్లలతో యోగా, ఏరోబిక్స్ చేయించడం తప్పనిసరి అన్నారు. అలాగే విద్యార్థులకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణంలో విద్యను అందించడమే ఈ ముస్తాబు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గం ఎన్నిక



**గరుగుబిల్లి,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గము ను ఎన్నుకున్నారు.మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గ ఎంపిక జరిగింది. ఈమేరకు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పంచాయతీ కార్యదర్శుల నూతన కార్యవర్గమును కార్యదర్శులందరి ఏకాభిప్రాయంతో ఎన్ను కోవడం జరిగింది. ఈమేరకు మండల గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా బంటు అప్పారావు ఉపాధ్యక్షులుగా తిరుపతి భాస్కర రావు,ప్రధాన కార్యదర్శిగా అడ్డూరి లలితకుమారి,జాయింట్ సెక్రటరీగా శివ్వాల రాంబాబు, ట్రెజరర్ గా మరడాన భార్గవ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నీరస రవికుమార్, నారంశెట్టి కీర్తి, ఎస్ శ్రీలక్ష్మిలను ఎన్నుకున్నారు.

కార్యదర్శుల సంఘ సలహాదారులుగా సూరు శ్రీనివాస రావు, రంభ శశిభూషణ రావులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా మండల నూతన కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన బంటు అప్పారావు మాట్లాడుతూ కార్యదర్శుల సమస్యలు పరిష్క రించేందుకు తన వంతు చేస్తానన్నారు.అదే విధంగా మండల నూత న గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘంకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావులు అభి నందనలు తెలియజేశారు.

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**బాడంగి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** మండలంలోని పాల్తేరు గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత తో పాటు కేపీపీ సర్వేవివరాలను తెలియజేశారు. భూమి ఆరోగ్యంగా ఉంటే మనుషుల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని, రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా ప్రకృతి వ్యవసాయాన్ని చేపడితే భూమి మంచి ఫలితాలు ఇస్తుందని ఎఫ్ఎంటి వై.ఈశ్వరరావు వివరించారు. ప్రకృతి వ్యవ సాయం ద్వారా ఖర్చులు తగ్గి, నాణ్యమైన దిగుబడులు సాధ్యమవుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉడముల అప్పలనాయుడు, మాజీ వైస్ ఎంపీపీ పెంట సత్తిబాబు, రైతు సేవా కేంద్రం బి.ఏ.అనుష, ఐసిఆర్పీ తాన్న ధనలక్ష్మి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## నేడు పల్స్ పోలియో కార్య క్రమాన్ని జయప్రదం చేయండి : ఇంచార్జి తహసీల్దార్ రమేష్



**లక్క వరపు డిసెంబరు 20 (మేజర్ న్యూస్) :** నేడు దేశ వ్యాప్తంగా జరుగు పల్స్ పోలియో కార్యక్రమాన్ని జయ ప్రదం చేయాలని ఎల్ కోట మండల ఇంచార్జి తహసీల్దార్ టి.రమేష్ పిలుపు నిచ్చారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో గల 30 బూత్ లను పల్స్ పోలియో కోసం ఎంపిక చేశామన్నారు. 0-5 వయస్సు గల చిన్నారులకు వ్యాక్సిన్ వేయడం జరుగుతుందని తప్పక ఈ కార్యక్రమం లో ప్రజలు భాగస్వామ్యం కావాలి అని పోలియో రహిత సమాజ నిర్మాణం కోసం ఈ పల్స్ పోలియోని జయప్రదం చేయాలన్నారు. అలాగే 22 23 తేదీలలో ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేసేందుకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మొత్తంగా 3973 మంది పిల్లలకు 120 మంది సిబ్బందితో 8 మంది సూపర్ వైసర్ల మండల అధికారుల పర్యవేక్షణలో ఆదివారం పల్స్ పోలియో చుక్కలు వేయడం కోసం ఈ కార్యక్రమం నిర్విఘ్నంగా వేయతలచినట్టు ఆయన పేర్కొన్నారు. పల్స్ పోలియోను విజయవంతం చేసేందుకు అందరూ కలిసి సహకరించాలని ఆమె పేర్కొన్నారు.

## ఏకగ్రీవంగా ఏపీఎన్జీవో పట్టణ, తాలుకా యూనిట్ ఎన్నికలు

### అధ్యక్ష, కార్యదర్శులుగా ఆనంద్ కుమార్, రామకృష్ణ





**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (ఎపి ఎన్జీవో ) విజయనగరం పట్టణ, తాలుకా యూనిట్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. ఎన్నికల షెడ్యూల్ లో భాగంగా నామినేషన్ ప్రక్రియ లోసింగల్ సెట్ నామినేషన్లు రావడంతో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికల అధికారి ఏస్.వి.సుధాకర్ ,సహాయ ఎన్నికల అధికారి జె.వి. ప్రసాదరావు ప్రకటించారు. నూతన అధ్యక్షుడిగా వై.ఆనంద్ కుమార్ (ఇరిగేషన్) , అసోసియేట్ అధ్యక్షుడిగా వై.రమణ(పంచాయతీరాజ్) ఎన్నికయ్యారు, ఉపాధ్యక్షులుగా ఎస్.భీమేశ్వర రావు (మెడికల్), బి.వి.ఎస్.ముత్యాల నాయుడు (ఖజానా శాఖ) కె.పవన్ కుమార్ (పిఎఓ ఆఫీస్), కె . చంద్ర శేఖర్,(ఎస్ ఆర్ఓ) వైస్ ప్రెసిడెంట్ (మహిళ) గా బి.ప్రసన్న కుమారి (మెడికల్) కార్యదర్శిగా పి.రామ కృష్ణ(మెడికల్) ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.గోపాల కృష్ణ (ఇరిగేషన్) జాయింట్ సెక్రటరీలుగా కె.శ్రీనివాసరావు (జి ఎస్ టి) పి . వెంకట రెడ్డి (డిటిసి ఆఫీసు), ఎం.నవీన్ కుమార్ (పంచాయతీ రాజ్) బి శ్రీనివాస్ (జిఎస్ డబ్ల్యుఎస్) ఎం.శసూర్యనారాయణ మూర్తి (విద్యా శాఖ)జాయింటు సెక్రటరీ మహిళా డి.దుర్గ (ట్రెజరీ) కోశాధికారిగా ఎం.శ్రీనివాసరావు (ఆడిట్) ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.

## డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలలో తెర్లాం ఉపాధ్యాయుల ప్రతిభ





**తెర్లాం, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు విన్నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా పోటీలలో బొబ్బిలి డివిజన్ స్థాయిలో తె ర్లాం మండల ఉపాధ్యాయులు తమ ప్రతిభ చూపి ఉత్తమ విజేతగా నిలిచారు. బొబ్బిలి ఉప విద్యాశాఖ పరిధిలో గల ఏడు మండలాలకు చెందిన క్రికెట్ టీములు ఈ పోటీలలో పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయి పోటీలలో సెమీఫైనల్స్ చేరిన తెర్లాం ఉపాధ్యాయుల టీము గజపతినగరం టీంపై విజయం సాధించి ఫైనల్కు చేరుకున్నారు. అదేవిధంగా ఫైనల్స్‌లో జరిగిన పోటీలలో రామభద్రపురం జట్టుపై విజయం సాధించి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బొబ్బిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కేకే రంగారావు (బేబీ నాయన) విజేతగా నిలిచిన తెర్లాం జట్టును ఆయన అభినందించారు. బొబ్బిలి ఉప విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగిన పోటీలలో వ్యాయామ ఉపాధ్యాయుల సహకారంతో విజయం సాధించి తిరిగి వచ్చినందుకు తెర్లాం మండల ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు సర్వత్ర హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జే.త్రినాధ రావును కూడా బొబ్బిలి ఎమ్మెల్యే అభినందించారు.

## ప్లాస్టిక్ బ్యాగులకు బదులు గుడ్డ సంచులు వాడాలి

### – నగర పంచాయతీ కమిషనర్ జనార్ధనరావు




**నెల్లిమర్ల, డిసెంబరు 20, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ బ్యాగులకు బదులు గుడ్డ సంచులు వాడాలని కమిషనర్ ఎస్ జనార్ధనరావు సూచించారు. నెల్లిమర్ల నగరపంచాయతీ కార్యాలయంలో శనివారం వార్డు సచివాలయ కార్యదర్శులు, మెప్మా సిబ్బంది, వ్యాపరస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జనార్ధనరావు, చైర్ పర్సన్ బంగారు సరోజిని మాట్లాడుతూ నగరవాసులు 120 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ వస్తువులంటే ఇయర్ బడ్స్, బెలూన్లు, ప్లాస్టిక్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, పార్కులు, చెంచాలు, ఆహ్వాన పత్రాలను నిషేధించినట్లు చెప్పారు. వాటికి బదులుగా రాగి, స్టీల్, మట్టి గ్లాసులు వాడాలని తెలిపారు. ప్లాస్టిక్ సంచులకు బదులు గుడ్డ సంచులు వాడాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, మేనేజర్ టి జయరాం, కౌన్సిలర్లు అవనాపు సత్యనారాయణ, నాయకులు లెంక అప్పలనాయుడు, అప్పికొండ రవికుమార్, కాళ్ల రాజశేఖర్, బైరెడ్డి కల్యాణ్, నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ కాళ్ల సత్యవతి, సిఎంఎం గేదెల రాము పాల్గొన్నారు.

## 74వ ఇండియన్ ఫార్మసిటికల్ కాంగ్రెస్‌లో పాల్గొన్న బోనంగి



**తెర్లాం డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** కర్ణాటక రాష్ట్రం బెంగళూరు నగరంలో ఈనెల 19 నుంచి 21 వరకు జరుగుతున్న 74వ ఇండియన్ ఫారెన్సీటికల్ కాంగ్రెసులో పాల్గొన్నారు. ఈయన శ్రీకాకుళంలో గల ప్రముఖ విద్యాసంస్థలైన శ్రీ వెంకటేశ్వర కళాశాలలో అధ్యాపకులుగా సేవలందిస్తున్నారు. ఈ ఫార్మసీ కాంగ్రెస్ ముఖ్య ఉద్దేశం ఆరోగ్యకరమైన రేపటి కోసం ఔషధ పరిశోధన సాంకేతికత మరియు ఆరోగ్య సంరక్షణ యొక్క కూడలిని అన్వేషించడం. అంతేకాకుండా ఈ ఫార్మసీ కాంగ్రెస్లో ఫార్మాలో ఎ1 అండ్ టెక్నాలజీ విద్య ఆవిష్కరణ సాధికారత అనే అంశంపై ప్రపంచంలో ఉన్న ఫార్మసీ నిపుణులు ఫార్మా ఇండస్ట్రియల్ అధినేతలు ఫార్మసీ అధ్యాపకులు పాల్గొని ఫార్మసీ విద్యార్థులకు ఈ అంశంపై చర్చించారు కాంగ్రెస్ ద్వారా విన్నూత పరిష్కారాలు మరియు స్థిరమైన పద్ధతుల ద్వారా ప్రపంచ ఆరోగ్య సవాలను పరిష్కరించడానికి ఔషధ నిపుణులు పరిశోధకులు మరియు పరిశ్రమ నాయకుల మధ్య సహకారాన్ని పెంపొందించడం ఐపిసి 20 25 లక్ష్యం ఈ ఫార్మసీ కాంగ్రెసులో బొనంగి తిరుపతిరావు తన పరిశోధనా పత్రాన్ని నానో ప్రిసిపిటేషన్ పద్ధతి ద్వారా ఎ ట్రా వైరిన్ నానోసస్పెన్షన్ యొక్క మూల్యాంకం అనే అంశంపై పోస్టర్ ప్రజెంటేషన్ చేశారు.

ఈ పోస్టర్ ప్రజెంటేషన్ చేయడం వలన తిరుపతిలో ప్రజెంటేషన్ సర్టిఫికేట్ మరియు మెమొంటాను ఫార్మసీ నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా బోనాంగి తిరుపతి రావును టాపలువురు ఫార్మసీ ఇండస్ట్రీస్ అధినేతలను కలిసి వారు చేస్తున్న ఫార్మా రంగ అభివృద్ధికి ధనవంతుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేశ నలుమూలల నుంచి ఫార్మసీ విద్యార్థులు ఫార్మసీ రంగ సంస్థలు అధినేతలు వివిధ రంగాలకు చెందిన ఫార్మసీ నిపుణులు పాల్గొన్నారు.

## శ్యామాయవలసలో 'స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర' : డిప్యూటీ ఎంపిడిఓ



**మెరకముడిదాం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం శ్యామాయవలసలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల డిప్యూటీ ఎంపిడిఓ ఎస్.వి.ఆర్.కె పట్నాయక్ ఆధ్వర్యంలో శనివారం "స్వర్ణ ఆంధ్ర – స్వఛ్ఛ ఆంధ్ర" నిర్వహించారు. ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ, తడి – పొడి చెత్తలు వేరు చేయుటపై సూచనలు, సలహాలు చేస్తూ అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ, మానవహారం చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్థిక సాధికారత కోసం "ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త"గా ఎదగాలన్న విధానాన్ని ప్రోత్సహిస్తుందని అన్నారు. పర్యావరణ సమస్యలకు, స్థానిక పరిష్కారాలను గుర్తించేందుకు యువత కోసం నెట్ వర్కింగ్ కార్యక్రమాలలును ఆవిష్కరణ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రెడ్డి శాంతమ్మ, ఆరోగ్య, అంగన్వాడీ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదకరం రామభద్రపురం పోలీసు స్టేషన్ : ఎస్ఐ ప్రసాదరావు



**రామభద్రపురం, డిసెంబరు 20 (మేజర్ న్యూస్) :** జిల్లాలోనే రామభద్రపురం పోలీసు స్టేషన్ ఆహ్లాదకర వాతావరణంలో ఆదర్శంగా నిలుస్తోంది. ఎక్కువ విస్తీర్ణంలో పెద్ద పెద్ద చెట్లతో గ్రీనరీ ఉట్టిపడే విధంగా ఈ స్టేషన్ ఎంతగానో ఆకట్టుకుంటోంది. స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వెలమల ప్రసాదరావు ఈ స్టేషనను అభివృద్ధిపథంలో నడిపేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరస్తున్నారు. తన సొంత డబ్బులు పెట్టి అన్ని భవనాలకు రంగులు వేయడం, వాహనాల కోసం కొత్త షెడ్ల నిర్మాణం వంటివాటిని చేపట్టి స్టేషన్ రూపురేఖలనే మార్చేశారు. స్టేషన్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి విధుల నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల స్టేషన్ తనిఖీకి వచ్చిన డీఐజీ గోపినాథ్ జెట్టీ కూడా ఈ స్టేషన్ వాతావరణంపై ఎంతో ఆనందం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల పర్యవేక్షణతోపాటు మండలంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండడమే కాకుండా అన్ని రాజకీయ పార్టీలను సమదృష్టితో చూడడం, స్నేహంగా ఉండడంతో ఎస్ఐ ప్రసాదరావు మంచి పేరు సంపాదించారు. స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులను ఎంతో మర్యాదతో కుర్చీల్లో కూర్చుండబెట్టి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం, వారితో ప్రేమపూర్వకంగా మాట్లాడడంలో ప్రసాదరావు ముందంజలో ఉంటారు. నేరాల నియంత్రణ, హెల్మెట్ వాడకం, కళాశాలలో విద్యార్థులకు నిత్యం వివిధ అంశాలపై అవగాహన కల్పిం చడం చేస్తున్నారు. అలాగే నేరాల నియంత్రణతోపాటు గ్రామాల్లో గంజాయి, నాటుసారా నిరోధానికి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారు. సంకల్పం కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహనా సదస్సులు నిర్వహించి వారిని చైతన్య వంతం చేస్తున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో హెల్మెట్ వాడకంపై భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. నిత్యం ఆటో డ్రైవర్లతో సమావేశాలు ఏర్పాటు చేయడం, మద్యంతాగి వాహనాలు నడడపం వలన కుటుంబాలు ఏ విధంగా నాశనం అవుతాయో వాటిపై కూడా ఎంతో మందికి వివరిస్తున్నారు. అలాగే మహిళలపై దాడులు అరికట్టడం, భార్యాభర్తల వివాదంలో కౌన్సిలింగ్ ఇవ్వడంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. యువత ఎక్కువగా బెట్టింగ్ కు అలవాటు పడడంతో వారికి కౌన్సిలింగ్ ఇస్తున్నారు. వ ృత్తినే పరమావధిగా భావించి శాంతి భద్రతలకు భంగం కలగకుండా నిత్యం ప్రజలతో మమేకమవుతున్న ఎస్ఐ వెలమ ప్రసాద్ పోలీసు వ్యవస్థలో ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు భావిస్తున్నారు. గత ఎస్పీ వకుల్ జింధాల్ చేతులమీదుగా రిపబ్లిక్ దినోత్సవం, ఆగస్టు 15 వంటి దినోత్సవాల్లో ఉత్తమ ఎస్ఐ అవార్డులు మూడుసార్లు, ప్రశంసాపత్రాలు తీసుకున్నారు. బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, రూరల్ సీఐ నారాయణరావు సూచనలు, సలహాలతో ఎంతో క్రమశిక్షణతో విధి నిర్వహణలో పనిచేస్తూ పలువురు మన్ననలు పొందుతున్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి



రామభద్రపురం, డిసెంబరు 20 (మేజర్ న్యూస్: రైతులకు ఇబ్బందులు లేకుండా రైస్ మిల్లర్లు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ అజారఫీజాన్ సూచించారు. మండల కేంద్రంలో ఉన్న విజయశ్రీ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును శనివారం తనిఖీ చేశారు. ఎన్ని ధాన్యం బస్తాలు ఇంతవరకు వచ్చాయని తెలుసుకొని రికార్డులు పరిశీలించారు. గోనె సంచులు సరఫరా కాక పోవడంపై రైతులు ఆయన ద ృష్టికి తెచ్చారు. అలాగే ట్రక్కుట్లు కూడా సరిగా చేయడం లేదని ఫిర్యాదులు చేశారు. ఈ బిల్లులో 17,18 తేదీన వచ్చిన ధాన్యం ఎందుకు వేయింగ్ చేయ లేదని మిల్లర్లను ప్రశ్నించారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి అమరా శివ కూడా పాల్గొన్నారు.

## నిండు జీవితనికి రెండు పోలియో చుక్కలు వేయించండి




**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** 5 సంవత్సరాల లోపు పిల్లలకు నేడు నిర్వ హించనున్న పోలియో కేంద్రం లో రెండు పోలియో చుక్కలు వేయించాలని ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ అపర్ణ గాయత్రి పిలుపునిచ్చారు శనివారం నాయుడు వలస గ్రామంలో పోలియో ర్యాలీ ఏ ఎన్ ఎమ్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, జ్వరము, జలుబు, దగ్గు ఉన్న ,ప్రయాణంలో ఉన్నా ఎలాంటి అత్యవసరమైన పనుల్లో వున్నా పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులను కోరారు. కార్యక్రమంలో ఏఎస్హెచ్ఏ మధు, కె.లక్ష్మీ, ఎమ్.లక్ష్మీ, ఉపాధ్యాయులు వేణు, జెసి రాజు, కృష్ణం నాయుడు, రమణ, 104 సిబ్బంది ఆశ వర్కర్ లు విద్యార్శులు పాల్గొన్నారు.

# అభ్యుదయ పాఠశాలలో ఘనంగా ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

## పలువురికి శస్త్రచికిత్సలు ఖరారు




**బొబ్బిలి, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** సామాజిక సేవలో నిరంతరం ముందుండే అభ్యుదయ పాఠశాల మరియు అభ్యుదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖపట్నం బ్రిందా క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ తనిఖీ మరియు అవగాహన శిబిరం అత్యంత విజయవంతమైంది. పాఠశాల వ్యవస్థాపకులు ఎమ్. కూర్మినాయుడు (నాని) మరియు ప్రిన్సిపాల్ చింత శారద ప్రత్యేక చొరవతో శనివారం ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి పట్టణ ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందరేగా వారు మాట్లాడుతూ ఈ శిబిరానికి పరిసర ప్రాంతాల నుండి దాదాపు 80 మందికి పైగా ప్రజలు విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు 12 మంది రోగులలో తీవ్రమైన సమస్యలను గుర్తించారు. తక్షణ చికిత్స అవసరమైన కొంతమంది రోగులకు ఆసుపత్రిలో 12 మంది వరకూ శస్త్రచికిత్సలు కూడా ఖరారు చేశారు. ఇది ఈ శిబిరం యొక్క గొప్ప విజయమని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సత్య దీప్, మనోజ్, అఖిల, అలేఖ్య, మార్కెటింగ్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. నిపుణులైన వైద్యులు రోగులకు వ్యక్తిగత స్క్రీనింగ్ నిర్వహించి, తదుపరి చికిత్సకు అవసరమైన పూర్తి మార్గదర్శకాలను అందించారు. అనంతరం ప్రిన్సిపాల్ చింత శారద మాట్లాడుతూ.. "కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా, సమస్య ఉన్నవారికి శస్త్రచికిత్సల వరకు తోడ్పాటు అందించడం మాకు ఎంతో త ృప్తినిస్తోంది. క్యాన్సర్ వంటి మహమ్మారిని ప్రాథమిక దశలోనే గుర్తించి వారి ప్రాణాలను కాపాడాలన్నదే మా లక్ష్యం," అని తెలిపారు. ఈ శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన వైద్య బ ృందానికి, సహాయస్ఫూర్తి సాయి కుమార్, వాలంటీర్లకు, మరియు అభ్యుదయ పాఠశాల సిబ్బందికి, విద్యార్థులకు ధన్యవాదాలు తెలిపారు.

## 14 కేంద్రాల్లో నేడు పల్స్ పోలియో

### – వైద్యాధికారి డాక్టరు అజిత్ బాబు

**మెరకముడిదాం, డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** మెరకముడిదాం పి.హెచ్.సి.పరిధిలో గల అన్ని గ్రామంలలో నేడు పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించబడునని వైద్యాధికారి డా. కె.అజిత్ బాబు తెలిపారు. మెరకముడిదాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో 14 పోలియో కేంద్రాలు, 2 ట్రాన్సిట్ టీమ్ లు, ఒక మొబైల్ టీమును ఏర్పాటు చేసినట్లు తెలియ చేశారు. ఈ కేంద్రాల అన్నింటిలో అప్పుడే పుట్టిన బిడ్డ లగాయతు 5 సంవత్సరంలోపు పిల్లలందరికీ అన్ని గ్రామాల పరిధిలో గల సుమారుగా "2028 " మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయబడునని తెలిపారు. 22 మరియు 23 వ తేదీలలో ఇంటింటికి వెళ్ళి ఎవరైనా మిగిలిన ఉన్న పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు వేయుబడునని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, కె.అజిత్ బాబు, డాక్టరు బి.పూజ, సి.హెచ్ ఓ రామారావు, సూపర్ వైజర్స్, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎమ్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొంటారని తెలియజేశారు.

## నేడు పల్స్ పోలియో కార్యక్రమం



**బాడంగి, డిసెంబర్ 20 :** పోలియో రహిత సమాజ నిర్మాణానికి నేడు (ఆదివారం) నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బాడంగి మండల తహసీల్దార్ కె.వరప్రసాద్ పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 27 బూత్లను ఏర్పాటు చేసి, 0–5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. అలాగే 22, 23 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి చుక్కలు వేసేందుకు 52 వైద్య బృందాలు ఏర్పాటు చేసినట్లు వాడాడ పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆదిత్య తెలిపారు. ప్రజలందరూ సహకరించాలని కోరారు.

### మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో

## మండల నేతలు పాల్గొనాలి



**గుర్ల డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నేడు గరివిడి వైసిపి క్యాంప్ కార్యాలయంలో జరుగుతున్నాయని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు తెలిపారు. ఈ పుట్టినరోజు వేడుకలులో గుర్ల మండలంలో అందరూ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ పార్టీ హెుదాల్లో ఉన్న నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరగనున్న నేపద్యంలో అలాగే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీమంత్రి విపక్ష నేత బొత్స సత్యనారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు జిల్లా పరిషత్ చైర్మన్ మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ తదితరులు పాల్గొంటారని తెలిపారు. పుట్టినరోజు వేడుకలు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పాల్గొని విజయవంత చేయాలన్నారు.

## రెండు పోలియో చుక్కలు వేయించండి




**రామభద్రపురం మేజర్. న్యూస్ 5 :** సంవత్సరాల లోపు పిల్లలకు నేడు నిర్వ హించనున్న పోలియో కేంద్రం లో రెండు పోలియో చుక్కలు వేయించాలని ఆరికతోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ అపర్ణ గాయత్రి పిలుపునిచ్చారు శనివారం నాయుడు వలస గ్రామంలో పోలియో ర్యాలీ ఏఎన్ఎమ్ భవాని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరేగా నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు వేయించాలని, జ్వరము, జలుబు, దగ్గు ఉన్న ,ప్రయాణంలో ఉన్నా ఎలాంటి అత్యవసరమైన పనుల్లో వున్నా పిల్లలకు తప్పని సరిగా పోలియో చుక్కలు వేయించాలని తల్లితండ్రులను కోరారు. కార్యక్రమంలో ఏఎస్హెచ్ ఏ మధు,కె.లక్ష్మీ, ఎమ్.లక్ష్మీ, ఉపాధ్యాయులు వేణు, జెసి రాజు, కృష్ణం నాయుడు, రమణ, 104 సిబ్బంది ఆశ వర్కర్ లు విద్యార్శులు పాల్గొన్నారు.

# కలత చెందకు.. కన్నీరు తుడిచేందుకే ఉన్నాం

– బంగార్రాజు ముందు కన్నీరు మున్నీరుగా విలపించిన మత్స్యకార కుటుంబాలు – సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని హామీ

– తొమ్మిది కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన బంగార్రాజు





**భోగాపురం, డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** వేటకు వెళ్లి సముద్ర జలాల్లో పొరపాటున హద్దులు దాటిన మత్స్యకారులు బంగ్లాదేశ్ అధికారులకు చిక్కడంతో వారిని అదుపులో తీసుకున్న సంఘటన అందరికీ తెలిసిందే. ఇప్పటికే నెల రోజులు దాటుతున్న ఆయా కుటుంబాల్లో తీవ్ర ఇబ్బందులు చోటు చేసుకున్న సందరాలేు అనేకంగా ఉన్నాయి. ఈ క్రమంలో భోగాపురం పోలిపల్లిలో ఉన్న ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, తెదేపా నెల్లిమర్ల నియోజకవర్గ ఇన్చార్జి కర్రోతు బంగార్రాజును నేరుగా వారంతా కలిశారు. తమ వారిని తక్షణమే విడిపించాలంటూ వారంతా బంగార్రాజు ముందు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఇటు ఆర్థికంగా అటు మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తక్షణమే తమ వారిని విడిపించాలని కోరుతూ వారంతా ప్రాధేయపడ్డారు. ఇప్పటికే ఈ విషయం అధిష్టానం దృష్టిలో ఉందని, ఈవారం రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి మరల సమస్యను తీసుకెళ్తానన్నారు. ఆర్థిక సాయం అందజేసిన బంగార్రాజు ఈ సందర్భంగా వచ్చిన ప్రతి కుటుంబానికి తన సొంత నిధుల్లో ఒక్కొక్కరికి రూ. 5వేలు, బియ్యం బస్తాకు రూ.వెయ్యి అదనంగా అందజేశారు. ఈ సందర్భంగా వారితో బంగార్రాజు మాట్లాడుతూ, సాధ్యమైనంత వరకు ప్రభుత్వ పెద్దల దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి, మత్స్యకారులను త్వరగా విడుదలయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అవసరమైతే కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడు వద్దకు కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లి పరిష్కారం సాధించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిన్నారావు,టీడీపీ నాయకులు గురుమూర్తి, బడే నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం చట్ట సవరణతో నిర్వీర్యం : గాంధీజీని అవమానించడమే

**బొబ్బిలి, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం పథకాల మార్పుతో ఉన్మాదం తలపించేలా ఉందని గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును మార్చడం అంటే మహాత్మా గాంధీ ని అవమానపరచడమేనని సీపీఐ సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. శనివారం పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఇటీవల రాజ్‌భవన్ పేరును లోక్‌భవన్‌గా, తాజాగా ఉపాధి హామీ పథకానికి గాంధీజీ పేరు మార్చాలని చూడటం దుర్మార్గమన్నారు. ఈపథకానికి రోజ్ గార్ అండ్ ఆజీవికా మిషన్ (రామ్–జీ') పేరు పెట్టీ గాంధీజీ ని అవమానించాలని చూసే కుట్రని దేశంలో ఏ సమస్యలూ లేనట్లుగా ఈ తరహాగా పేర్ల మార్పుతో మోదీ ప్రభుత్వం వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కేంద్రంలోని ఏ ప్రభుత్వాలు అధికారంలోకి వస్తే వారు ఈ తరహాగా పేర్లను మార్చడం వల్ల ఖర్చు తప్ప, వచ్చే లాభమేమిటని సూటిగా ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన సవరణ బిల్లును చూస్తే..అది కేవలం పేరు మార్చడానికే ఉద్దేశించినదీ కాదన్నారు. పూజ్యబాపు గ్రామీణ రోజ్‌ఘర్ యోజన పేరుతో చేసిన సవరణ చాలా ప్రమాదకరమైందని, ఇది ఉద్దేశపూర్వకంగా మహాత్మాగాంధీ పేరు తొలగించడమేనని పేర్కొన్నారు.





స్వాతంత్ర్య సమరయోధులపైన, ఈ దేశ మాజీ ప్రధానుల మీద బీజేపీకి ఎందుకంత కోపమో? అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ చట్ట సవరణతో ఉపాధి హామీ పథకం అనేది ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుందని, ఇప్పటివరకు గ్రామీణ పేదలు అనుభవిస్తున్న ఉపాధిహామీ చట్టం కల్పించిన హక్కు రద్దవుతుందని పేర్కొన్నారు. 100 రోజుల పనిదినాన్ని 125 రోజుల పనిదినాలుగా పెంచుతూ చేసిన నిర?యం హర్షనీయమేనని తెలిపారు. ఇప్పటివరకు జాతీయ స్థాయిలో కుటుంబానికి 100 రోజులు పనిదినాలు గ్యారెంటీగా కల్పించాల్సి ఉండగా...సగటున 50 పని దినాలనూ కేంద్ర ప్రభుత్వం కల్పించలేక పోయిందన్నారు. దీంతో వేలాది కూలీలు వలసలు వెళ్లిపోయారని తెలిపారు. ఈ చట్టం ప్రకారం పనిలేని రోజుల్లో నిరుద్యోగ భృతి ఇవ్వాల్సి ఉండగా..ఎక్కడా అమలు చేయలేదన్నారు. భూస్వాములు, పెత్తందార్ల ఒత్తిళ్ల మోదీ ప్రభుత్వం తలొగ్గి ఈ చట్టాన్ని నీరుగార్చేందుకు వ్యూహం రచిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు హక్కుగా ఉన్న ఈ చట్టంవల్ల గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి దొరకడం గగనంగా మారుతుందన్నారు. వ్యవసాయ కూలీలు, పేద, మధ్యతరగతి రైతులు, పట్టణ శ్రామికులకు అనువుగా ఉన్న ఉపాధి హామీ పథకాన్ని తొలగించడం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుయత్నాలను ప్రతిఘటించడమేనని తెలిపారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగాన్ని ఎదుర్కొనేందుకు వ్యవసాయ కూలీలకు కనీస ఉపాధిని గ్యారెంటీ చేయడానికి 2005లో వామపక్షాల ఉద్యమంతో తీసుకొచ్చిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ చట్టాన్ని ఒక సాధారణ సంక్షేమ పథకంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఐక్యంగా ప్రతిఘటించాల్సిన అవసరముందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ పేర్ల మార్పిడి నిర?యాల్ని విరమించి, ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుపైన, ప్రజా సమస్యల పరిష్కారంపైన దృష్టి పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఈనెల 22వ తేదీన గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పు పై కలెక్టరేట్ వద్ద జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న. సిపిఐ మండల కార్యదర్శి తాడంగి ఎండు దొర పాల్గొన్నారు.

### గ్రామ పంచాయతీల ఆదాయం పెంచాలి : ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీలత



**బాడంగి, డిసెంబరు 20 (మేజర్ న్యూస్) :** గ్రామ పంచాయతీలు ఆదాయం పెంచుకునేలా ప్రణాళికలు రూపొందించాలని ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి శ్రీలత సూచించారు. మండల అభివృద్ధి కార్యాలయంలో శనివారం స్వమిత్రపై పంచాయతీ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వీఆర్వోలు, సర్వేయర్లకు ఒక్కరోజు శిక్షణా తరగతులను డిప్యూటీ ఎంపీడీవో పి.దేవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని పంచాయతీలను బలోపేతం చేయాలన్నారు. ఇంటి పన్నుల వసూళ్లతో పాటు ఇతర ఆదాయ మార్గాలపై కూడా దృష్టి సారించాలని సూచించారు. తద్వారా గ్రామాల అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని తెలిపారు.

### కోర్టు భవన నిర్మాణ పనులు పరిశీలించిన జిల్లా జడ్జి



**చీపురుపల్లి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** స్థానిక లావేరు రోడ్డు లో పాత కోర్టు సముదాయంలో నూతన భవనాల నిర్మాణ పనులను జిల్లా జడ్జి శనివారం పరిశీలించారు. చీపురుపల్లి మెజిస్ట్రేట్ కోర్టు నూతన భవన నిర్మాణ పనులను జిల్లా జడ్జి భవిత పరిశీలించి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సకాలంలో పూర్తి చెయ్యాలని సూచించారు. ఆమెతోపాటు విజయనగరం మాజీ ఎంపీ, చీపురుపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, న్యాయవాది ఆర్ నాగభూషణరావు, ఎస్సై ఎల్ దామోదర రావు, పట్టణ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

### వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**బొబ్బిలి, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** బొబ్బిలి విద్యుత్ శాఖ (ఎపిఇపిడిసిఎల్) వారు శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీ లో పాల్గొన్న విద్యార్థులు కు బహుమతులు అందజేశారు. ఈ మేరకు పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి ఎన్.యామిని ద్వితీయ స్థానం సాధించి ఈ రోజు విజయనగరం గౌరవ కలెక్టర్ గారి ద్వారా అవార్డు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.జగదీష్ కుమార్,మరియు ఉపాద్యాయులు అభినందించారు.

### ఘనంగా అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం : బ్రహ్మ కుమారీస్



**బొబ్బిలి, డిసెంబర్ 20 : మేజర్ న్యూస్ :** డిసెంబర్ 21 అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా శనివారం గొల్లపల్లి మున్సిపల్ హైస్కూల్లో బ్రహ్మ కుమారీస్ సంస్థ వారు అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆధ్యాత్మిక మార్గంలో గత 32 సంవత్సరాల అనుభవం వున్న బ్రహ్మ కుమారీష్ రాజేశ్వరి అక్కయ్య స్టూడెంట్స్ కు మెడిటేషన్ య్నొక్క ప్రాముఖ్యతను వివరిస్థు నేడు ప్రపంచ వ్యాప్తంగా మానవుల్లో పెరుగుతున్న వత్తిడి, ఆందోళన ను దూరంచేసుకోవ డానికి ఈ మెడిటేషన్ ఎంతో వుపయోగపడుతుంది అని తెలియజేసారు. గౌరవనీయులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాస్ మరియు టీచర్స్ 450 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా బ్రహ్మకుమారీస్ హెచ్ ఎం కి సత్కారం చేశారు. ఈ సందరరేగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ రోజుల్లో పిల్లలకు పెద్దలకు ఈ ధ్యానం ఎంతో అవసరం, ప్రతిఒక్కరూ రోజూ ఆచరిస్తే ప్రశాంతత పొందగలరు అని తెలిపారు. తరువాత టీచర్స్ అందరికీ బ్రహ్మకుమారీస్ సభ్యులు రానున్న ఆంగ్ల నూతన సంవత్సరంను పురస్కరించుకొని క్యాలెండర్స్ బహూకరించారు. స్టూడెంట్స్ అందరికీ బిస్కట్ పాకెట్స్ న్యూ ఇయర్ గ్రీటింగ్స్ బహుకరించటం జరిగింది.

### వాలీబాల్ పోటీల్లో సత్తా చాటిన అలేఖ్య



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 20 (మేజర్ న్యూస్) :** రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన స్థానిక కే.ఎల్. పురంలో గల శ్రీ లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని దంతులూరి అలేఖ్యను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. పద్మజ పి.ఇ.టి లు అభినందించారు . ఇటీవల నెల్లూరు లో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ – 14 వాలీబాల్ పోటీల్లో అలేఖ్య అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని చెప్పారు.

### ఇంటి వద్దకే ఆర్టీసీ కార్గో సేవలు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ ప్రచార మాసోత్సవాలను జిల్లా ప్రజా రవాణా అధికారి వరలక్ష్మి శనివారం లాంఛనంగా ప్రారంభించారు. దానికి సంబంధించిన కరపత్రాలను విజయనగరం పార్శిల్ కార్యాలయం వద్ద విడుదల చేశారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ పార్సెల్ సర్వీస్ సేవలను మరింత విస్తృతం చేస్తున్నామని చెప్పారు. వినియోగదారులు ఏపీఎస్ఆర్టీసీ కొరియర్ సర్వీస్ ను వినియోగించుకోవాలని కోరారు. శనివారం నుంచి జనవరి 19వ తేదీ వరకు ఈ మాసోత్సవాలు జరుగుతాయన్నారు. కార్యక్రమంలో విజయనగరం డిపో మేనేజర్ జె. శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ మేనేజర్ సుమిత్ర,ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పార్వతీపురం నియోజకవర్గంలో

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి



**పార్వతీపురం, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** పార్వతిపురం నియోజకవర్గంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తీల్లా గౌరీ శంకర్ రావు ఆధ్వర్యంలో సంఘం వలస గ్రామంలో జిల్లా ఇంచార్జి బత్తానమోహన్ ఆదేశాలు మేరకు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశామన్నారు.స్థానిక నాయకులను కలవడం జరిగింది గ్రామంలో అంగన్వాడి ప్రతినిధులను కలసి ప్రభుత్వము బాలలకు ఇస్తున్న సదుపాయాల గురించి అడిగి తెలుసు కున్నారు అలాగే సంఘము వలస రోడ్డు గోతులమయంతో ఉండడం ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు రాకపోకలకు అంతరాయం గా ఉన్న రోడ్లను మరమ్మతులు చేయవలసిందిగా రోడ్డు పరిస్థితి అధికారుల ద ృష్టికి తీసుకుని వెళ్తామని చెప్పడం జరిగిందిచెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్వతిపురం నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తిన మోహన్, పార్వతీపురం మన్యం జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు చొక్కాపు వెంకటరమణ, పట్ల సింగు రవికుమార్, నియోజకవర్గం ఓబీసీ అధ్యక్షులు సిరసపల్లి శ్రీనివాసరావు, రాయల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియోకు ఏర్పాట్లు పూర్తి

### వైద్యాధికారి డాక్టర్ తిరుమల ప్రసాద్, డాక్టర్ కార్తీక్ లు వెల్లడి



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలి యో కార్యక్రమానికి ఏర్పాట్లు పూర్తి చేశామని గరుగు బిల్లి, రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఎన్ ఎంకె తిరుమలప్రసాద్, డాక్టర్ కె కార్తీక్ లు వెల్లడించారు.ఈమేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు మరియు అధికారుల సహకారంతో పల్స్ పోలియో కార్యక్రమమును విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపడుతున్నామన్నారు. అయిదు సంవత్స రాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో కార్యక్రమంలో పోలి యో చుక్కలను వైద్య సిబ్బంది వేయడం జరుగుతుందన్నా రు. ఈమేరకు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసేందుకు ఆయా గ్రామాల్లో పల్స్ పోలి యో కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి టీములను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని ఆయా గ్రామాలలో లక్ష్యానికి మించి పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయడము జరుగుతుంద న్నారు.ఆయా శాఖల అధికారుల సమన్వయంతో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేసేందుకు అవసరమైన కార్యాచరణ చేస్తు న్నామన్నారు. లక్ష్యానికి మించి పల్స్ పోలియో చుక్కలను వేయాలని గ్రామస్థాయి వైద్య సిబ్బందికి తెలియ జేయడం జరిగిందని వైద్యాధికారులు డాక్టర్ ఎన్ఎం.కె తిరుమలప్రసాద్, డాక్టర్ కార్తీక్లు తెలిపారు.

# నేడు రావుపల్లి జడ్పీ హైస్కూల్లో భోజనశాల ప్రారంభం

### - ప్రారంభించనున్న డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ - తన తల్లిదండ్రులు జ్ఞాపకార్థం నిర్మాణం చేపట్టిన డా. సూర్యప్రకాష్





**గరుగుబిల్లి,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రముఖ కార్డియాలజిస్ట్గా ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచిన డాక్టర్ సూర్యప్రకాష్ వైద్య వ ృత్తిలో క్షణము తీరిక లేకపోయినప్పటికీ స్వగ్రామ మైన రావుపల్లిలో ఏదో ఒక కార్య క్రమం చేయాలన్న తపనతో ఉంటా రు డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్.పార్వ తీపురం మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ సూర్యప్రకాష్ కేవలం వైద్య వృత్తికే పరిమితం కాకుండా గ్రామంలో సామాజిక మరియు సేవా కార్యక్రమాలను చేపడుతూ ప్రజల మన్ననలను పొందుతున్నారు. డాక్టర్ గుల్ల సూర్యప్రకాష్ చేస్తున్న సామాజిక మరియు సేవా కార్య క్రమాలలో భాగంగా గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భోజనం చేసేందుకు వీలుగా పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకంకు సంబంధించి తన తల్లిదండ్రులు గుల్ల లక్ష్మంనాయుడు,రాములమ్మ దంపతుల జ్ఞాపకార్థం అధునాతన భోజనశాలను నిర్మాణం చేపట్టారు. భోజనశాల నిర్మాణం పనులు బాధ్య తలను గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) కు అప్పగించారు.ప్రస్తుతం భోజన శాల నిర్మాణం పనులు పూర్తికావ డంతో ఆదివారం భోజనశాల నిర్మాణ దాత అయినటువంటి డాక్టర్ సూర్యప్రకాష్ ప్రారంభించడం జరుగు తుందని సర్పంచ్ బొంతాడ మహేష్ తెలిపారు.భోజనశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం : ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్



**గరుగుబిల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈమేరకు ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల పరిధిలోని రావి వలస ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ (సుమన్) అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు కురుపాం శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆదేశాల మేరకు మండల పరిధిలోని రావి వలస గ్రామంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామంలోని ఆయా వీధులలో పరిసరాలు పరిశుభ్రం చేయడంతో పాటు మానవహారం కార్యక్రమంను నిర్వహించారు.

అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిటిసి సభ్యులు కోట భరత్ కుమార్ మాట్లాడుతూ స్వఛ్ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ బొచ్చ అప్పడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకుగాను పూర్తి స్థాయిలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టాలని పేరొన్నారు. ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణంను కాపాడుకోవాలని ప్లాస్టిక్ వస్తువులు, పాలథిన్ కవర్లు,బ్యాగులు వాడకం వలన కలిగే అనర్థాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు, నీటి సంఘం అధ్యక్షులు గంట సీతమునాయుడు, పాల కేంద్రం అధ్యక్షులు గుంట్రెడ్డి సత్యనా రాయణ, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జి గొర్లి కిషోర్ కుమార్, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# "ముస్తాబు"కు సర్పంచ్ సింహాచలమ్మ సహకారం



**గరుగుబిల్లి,డిసెంబర్ 20, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలు మరియు అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతున్న విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రత లక్ష్యముగా పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎం ప్రభాకర్ రెడ్డి చేసిన వినూత్న ఆలోచనతో ప్రవేశపెట్టిన ముస్తాబు కార్యక్రమముకు మండల పరిధిలోని తోటపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ మరియు పార్వతిపురం మన్యం జిల్లా బిసి సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణలు తమ వంతు సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా తోటపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు మండల పరిషత్తు ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు ఇదే పంచాయతీ పరిధిలోని నందివానివలస గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక ఉన్నత పాఠశాలకు ముస్తాబు కార్యక్రమానికి అవసరమైన సామాగ్రిని అందజేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ శాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రస్తుతం నిర్వహిస్తున్న"ముస్తాబు" కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం ఆత్మవిశ్వాసం మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. పార్వతిపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు వస్తున్న పిల్లలకు భోజనం చేసే ముందు చేతులు కడుక్కునేందుకు అవసరమైన సామాగ్రిని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందరరేగా గ్రామ పంచాయతీ సర్పంచ్ ఆవాల సింహాచలమ్మ తోపాటు పార్వతిపురం మన్యం జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆవాల రామకృష్ణ, ఆవాల కన్నయ్యలు తెలియజేశారు.

# బక్కుపేట పాఠశాలలో ముస్తాబు కార్యక్రమం



**సీతానగరం డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** మండలంలోని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు బక్కుపేట ప్రాథమిక పాఠశాలలో శనివారం ముస్తాబు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కె క ృష?దాస్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశాల మేరకు ముస్తాబు కార్యక్రమం జరుగుతుందన్నారు విద్యార్థులు ఎంతో ఆసక్తిగా శుభ్రం చేసుకుని పాఠశాలకు కొత్త దుస్తులు వేసుకొని పాఠశాలను అలంకరిస్తే అందంగా ఉంటుందన్నారు అంతేకాదు విద్యార్థుల్లో శుభ్రత పాటించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. శుభ్రత పరిశుభ్రత ఉంటే విషయాలలో అవగాహన కలుగుతుందన్నారు విద్యార్థులు విద్య తోపాటు ఆరోగ్యం ఉండడం ఎంత అవసరమని వారు అన్నారు ముస్తాబు కార్యక్రమాన్ని ప్రభుత్వమే కార్యక్రమానికి జీవో ఇచ్చిందని దీనివల్ల విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరీశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ సంస్థకు ప్రాథమిక చికిత్స క్విట్లు అందించిన దూబ




పాలకొండ, మేజర్ న్యూస్: పాలకొండ ఆర్టీసీ డిపో పరిధిలో సుమారు 100 బస్సులకు స్థానిక శ్రీ విజయ సూపర్సెష్పాల్టి ఆసుపత్రి యాజమాన్యం ప్రాథమిక ఆరోగ్య క్విట్లును అందించారు. శనివారం స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్లో విజయ ఆసుపత్రి ఎండీ దంపతులు దూబ పద్మావతి,దుబ రాంబాబులు ఆర్టీసీ అధికారులకు క్విట్లు అందించారు. ఈ సందరరేగా ఎండీ పద్మావతి మాట్లాడుతూ బస్సుల్లో ప్రయాణం చేస్తున్న సమయంలో అత్యవసర సమయంలో చికిత్స కోసం బస్సుల్లో ప్రాథమిక చికిత్సలను పంపిణీ చేశామన్నారు. త్వరలోనే మరిన్ని డిపోలకు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మేనేజర్ దూబ ధర్మారావు, సిబ్బంది బొమ్మాళి రవి కుమార్ పాల్గొన్నారు.

## సృజనాత్మకంగా ఆలోచించండి : జిల్లా కలెక్టర్ రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, డిసెంబరు 20 మేజర్ న్యూస్ :** విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించి వినూత్న ఆవిష్కరణలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ, డ్రాయింగ్ పోటీల విజేతలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో శనివారం బహుమతి ప్రదానం జరిగింది. విజేతలకు ప్రశంసా పత్రం, జ్ఞాపికలను ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంధనాన్ని పొదుపు చేసేందుకు కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరారు. ఇంధన వనరుల లభ్యత పరిమితమని, భవిష్యత్తు తరాల కోసం ఇంధనాన్ని పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేదా సూర్యరశ్మి లాంటి సంప్రదాయేతర ఇంధన వినియోగాన్ని పెంచాలని సూచించారు.

ఇంధనం అన్నది ప్రజలందరి ఉమ్మడి ఆస్తి అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. అపరిమితంగా వాడితే భవిష్యత్ తరాలు నష్టపోతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈఓ యు.మాణిక్యంనాయుడు, ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, ఈఈలు, డిఈలు, ఇతర అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ధనుర్మాసం కార్యక్రమంలో పాల్గొన్న బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** బొబ్బిలి పూలభాగ్ లక్ష్మీ నారాయణ నగర్ లో గల శ్రీ వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం 5వ రోజు శనివారం సందర్భంగా స్వామి వారికి బేడా సేవ విశేష పూజ కార్యక్రమాలు వైభవంగా జరిగినవి. ఈ పూజ కార్యక్రమం లో బొబ్బిలి ఆర్డీవో రామ్మోహన్ రావు పాల్గొన్నారు. వారిచే ధర్మకర్త గెంబలి శ్రీనివాసరావు స్వామి వారి దర్శనం చేయించారు. ఈ సందర్భంగా ఆర్డీవో రామ్మోహనరావు గారు మాట్లాడుతూ ధనుర్మాస పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నికల అధికారి గౌరి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## బూసాల శ్రీనుకు అభినందనలు



**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 20: మేజర్ న్యూస్ :** ఎపి ఎన్జీవోల సంఘం పట్టణ సహాయ కార్యదర్శిగా డియు సేవా అసోసియేషన్ అధ్యక్షుడు బూసాల శ్రీను ఎన్నికయ్యారు. శ్రీనును ఎపి ఎన్జీవోల సంఘ నాయకులు అభినందించారు. వార్డు సచివాలయాల కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడంలో శ్రీను అంకితభావంతో పనిచేయాలని డియు సేవా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా డియు సేవా అసోసియేషన్ తరపున శ్రీనుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

## వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు గోరపల్లి రవికి ఘన నివాళులు

### – మాజీ మంత్రి బొత్స , జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



**కొత్తవలస డిసెంబర్ 20. మేజర్ న్యూస్ :** మండల వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు గోరపల్లి రవి గత కొన్ని రోజుల క్రితం తన స్వగ్రామమైన కొత్తవలసలో తన నివాసంలో మృతి చెందిన సంగతి విధితమే అయితే డిసెంబరు 24 శనివారం పెద్దకర్మ సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించేందుకు మాజి మంత్రివర్యులు, ,విశాఖపట్నం స్థానికసంస్థల ఎమ్మెల్సీ, శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యన్నారాయణ , జడ్పీ చైర్మన్ చిన్న శ్రీను , శృంగవరపుకోట మాజీ శాసనసభ్యులు కడుబండి శ్రీనివాసరావు. ఎమ్మెల్సీ ఇందుకురి రఘురాజులు కలిసి కొత్తవలస గ్రామంలో ఉన్న రవి నివాసానికి చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కీర్తిశేషులు గొరపల్లి రవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహశీలి. ప్రతి ఒక్కరితో సరదాగా ఉండే వాడిని మండలంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తిని అలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం ఎంతో బాధాకరమని అన్నారు. అలాంటి వ్యక్తిని తలుచుకుంటూ ఒక నిమిషం మౌనం పాటించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరపల్లి శివ. పలువురు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ అవార్డులు ప్రకటించినట్లు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆత్మకూరి సతీష్



**విజయనగరం టౌన్ ,డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వార్షిక సమావేశం (ఐకాన్)లో విజయనగరం జిల్లా క్లబ్‌కు 32 అవార్డులు వచ్చినట్లు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు ఆత్మకూరి సతీష్ తెలిపారు. క్లబ్స్ ద్వారా సమాజ సేవా కార్యక్రమంలు పర్యావరణ పరిరక్షణ అవగాహన సదస్సులు, విద్య, వైద్యం, వివాహం మొదలగు కార్యక్రమంలు చేయుటలో శ్రద్ధ చూపిన క్లబ్స్‌కు అవార్డులు ప్రకటించినట్లు సతీష్ చెప్పారు. శనివారం హైదరాబాద్ లో జరిగిన వార్షిక సమావేశంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ జిల్లా క్లబ్‌కు అవార్డులు అందజేశారు. అవార్డులు విభాగంలో క్లబ్ బెస్ట్ ప్రెసిడెంట్‌గా విజ్జపు విజయ్ కుమార్, బెస్ట్ రీజియన్ చైర్మన్లు ఏ.వి.కృష్ణారావు, డిమ్స్ రాజు, రీజియన్ సెక్రటరీ రత్నారావు, జోన్ చైర్మన్ మాటూరు శ్రీనివాసరావు తదితరులకు అవార్డులు లభించినట్లు తెలిపారు.

## నేడు జగన్ జన్మదిన వేడుకలు : వైసీపీ



**చీపురుపల్లి డిసెంబర్ 20 మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు గరివిడి వైసీపీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహిస్తున్నామని, వేడుకలకు పార్టీ శ్రేణులు హాజరు కావాలని వైసీపీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానికంగా శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా వైస్సార్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు మీసాల వరహాల నాయుడు, నియోజకవర్గం యూత్ అధ్యక్షులు బెల్లాన వంశీకృష్ణ, పేరిపి సర్పంచ్ కోరాడ పృథ్వి రాజ్ మాట్లాడుతూ జగన్ జన్మదిన వేడుకలకు చీపురుపల్లి నియోజకవర్గం వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం 10 గంటలకు అభిమానుల మధ్య కేక్ కటింగ్, వైస్సార్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించబడుతుందని, రక్తదాతలు ముందుకు వచ్చి పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శాసనమండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ పాల్గొంటారన్నారు. కావున నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## అభినందన జల్లులు.. "వర్షిత"పై ప్రశంసలు




**భోగాపురం, డిసెంబర్ 21: మేజర్ న్యూస్ :** ఇటీవల అమరావతిలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవ వేడుకలో భోగాపురం మోడల్ స్కూల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని గరి హర్షిత మాక్ అసెంబ్లీలో తనదైన శైలిలో మంచి పదజాలంతో అందరి ప్రశంసలు పొందుకుంది. సమావేశం ముగింపు ప్రతిజ్ఞలో ఒకవైపు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు, మరోవైపు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిన్నారిని అభినందించారు. ఈ సందర్భంగా భోగాపురం మోడల్ స్కూల్ కు విచ్చేసిన ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు ఆ చిన్నారిని ప్రశంసిస్తూ దుస్సాలువాతో సత్కరించి, నగదును ఇచ్చి అభినందించారు. భవిష్యత్తులో ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఇప్పటికే ఇదే పాఠశాల నుంచి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జపాన్ కు వెళ్లడం, మరింత మంది విద్యార్థులు ఉన్నత చదువుల్లో స్థిరపడడం వంటివి ప్రిన్సిపల్ పార్వతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు రమణమూర్తి, చంద్రమౌళి, నాయకులు కర్రోతు సత్యనారాయణ, కొమ్మూరు శుభోషణరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ర్యాలీ నిర్వహణ



**బాడంగి, డిసెంబరు 20 (మేజర్ న్యూస్) :** స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం బాడంగి మెయిన్ రోడ్ పై ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎంపీడీవో (ఇంచార్జి) శ్రీమతి శ్రీలత ఆధ్వర్యంలో చేపట్టారు. గ్రామాల్లో పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత తోకల వరదరాజ సంచికి

### - ఘనంగా పూలమాలలతో సత్కారం



**పాడేరు, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ తోకల వరదరాజ సంచి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అభివృద్ధి కోసం తాను అందిస్తున్న సేవలను ఔరంగాబాద్ (చంచల్ నగర్) కోసల యూనివర్సిటీ థ మెక్సికో యూ.ఎస్.ఏ వారు గుర్తించి తనకు జనవరి 14న బాబాసాహెబ్ ఇంటర్నేషనల్ అవార్డు అందిస్తూ తనకు మెమొట్టుతో పాటు మెడల్స్, సర్టిఫికెట్ అందించడం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకై తాను ఎస్సీ, ఎస్టీ, బీసీ వెనుకబడిన విద్యార్థుల అభివృద్ధికి మరింతగా తాను కృషి చేయడమే కాక అటువంటి వారికి దత్తతగా తీసుకోవడమే కాక వారికి నా శాయసక్తులు వారి అభివృద్ధికి మరింతగా సోషల్ సర్వీసులు మరింతగా అందిస్తానని ఆయన తెలపడం జరిగింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల మేరకు తానందస్తున్న సేవలను గుర్తించి తనకు బాబా సాహెబ్ ఇంటర్నేషనల్ అవార్డు పొందినందుకు గర్విస్తూ అల్లూరి సీతారామరాజు జిల్లా వంజంగి పంచాయతీ దొడ్డిపల్లి, బక్కల పనుకో, చుట్టుపక్కల గ్రామ ప్రజలు ఆహ్వానం పలుకుతూ శనివారం మధ్యాహ్నం దొడ్డుపల్లి గ్రామం లో ఉన్న ఆశ్రమంలో తనకు ప్రత్యేకంగా గిరిజన సంప్రదాయంగా అడ్డాకుల గిడుగుతో తన శిరస్సుకు టోపిని ధరించి, పూల దండలు వేసి, సాల్వను తప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసీల కుల రక్షణ సమితి జిల్లా కార్యదర్శి మోస్యా నానమ్మ, జిల్లా ప్రతినిధి రూడి రవణమ్మ మార్ల మనీ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ సొనై గంగరాజు పలువురు పాల్గొన్నారు.

# 146 మందికి నేత్ర వైద్య పరీక్షలు



**అరకులోయ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** అరకులోయ ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శనివారం ఏర్పాటుచేసిన ఉచిత నేత్ర వైద్య శిబిరంలో 146 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. విశాఖ మహా నగరం శంకర్ ఫౌండేషన్ సహకారంతో స్థానిక తేజ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్,ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన ప్రత్యేక శిబిరంలో గత కొంత కాలం నుంచి కంటి రోగాలతో బాధపడుతున్న గిరిజన,గిరిజనేతరులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.నేత్ర శిబిరానికి హాజరైన146 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం వీరిలో12 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించారు.మరో 16 మందికి కళ్ళద్దాలు అవసరమని నేత్ర వైద్య నిపుణులు నిర్ధారించారు.ప్రత్యేక కంటి వైద్య శిబిరం నిర్వహణపై ముందుగా ప్రచార ఆర్భాటాలు చేయనప్పటికీ స్థానికులు, వివిధ ప్రాంతాల నుంచి కంటి రోగులు శిబిరానికి హాజరై పరీక్షలు చేయించుకున్నారు. కంటి రోగులకు వైద్య నిపుణులు శుభ శ్రీ పండా, చంద్రశేఖర్ మెండుదల, వైద్య సిబ్బంది,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు పొద్దు. బాలదేవ్,కిండంగి.రామారావు, తేజ మెడికల్స్ అండ్ జనరల్ స్టోర్స్ యజమాని జి. నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత నింపుతున్న మేలుకొలుపు



**నరసన్నపేట, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం అడవి నారాయణవలస గ్రామానికి చెందిన శ్రీ ఆంజనేయ భజన బృందం ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు నరసన్నపేట పట్టణంలోని వీధులలో ఉదయం 5 గంటల నుండి ఆధ్యాత్మికత ఉట్టిపడేటట్టు మేలుకొలువు భజన కార్యక్రమం ప్రతియాట ఆనవాయితీగా నిర్వహిస్తున్నారు. శనివారం ధనుర్మాస మేలుకొలుపు నరసన్నపేట లో పెద్దపేట వీధి రాజు టెక్స్ శ్రీనివాస రాజు గృహం వద్ద అఖండ జ్యోతి వెలిగించి తెలగ వీధి శ్రీనివాస్ నగర్ లలో అడివి నారాయణ వలస శ్రీ అభయాంజనేయ మేలు కొలు పుల భజన బృందం తో నామ సంకీర్తన చేయడం జరిగిందని భజన బృందం నిర్వాహకులు శిమ్మ లక్ష్మణరావు తెలియజేశారు. ఈ భజన కార్యక్రమంలో చిన్నపిల్లల సహితం పాల్గొనడం పలువురుని ఆకర్షిస్తుంది. ఉదయాన్నే చలిని ఎదిరిస్తూ సనాతన సాంప్రదాయ పద్ధతిని అవలంబిస్తూ హిందూ ధర్మ పరిరక్షణ దేహంగా నిర్వహిస్తున్న ఈ మేలుకొలుపు పట్టణంలో ఆధ్యాత్మిక ప్రభావాన్ని నింపుతుంది. భజన బృంద సభ్యులకు భక్తులు అందించే కానుకలు ధనుర్మాస అనంతరము భారీ అన్నదాన కార్యక్రమాన్ని అడవి నారాయణ వలసలు నిర్వహిస్తారు.

# ఏడుమూళ్ల డ్యామ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి

### - రైతులకు మేలు చేసిన నియోజకవర్గ ఎమ్మెల్యే



**సుందరపు విజయ్ కుమార్**

**అచ్చుతాపురం, డీసంబర్ 20, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం కొత్తూరు వద్ద ఏడుమూళ్ల ఆనకట్ట సమీపాన మేజర్ శారదా నది వదరగట్టు కుంగిపోయి విరిగినందున వరదలు వచ్చినప్పుడల్లా ఎన్నో వేల ఎకరాల పంటలకు నష్టం వాటిల్లుతున్న పరిస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి,ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారికి,ఇరిగేషన్ శాఖా మంత్రి శ్రీ నిమ్మల రామానాయుడు గార్లకు వివరించిన ఫలితంగా రూ.196 లక్షలు రూపాయల నిధులను మంజూరు చేశారు. శనివారం సంబందిత అధికారులకు వెంటనే పనులు మొదలుపెట్టి నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గారికి రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఉపాధి హామీ చట్టం రద్దుకు కేంద్రం కుట్ర!

### - ఆదివాసీ గిరిజన సంఘం నేత బాలదేవ్



**అరకులోయ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రెండు దశాబ్దాల క్రితం అమలులోకి వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేసేందుకే కేంద్రం ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ ఆరోపించారు.కొత్త బిల్లు తీసుకు వస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ పథకం చట్టం రద్దు చేసినట్టయితే ఈ పథకం పై ఆధారపడి జీవిస్తున్న ఆదివాసులకు,గ్రామీణ ఉపాధి కూలీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆయన వాపోయారు.ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కిల్లో. జగన్నాథం ఆధ్వర్యంలో అరకులోయ మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న పెదలబుడు మేజరు పంచాయతీకి చెందిన శరభగుడ గ్రామంలో గిరిజనులు శనివారం నిరసన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ పథకంను ఎత్తివేయడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆదివాసీ కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2005వ సంవత్సరంలో అమలలోకి తీసుకువచ్చిన ఉపాధి హామీ చట్టం సవరణ బిల్లు చట్టమైతే ఉపాధి హామీ పథకం లేకుండా పోతుందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని 'హామీ'అనే పదాన్ని తొలగించడం ద్వారా ఈ చట్టం నిర్వీర్యం అవుతుందని ఆయన చెప్పారు.కొత్త చట్టం ద్వారా ఎటువంటి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిస్తారని,పనిదినాలు 125 రోజులకు పెంచుతున్నట్లు చెప్పి,60 రోజులు పని నిషేధం విధించారని,ఉపాధి హామీ పనులు ఫిబ్రవరి 20 నుంచి జూన్ 20 వరకు 75 శాతానికి పైగా పనులు జరుగుతాయని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని,ఈ నెలల్లో వ్యవసాయ పనులు పెద్దగా వుండవని అటువంటప్పుడు 60 రోజుల పని కుందింపు ఎందుకని?ఆయన ప్రశ్నించారు.రైతుల పంటలకు గిట్టుబాటు ధర,పంట పెట్టుబడి కల్పించడంలో విఫలమైన మోడీ ప్రభుత్వం రైతుల సమస్యలకు ఉపాధి పనులను కారణంగా చూపించేందుకు ప్రయత్నిస్తుందని ఆయన విమర్శించారు.ఆదివాసీ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనితో కాఫీ తోటల అభివృద్ధికి,పీఎం జన్మన్ హౌసింగ్ పథకం నిర్మాణానికి పనిదినాలు కల్పిస్తున్నారని, పోడుభూమి పట్టా ఉన్నవారికి 150 రోజులు పని కల్పిస్తున్నారని, ఉపాధి హామీ చట్టం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 శాతం, రాష్ట్ర ప్రభుత్వాలు 10 శాతం నిధులు ఇస్తున్నాయని,కొత్త బిల్లు ప్రకారం 40 శాతం వాటా రాష్ట్రాలు ఇవ్వాలని పేర్కొనడం దారుణమన్నారు. పనులను నాలుగు రకాలుగా విభజించి యంత్రాలు, కాంట్రాక్టర్లకు ఉపాధి హామీగా మార్చనున్నారని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వేతనాల కంటే రాష్ట్రాల్లో ఎక్కువ వేతనాలుంటే,అవే కనీస వేతనాలుగా ఉండాలని గత బిల్లులో పేర్కొన్నారని, అయితే ఇప్పుడు కొత్త బిల్లులో వాటిని రద్దు చేస్తున్నారని,ద్రవ్యోల్బణం ఆధారంగా వేతనాలు పెరగాలనే నిబంధన కూడా తొలగించినట్టు ఆయన తెలిపారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఉపాధి హామీ కార్మికులు,ఆదివాసీలు పోరాటాలను ఉధృతం చేస్తామని పొద్దు.బాలదేవ్ హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల నాయకులు టి. హరి,సహదేవ్,ప్రసాద్,గోపి, రాము,పరశురాం,నీలాంబర్, దొన్ను,మహేష్,మోహన్,చంప, కొండమ్మ,కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయిలో తృతీయ స్థానం సాధించిన కేజీబీవీ విద్యార్థిని

**దేవరాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలోని బేతపూడి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో తొమ్మిదో తరగతి చదువుతున్న కె. దివ్య అనకాపల్లిలో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి కెరీర్ ఎగ్జిబిషన్ పోటీల్లో తృతీయ స్థానం సాధించింది. చదువుతోపాటు వృత్తివిద్య అంశాల్లో శిక్షణ పొందుతున్న విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో యోగ, బ్యూటీ అండ్ వెల్నెస్ కోర్సుల్లో ఉన్న ఉపాధి అవకాశాలపై ఆమె చేసిన ప్రసంగం, మోడల్ ప్రజెంటేషన్ న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనకు గుర్తింపుగా జిల్లా స్థాయిలో ఆమెకు మూడో స్థానం లభించింది. ఈ సందర్భంగా పాఠశాల ఎస్ఓ సిహెచ్ భువనమాదిరి విద్యార్థినిని అభినందించగా, వొకేషనల్ ఉపాధ్యాయులు లకే సునీత, సుశీల పాల్గొని అభినందనలు తెలిపారు.



## బి.కింతాడలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**దేవరాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలోని బోయిలకింతాడ గ్రామంలో గ్రామ సర్పంచ్ బూరె బాబురావు అధ్యక్షతన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణఆంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అన్ని విధులను శుభ్రం చేసి గ్రామాన్ని పరిశుభ్రతగా ఉంచాలని, అందుకు ప్రజలు అందరూ సహకారం అందించాలిని కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద డిప్యూటీ తహసీల్దార్ కె. అప్పారావు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వీఆర్వో,వీఆర్ఏ, కార్యాలయ సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కిల్లో అర్జున్ ,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు అన్నం వెంకటరావు ,గ్రామ పెద్దలు దాసరి శ్రీను , బొబ్బిలి రాము , కోమార బాబురావు , కడిమి నాగేశ్వరావు , దాసరి వెంకునాయుడు , బొబ్బిలి నర్సింహామూర్తి , ద్వారపూడి చిన్న, పెంటకోట నాయుడు, గోరపల్లి రామారావు ,గ్రామ సచివాలయం సిబ్బంది, ఆరోగ్య శాఖ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవితం స్వచ్ఛభారత్ బాగం కావాలి

**- సర్పంచ్ భానోజీ నాయుడు - పల్లెలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత - ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకట బానోజీనాయుడు**



**రణస్థలం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం పంచాయతీలో స్వచభారతను ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలనే అని ఆనాడు గాంధీజీ నినాదం నిజం చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని అన్నారు. చెత్త సేకరణ కొరకు కొత్త సైకిల్ రిక్షను ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మురళీమోహన్ , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ, వార్డు మెంబర్లు చిన్నారావు, యువత, పంచాయతీ కార్మికులు పాల్గన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి..

**వన్ టౌన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** విశాఖ కింగ్ జార్జ్ ఆస్పత్రిలో గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ ఈనెల 18 తేదీ ని మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.దీనితో హాస్పిటల్ సిబ్బంది వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు.దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రాంభించారు.మృతుడు వివరాలు కోసం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు.మృతుడు ను ఎవరైనా గుర్తిస్తే వన్ టౌన్ సిఐ నెంబర్ 9440796019 లేదా వన్ టౌన్ స్టేషన్ కైన తెలియజేయాలని కోరారు.ప్రస్తుతం మృతదేహం కేజీహెచ్ మార్చురీ లో పోలీసులు భద్రపరిచారు.



## సిఐటియు మహాసభలు జయప్రదం చేయండి




**దేవరాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** విశాఖలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలు జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ బి.టి దొర కోరారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో శనివారం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దొర మాట్లాడుతూ కార్మికుల లేబర్ కోడ్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కనీస వేతనం 26,000 ఇవ్వాలని. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. బిల్డింగ్ సంక్షేమ బోర్డు పునరుద్ధన చేయాలని. హమాలి, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని. విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలోని కొనసాగాలని.ఓ పి ఎస్ అమలు చేయాలని. నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని. స్మార్ట్ మీటర్ బిగింపు వెంటనే ఆపాలని. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు మేరకు రోజు కూలి 700 రూపాయలు అమలు చేయాలని, రైతుల పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి, ఆశ వర్కర్స్, ఐకెపి, పి ఏ సి ఎస్, ముఠా కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర రంగాల కార్మికులందరూ విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను కుటుంబాలతో సహా వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు వరలక్ష్మి, పద్మ, జ్యోతి, గంగాధర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎం. అలమండలో ఎమ్మెల్యే బండారు పర్యటన



**దేవరాపల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్:** మండలంలోని ఎం. అలమండ గ్రామంలో ఆదివారం చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక శాసన సభ్యులు బండారు సత్యనారాయణమూర్తి పాల్గొంటారని మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ తెలిపారు. స్థానిక విలేకరులతో శనివారం ఆయన మాట్లాడారు. ఉదయం 10:00 గంటలకు, ఆర్ అండ్ బి రోడ్డు శంకుస్థాపన,10:30 గంటలకు ఆర్ బ్ల్యూ ఎస్ స్కీం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 11:00 అదే గ్రామంలో కీర్తిశేషులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి శ్రేణులు పాల్గొని జయప్రదం చేయాలని వెంకటరమణ కోరారు.

## బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి విద్యాదరి పాఠశాలలో శనివారం నిర్వహించారు. ఎల్సిపిఓ రమాదేవి మాట్లాడుతూ పిల్లలకు చైల్డ్ మ్యారేజెస్ కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించి పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి మూడవ అడిషనల్ సివిల్ జడ్జి నిఖిత సెంజర్, స్కూల్ చైర్మన్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డీఎంసీ మేరీ సువార్త, ఎల్ సిపిఓ కర్రి రమాదేవి, ఓయస్సి స్టాఫ్, పిల్లలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ రామ్



**అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జిల్లా పశువైద్యాధికారుల సంఘం అధ్యక్షులుగా డాక్టర్ బగాది రామ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పశు వైద్యాధికారుల కార్యాలయంలో డిఏహెచ్ఓ డాక్టర్ రామ్మోహనరావు, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైందని అన్నారు. ప్రస్తుతం ఆయన రాజాం పశువైద్యాధికారిగా పనిచేస్తున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా వాడచీపురపల్లి పశు వైద్యాధికారి సురేష్ కుమార్, నర్సింగబిల్లి పశువైద్యాధికారి డాక్టర్ అల్ఫోన్సా జార్జ్ ట్రెజరర్గా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లాలోని పశు వైద్యాధికారులు హాజరయ్యారు.

## లీ హెల్త్ డొమైన్,లీ ఫార్మా అధ్వర్యంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**- ప్రతి వ్యక్తి నాణ్యమైన ఆహారం తీసుకోవాలి**

**- ఆరోగ్యమైన జీవన శైలిపై దృష్టి పెట్టాలి**

**- ఎముకల పటిష్టంపై శ్రద్ధ తీసుకోవాలిలీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి**



**శ్రీకాకుళం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** లీ హెల్త్ డొమైన్, లీ ఫార్మా లిమిటెడ్, జేసీఐ ఇచ్ఛాపురం సహకారంతో శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురంలో సంయుక్తంగా మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో, ఆంత్రోపోమెట్రిక్ కొలతలు, చేతి పట్టు బలం, శరీర కూర్పు, ఎముకల ఖనిజ సాంద్రత, డాక్టర్ కన్సల్టేషన్ మరియు పోషకాహార నిపుణుల కన్సల్టేషన్ వంటివి నిర్వహించారు. డాక్టర్లు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, ఆరోగ్యకరమైన జీవనశైలిని నిర్వహించడానికి వైద్య సలహాలు మరియు పోషకాహార మార్గదర్శకాలను అందించారు. ఈ సందర్భంగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు,ఎముకల గట్టిదనాన్నికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. ఈ కార్యక్రంలో క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని , జయలక్ష్మి, డాక్టర్ ఆర్థోపెదిక్ వెచా సంతోష్, పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత మరియు లీ ఫార్మా బృందం పాల్గొన్నారు.

# ఆళ్వార్ దాస్ హై స్కూల్లో క్రీడల ఉత్సవం...

**- ముఖ్య అతిథిగా పెందుర్తి సీఐ సతీష్ హాజరు**








**పెందుర్తి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పెందుర్తి అలవార్డాస్ హై స్కూల్లో నిర్వహించిన అన్యువల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ సతీష్ విద్యార్థులతో మమేకమై, క్రీడల ప్రాముఖ్యతను వివరించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యవంతమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అదేవిధంగా, విద్యార్థులు అడిగిన వివిధ ప్రశ్నలకు పెందుర్తి సీఐ సతీష్ స్పష్టమైన, స్నేహపూర్వకమైన సమాధానాలు ఇస్తూ వారిని ఉత్సాహపరిచారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి చదవాలని, మంచి విలువలు కలిగిన పౌరులుగా ఎదగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ప్రేరణనిచ్చిందని, పోలీస్ శాఖ విద్యార్థుల సంక్షేమం, సమాజాభివృద్ధికి ఎల్లప్పుడూ సహకరిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విద్యా ప్రమాణాలను మెరుగు పరచండి

**: ఎంఈఓ2 గెన్ను**



**దుంబ్రిగుడ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** చిన్నారుల్లో విద్యా ప్రమాణాల మెరుగు పరచాలని మండల విద్యాశాఖ అధికారి-2 గెన్ను అన్నారు. మండలంలోని కిల్లోగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించాలి ప్రతిఒక్క చిన్నారి బడిలో వచ్చే విధంగా చూడాలన్నారు. రికార్డుల నిర్వాహణతోపాటు పిల్లల హాజరు శాతాన్ని పెంచి విద్యాభివృద్ధిని పెంపొందించాలని చెప్పారు. సమయపాలన, చిన్నారుల్లో విద్యా ప్రగతియే లక్ష్యంగా పని చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

**- పాల్గొన్న రాష్ట్ర బిజెపి నాయకులు**



**అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం మనందరి హృదయాలను పులకరింపజేసే సందర్భంఅని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ అన్నారు. శనివారం సాయంత్రం అనకాపల్లిలో ఎంపీ సీఎం రమేష్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ తో కలిసి వాజ్‌పేయి విగ్రహం ఆవిష్కరించారు. అనంతరం మాధవ్ మాట్లాడుతూ ప్రజలందరూ చూసి చేతులెత్తి నమస్కరించే స్థాయికి ఎదిగిన మహానాయకుడు వాజ్‌పేయి. ఆయన అనకాపల్లికి వచ్చి పర్యటించి, అనేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 1998లో అనకాపల్లిలో జరిగిన భారీ బహిరంగ సభలో కూడా ఆయన పాల్గొన్నారు. అలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న అనకాపల్లిలో అటల్ జీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఎంతో శుభ పరిణామం అన్నారు. ఏ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూబురద నుంచి వికసించే కమలం" అనే భావన రాజకీయాల్లో ఉన్న కష్టాలను దాటి ఎదిగిన కార్యకర్తల విజయానికి ప్రతీకగా నిలుస్తుంది. ఈ కూడలికి "భారత రత్న" అనే పేరు పెట్టాలని సూచించారు. ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూవిగ్రహాలు ఎందుకు ఏర్పాటు చేస్తామంటేఅవి మనకు స్ఫూర్తిని, ప్రేరణను కలిగిస్తాయ ని రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. అటల్ జీ క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లారు. జీవితాంతం ప్రజల కోసం, దేశం కోసం నిరంతరం పనిచేసిన గొప్ప మహానుభావుడు ఆయన. లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైనప్పటి నుంచి చివరి వరకు ఒక్క అవినీతి మచ్చ లేకుండా ప్రజాసేవ చేశారు. ఆయన మనందరికీ స్ఫూర్తి ప్రధాత. ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులకు పునాది వేసి, దేశ అభివృద్ధిలో చెరగని ముద్ర వేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు కూటమినాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక దృష్టి

**- కళాశాల వేదికకు 'కళాభారతి'గా నామకరణం చేయాలని సూచనలి**

**- నిరుపయోగంగా ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌ను వెంటనే బాగుచేయాలని ఆదేశ**



**నర్సీపట్నం, డిసెంబరు 20, మేజర్‌న్యూస్:** మాకవరపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి పనులపై ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ చూపారు. కళాశాలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన శనివారం స్వయంగా పరిశీలించారు.కళాశాల ఆవరణలో నిర్మిస్తున్న స్టేజి (వేదిక) పనులను పరిశీలించిన స్పీకర్, దానికి "కళాభారతి" అని పేరు పెట్టాలని సూచించారు. విద్యార్థుల్లో సాంస్కృతిక భావాలు పెంపొందేలా ఈ వేదిక ఉపయోగపడాలని ఆకాంక్షించారు.అలాగే, కళాశాల ఆవరణలో నిరుపయోగంగా పడి ఉన్న ఆర్.ఓ ప్లాంట్‌ను స్పీకర్ గమనించారు. వెంటనే మరమ్మతులు చేయించి, విద్యార్థులకు తాగునీరు అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రహరీ గోడ మరియు మెయిన్ గేట్ నిర్మాణ పనులను పరిశీలించారు. పెద్ద గేటు పక్కన విద్యార్థుల రాకపోకల సౌకర్యార్థం ఒక చిన్న గేటు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాల మౌలిక వసతుల కల్పనలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా పురుషుల జట్టు ఎంపిక రేపు

అనకాపల్లి, డిసెంబర్ 20, మేజర్ న్యూస్: ఈ నెల 26 నుండి 28 వరకు కర్నూల్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ కబడ్డీ పోటీలకు అనకాపల్లి జిల్లా పురుషుల జట్టు ఎంపిక ఈ నెల 22వ తేది అనగా సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు తుమ్మపాల క్రీడా మండలి మైదానంలో జరుగునని అనకాపల్లి జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాంతి కుమారి, దాడి శ్యామ్ ప్రసాద్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలో పాల్గొనే పురుషులు 85 కేజీల లోపు బరువు ఉండాలని ఈ సందర్భంగా వారు తెలియజేసారు.

## ఆంధ్రప్రదేశ్ ను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్న సీఎం చంద్రబాబు

**: ఎమ్మెల్యే కొణతాల**




**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు దేశవ్యాప్తంగా బెస్ట్ బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ఇండియా అనే అవార్డు ఎకనామిక్ టైమ్స్ వాళ్ళు ఇవ్వడం మన రాష్ట్రానికి ఎంతో గర్వకారంగా ఉందని ఇటువంటి కీర్తిని మన ఆంధ్ర రాష్ట్రానికి తీసుకువచ్చినందుకు అభినందన తెలియజేస్తున్నానని మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. శనివారం కశింకోట మండలం, తాళ్లపాలెం గ్రామం లో స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో మాజీ మంత్రి , స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం తో పాట రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న లిముస్తాబిలి అను కార్యక్రమాన్ని తాళ్లపాలెం నుంచి మొదలు పెట్టినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, ఈ దేశంలో పరిపాలన ఏ విధంగా జరగాలంటే కొత్త పోకడలతో కొత్త మార్గదర్శకాలతో దశ దిశ నిర్ణయించబడినటు వంటి మహనీయులు మన ముఖ్యమంత్రిని అని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన 2047 కి ప్రపంచ దేశాల్లోనే మన దేశం నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దాలని ఆలోచనతో ఉన్నారని, వారి కోరికను నెరవేర్చి దిశగా మన మన ఆంధ్ర రాష్ట్రం ముందుగా ఉందని అలాగే ముఖ్యమంత్రి తోడుగా ఉన్నారని, దేశంలో ఏ కార్యక్రమం చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లి చేయమని ప్రధాని తమ మాటల్లో చెప్పు ఉంటారని, వీరికి చేదోడు వాదోడిగా మనందరి యువ నాయకులు కొణిదల పవన్ కళ్యాణ్ తోడుగా ఉన్నారు అని అన్నారు. ప్రధానమంత్రి ఎప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ అనేవారిని, కానీ మన రాష్ట్రంలో ట్రిపుల్ ఇంజన్ సర్కార్ నడుస్తుందని అన్నారు. మన ముఖ్యమంత్రి పరిపాలన దక్షతతో వారి సీనియార్టీతో అతి చాకచక్యంగా ఒకటిన్నర సంవత్సరాలలో 20 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు తీసుకొచ్చారంటే అది సామాన్య విషయం కాదని, 5 సంవత్సరాల్లో 4 లక్షల ఉద్యోగాల కల్పిస్తామని మాటిచ్చారు కానీ ఈ 1.6 సంవత్సరం కాలంలోనే 4 లక్షల ఉద్యోగాలు కల్పించే కార్యక్రమాలు చేశారని, ఉత్తరాంధ్రను అభివృద్ధి పరచాలని లక్ష్యంతో విశాఖ, అనకాపల్లి జిల్లాలను ఈ రాష్ట్రానికి మంచి గ్రోత్ ఇంజిన్ గా అభివృద్ధి పరచడమే లక్ష్యంగా, ధ్యేయంగా మన ముఖ్యమంత్రి ఐటి పరిశ్రమతో 1.30 వేల కోట్ల రూపాయలతో పెట్టుబడులు తీసుకొచ్చారని, అందుకు ఉత్తరాంధ్ర ప్రజల తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు సభాముఖంగా తెలియజేస్తూ ముఖ్యమంత్రిని సత్కరించారు.

## జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని కాపాడుకుందాం ప్రజా సంఘాలు



**అచ్చుతాపురం, డీసంబర్ 20, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ చట్ట స్ఫూర్తిని దెబ్బతీస్తూ చేస్తున్న మార్పులకు నిరసనగా ఈరోజు అచ్చుతాపురం మండలం తిమ్మరాజుపేట పెదపాడు ఉపాధి హామీ కూలీలు తో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు సిఐటియు మండల కన్వీనర్ కె సోమునాయుడు మాట్లాడుతూ ఉపాధిని హక్కుగా ఎత్తేసి ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పథకంగా మార్చేశారు. ఎక్కడన్నా పని ఉంటే ఉపాధి పథకం వర్తిస్తుంది. లేకుంటే లేదు. ఉపాధిహామీ చట్టం అమలుకు ఇప్పటిదాకా కేంద్రం 90%, రాష్ట్రం 10% ఖర్చు చేస్తున్నాయి. దానిని మార్పు చేస్తూ కేంద్రం 60% మాత్రమే కేటాయిస్తుంది. మిగిలినది రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలి. ఇది నష్టదాయకం. మన రాష్ట్రంలో 7వేల కోట్ల రూపాయల ఖర్చులో రాష్ట్రం రూ.2,800 కోట్లు భరించాల్సి వస్తుంది. రాష్ట్రాలపై భారం పడుతుంది. దీనివల్ల ఉపాధిహామీ పథకానికి కేంద్రం నిధుల్లో కోత విధిస్తుంది. ఇతర ఏ పనులు లేనప్పుడు ఏడాదిలో 100 రోజుల పని ఎప్పుడైనా పొందే పనిహక్కు 2005 చట్టంలో ఉంది. ఇప్పుడు దానిని మార్చి ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాంతాల్లో 60 రోజులు పని చేయడానికి వీలు లేదని చట్టాన్ని మార్చారు. 100 రోజుల నుండి 125 రోజులకు పెంచినట్లు ప్రభుత్వం చెబుతున్నా దీనికి తగ్గ నిధులు పెంచడానికి గ్యారెంటీ లేదు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా ఉన్న ఈ పథకం పేరును జిరాంజీ అనే పేరు వచ్చేలా మార్చి, మతరంగు పులిమే ప్రయత్నం చేశారు. పనిచేసే చోట్ల ప్రమాదాలు జరిగినా, కనీస సౌకర్యాలు లేకున్నా, వేతనాలు ఆలస్యం అయినా రాష్ట్ర ప్రభుత్వాలదే బాధ్యత అని కేంద్ర ప్రభుత్వం తప్పుకుంటున్నది. ఈ మార్పులకు ఉపాధి కూలీలు అందరూ వ్యతిరేకించాలని, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అచ్యుతాపురం కౌలు రైతుల సంఘం నాయకులు సరగడం రాము నాయుడు చెల్లి పోయిన అప్పారావు పోలవరపు అప్పలనర్స సరగడం జోగినాయుడు జనపరెడ్డి సత్యనారాయణ పోల్నాటి సంద్రాలు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## పి ఎస్ అజయ్ కుమార్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయా

: ఆదివాసీలు డిమాండ్




**రావికమతం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఆదివాసీల పాలిట ఆపద్బాంధవుడు, అడ్వకేట్ అయిన పిఎస్ అజయ్ కుమార్ పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆదివాసీలు శనివారం డిమాండ్ చేశారు. రోలుగుంట మండలం చటర్జీ పురం లో భూ వివాద కేసుకు సంబంధించి అజయ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.తమ, హక్కులకు భంగం కలిగిన, భూమి చట్టాలు ఉల్లంఘించిన నేపథ్యంలో తమకు అండగా ఉంటున్న ఏకైక వ్యక్తి అజయ్ కుమార్ అని తెలిపారు. ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఉపాధ్యక్షుడు అయిన అజయ్ కుమార్ పై పోలీసులు అక్రమంగా కేసులు పెట్టారని ఆదివాసి హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నల్లి కళ్యాణం ఆగ్రహం వ్యక్తం చేశారు. బేషరతుగా అజయ్ కుమార్ ను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దీనికి ప్రభుత్వం స్పందించని ఎడల తమ సంగం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## వాడ్రాపల్లిలో ఘనంగా శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం



**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో శ్రీ శ్రీనివాస కళ్యాణ మహోత్సవం శనివారం ఉదయం 9గంటల నుంచి రాష్ట్ర అర్చక ఎగ్జామినేర్ రేజేటి గోపలాచార్యులు చక్రవర్తి చే 108 దంపతులచే శ్రీనివాస కళ్యాణ మహోత్సవం కాండ్రేగుల శ్రీనివాసరావు, కుమారి దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, తిరుమల తిరుపతి వలె భారీ సెట్టింగ్లతో, శ్రీ వెంకటేశ్వర స్వామి, అలివేలు మంగమ్మ, స్వామి వార్ల ప్రతిమలతో ప్రజలను విశేషంగా ఆకొట్టుకునేలా చేశారు, శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోస్తానికి మండలంలోని గల గ్రామాల 108 దంపతులచే కళ్యాణ మహోత్సవం నిర్వహించారు అతిథులు బొడ్డేడ ప్రసాద్, టెక్కలి పరుశురాం, కాండ్రేగుల నూకరాజు, పథకం శెట్టి రామ జోగినాయుడు, కోయిలాడ దశావతారం, వికాస తరంగణి కన్వీనర్ సరిస శ్రీనివాసరావు,పాల్గొని, కళ్యాణ మహోత్సవం తిలకించారు, నాగులపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి పల్లకి టీం ఆధ్వర్యంలోఅన్నమయ్య సంకీర్తనలు,కోలాటములు, భక్తి గీతాలతో, భక్తులను ఆనందంప చేశారు అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో కాండ్రేగుల శ్రీనివాసరావు స్వామి, కాండ్రేగుల రమణబాబు, మల్ల వరహా నర సింగ రావు , మల్ల కనుమ నాయుడు, మల్ల శేషు,ఆడారి బాలాజీ,సూరిశెట్టి శివాజీ, మొల్లేటి రామ అప్పలనాయుడు, ఎల్లపు మోహన్, పథకం శెట్టి లీలా భాస్కర్ , పాల్గొన్నారు తిరుమల తిరుపతి దేవస్థానం జరిగే కళ్యాణం లాగా వాడ్రాపల్లి గ్రామంలో నిర్వహించడానికి భారీ సెట్టింగ్లు, విద్యుత్ లైట్లతో, అలంకరించి, గ్రామం ఆధ్యాత్మిక దైవ ప్రాంతంలో తయారయిందని ప్రజలు విశ్లేషిస్తున్నారు.

## ఆలోచింపచేస్తున్న పల్స్ పోలియో పై దివ్యాంగుడు ప్రచారం

**రావికమతం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో కార్యక్రమం పై మేడివాడ గ్రామానికి చెందిన దివ్యాంగుడు. శనివారం వినూత్నంగా ప్రచారం నిర్వహించారు. తన తల్లిదండ్రులు నిరక్షరాస్యత, అవగాహన లేక తాను దివ్యాంగుడిని అయ్యేనని, ఆవేదన వ్యక్తం చేశారు. తన లాగా మరొకరు దివ్యాంగుడిగా మారకూడదు అన్న లక్ష్యంతో ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు నెల 21 న ఆదివారం నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమంలో విధిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ విషయాన్ని మైకు ద్వారా మండలంలో వివిధ గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎన్ని పనులు ఉన్నా తల్లిదండ్రులు వాయిదా వేసుకొని విధిగా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు తన వైకల్యాన్ని చూపుతూ నిర్వహించిన ప్రచారం పలువురుని ఆలోచింపజేసింది.



## భూవివాదం పై నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారు జడ్పిటీసీ లాలం రాంబాబు



**అచ్యుతాపురం, డీసంబర్ 20, మేజర్‌న్యూస్:** భోగాపురం భూవివాదాన్ని ఆసరాగా చేసుకుని తనపై అసత్య ఆరోపణలు చేస్తూ నన్ను 'రౌడీషీటర్'గా చేసేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని జడ్పిటీసీ సభ్యుడు లాలం రాంబాబు ఆరోపించారు. శుక్రవారం భోగాపురంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన ఆవేదనతో మాట్లాడుతూ. భోగాపురం గ్రామానికి చెందిన పైల వెంకటస్వామి (అలియాస్ బాబు), కె. సత్య కుటుంబ సభ్యులు కావాలనే నా పరువు ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .గతంలో అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ లో కె. సత్య కుటుంబ సభ్యులపై రౌడీషీటర్ కేసులు నమోదైన వ్యక్తులు వారేనని తెలిపారు.గతంలో విజయనగరం జిల్లాకు చెందిన బిశెట్టి రమణబాబు కుటుంబం సభ్యులు భోగాపురంలో గల భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేసుకున్నారని తెలిపారు ఆ భూమిని పైలా వెంకటస్వామి( బాబు ), కె. సత్య కుటుంబం సభ్యులు అక్రమంగా ఆక్రమించుకునే ఆరోపణలు ఉన్నాయని అన్నారు . భూమి యజమాని రమణ బాబు పై దాడులు జరిగాయన్న అంశాన్ని నేను ప్రస్తావించినందుకే నాపై ఇటువంటి నిందలు వేస్తున్నారని అన్నారు.పోలీస్ రికార్డుల్లో ఉన్న వాస్తవాలను పక్కనపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఇరువురు కుటుంబ సభ్యులు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.ఈ భూ వివాదంపై ఉన్నత పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు గ్రామంలో సమగ్ర విచారణ చేపట్టి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని, సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాలని జడ్పిటీసీ సభ్యుడు లాలం రాంబాబు కోరారు.

## వాడ్రాపల్లిలో మొక్కలు నాటుతున్న మల్ల నర్సింగరావు



**మునగపాక, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగంగా, స్వచ్ఛభారత్, సాస యాప్ లో భాగంగా వాడ్రాపల్లి గ్రామంలో పారిపెల్లమ్మ గుడి ఆవరణలో కొబ్బరి మొక్కలను జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మల్ల వరాహ నర్సింగ రావు, మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు మొక్కలను నాటారు, ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛభారత్, సాస యాప్ లో భాగంగాప్రభుత్వ స్థలాలలో, బంజర భూములలో, మెటల్ రోడ్డుకి ఇరుపక్కల, కొబ్బరి, సపోటా, జామి, తదితరు మొక్కలను ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత కూడా మనందరి పైన,ప్రజలు, రైతులు, కాపాడుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలోమండల తెలుగు రైతు అధ్యక్షుడు మల్ల శేషు, గ్రామ శాఖ టిడిపి అధ్యక్షుడు ఆడారి బాలాజీ, గ్రామ శాఖ జనసేన అధ్యక్షుడు సూరిసెట్టి శివాజీ,కాండ్రేగులనుక అప్పారావు, పంచాయతీ కార్యదర్శి త్రినాధ, తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం

**కశింకోట, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. కశింకోట మండలం ఉగ్గినపాలెం జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న ప్రయివేట్ లే అవుట్ లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, జిల్లా ఇంచార్జి మంత్రి మరియు రాష్ట్ర భూగర్భ గనులు, ఎక్సయిజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగురు నారాయణ, రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత, జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్, జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పి ఎస్, స్థానిక అనకాపల్లి ఎమ్మెల్యే కొణతల రామకృష్ణ, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా రాష్ట్ర స్వర్ణాంధ్ర స్వచ్చాంద్ర అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, టీచర్స్ ఎమ్మెల్సీ, యలమంచిలి, పెందుర్తి, వి మాడుగుల, చోడవరం ఎమ్మెల్యే లు, ఉమ్మడి విశాఖ జిల్లాల డిసిఎంఎస్ చైర్మన్ కోట్ని బాలాజీ, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర అధికారులు, పలువురు నాయకులు స్వాగతం పలికి పుష్ప గుచ్చాలను అందించారు.



# నైపుణ్యాలతో యువతకు మెరుగైన అవకాశాలు జాబ్ మేళాకు విశేష ఆదరణ

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** నైపుణ్యాలు కలిగిన యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని కాన్సెంట్రిక్స్ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ శైలేష్ అన్నారు. విశాఖ నగరంలో తొలిసారిగా ట్రై బి ఇన్ సి నెట్వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన నో రెజ్యూమ్ వాక్ ఇన్ ఇంటర్వ్యూ ఉద్యోగాలు ఎంపిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. విశాఖ నగరంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏకైక లక్ష్యంతో ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా ఉచితంగా నిర్వహించిన ఈ జాబ్ మేళా భారీ విజయవంతం అయ్యింది. సిరిపురంలోని హుడా చిల్డ్రన్ ఏరీనా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళాలో సుమారు ఐదు వేల మంది నిరుద్యోగ యువత ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొని మేళాలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు ఒరిస్సా, ఛత్తీస్గఢ్ తదితర రాష్ట్రాలకు చెందిన 60 కి పైగా సంస్థలు ఈ నియామక ప్రక్రియలో పాల్గొని యువత నైపుణ్యాలను పరిశీలించి ఉద్యోగ నియామకాలు నిర్వహించారు.సంస్థ నిర్వాహకులు బి వంశీకృష్ణ, జి శివ మాట్లాడుతూ విశాఖలో ఉన్న నైపుణ్యాలు కలిగిన యువతను ఉపాధి కల్పించే సంస్థలతో అనుసంధానం చేసే దిశగా తమ సంస్థ తొలిసారిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిందని చెప్పారు విద్యార్థుల నుంచి ఎటువంటి ప్రవేశ రుసుమును తీసుకోకుండా ఆన్లైన్ విధానంలో వారి విద్యార్హతలు నైపుణ్యాలు వంటి వివరాలను సేకరించి వారిని నేరుగా ఉపాధి అవకాశాలను కల్పించే సంస్థలతో అనుసంధానించడం జరిగిందని చెప్పారు ఇక్కడకు హాజరైన 60 కి పైగా సంస్థల హెచ్ఆర్ మేనేజర్లు ప్రత్యక్షంగా




యువత నైపుణ్యాలను పరిశీలించారని జాబ్ మేళాలో 500 మందికి పైగా యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని చెప్పారు ఇప్పటికే అనేకమంది యువతకు నేరుగా అవకాశాలను కల్పిస్తూ అపాయింట్మెంట్ లెటర్లను సైతం పలు సంస్థలు అందించాయని అన్నారు. ఈ నియామక ప్రక్రియలో సేల్స్ మార్కెటింగ్, ఐటి, బిపిఓ వంటి సంస్థలు పాల్గొన్నాయి. పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన నిరుద్యోగ యువతకు ఈ జాబ్ మేళాలో అవకాశం కల్పించడం ఎంతో సంతృప్తిని కలిగించిందని తెలిపారు. త్వరలో ఈ జాబ్ మేళాలో ఉద్యోగాలు సాధించిన యువతతో ఒక భారీ సక్సెస్ మీట్ కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రకటించారు. విశాఖ యువత నుంచి వచ్చిన స్పందనకు తమకు సంతృప్తి సంతోషం కలిగిందని, వారి క్రమశిక్షణ ఫలితంగా ఈ కార్యక్రమాన్ని ఎంతో సమన్వయంతో విజయవంతం చేశామని అన్నారు.

# వేయిట్ లిఫ్టింగ్ గోల్డ్ సెల్వర్ మెడలిస్టను అభినందించిన వైస్ ఛాన్సలర్ జీపీ రాజశేఖర్




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ఖేలో ఇండియా యూనివర్శిటీ 2025 వెయిట్ లిఫ్టింగ్ మహిళల, పురుషుల పోటీలు ఇటీవల రాజస్థాన్ లో జరిగాయి. ఈపోటీల్లో యూనివర్శిటి ఎఫిలియేషన్ డిగ్రీ కళాశాలలకు చెందిన క్రీడాకారులు ఖేలో ఇండియా యూనివర్శిటి పోటీల్లో ప్రతిభ సాదించారు. ఖేలో ఇండియా యూనివర్శిటి మహిళల వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ లో 69 కిలోల విభాగంలో ఎస్ పల్లవి గోల్డ్ మెడల్ సాదించారు. ఈ క్రీడాకారిణి విజయనగరం సత్యడిగ్రీ కళాశాలలో డిగ్రీ చదువుతుంది. మరో క్రీడాకారుడు ఎం. తరుణ్ 88 కిలోల విభాగంలో సిల్వర్ మెడల్ సాదించారు. ఈ క్రీడాకారులు బి.ఎ డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాలలో చదువుతున్నాడు. ఈసందర్భంగా ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీపీ రాజశేఖర్ క్రీడాకారులను అభినందించారు. ఆంధ్రాయూనివర్శిటీ ఎఫిలియేషన్ కళాశాలలకు నుంచి ఆల్ ఇండియా యూనివర్శిటి స్థాయిలో పతకాలు సాదించి వర్శిటికి మంచి పేరు తెచ్చారని ఈసందర్భంగా అభినందించారు. విద్యార్థులు, క్రీడాకారులు ఈ క్రీడాకారులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. 'విజయమోహన్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలు పురస్కరించుకుని ఇంటర్ కాలిజియట్ క్రీడలు యూనివర్శిటి లో నిర్వహించడం జరుగుతుందన్నారు. త్వరలో యూనివర్శిటి స్థాయిలో ఏదోక క్రీడ తీసుకుని వర్సిటిలో నిర్వహిస్తామని ఇప్పటికే ప్రతిపాధనలు పంపించామన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య రాంబాబు ఏయూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ హెడ్ ఆచార్య ఎ. పల్లవి, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయామ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, బాక్సింగ్ కోచ్ లు పాల్గొన్నారు.

# ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా సుస్థిర అభివృద్ధికి మార్గం

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** ప్రమాణాలను పటిష్టంగా అమలు చేయడం ద్వారా సుస్థిర అభివృద్ధికి మార్గం సుగమం అవుతుందని ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య పి. కింగ్ అన్నారు. ఆంధ్ర. విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగంలో ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ను 1986లో ప్రత్యేక చట్టం ద్వారా తీసుకురావడం జరిగిందని చెప్పారు. విభిన్న రంగాలలో ప్రమాణాలను నిరంతర నిలుపుకోవడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. వస్తు ఉత్పత్తిదారులు తప్పనిసరిగా ఈ ప్రమాణాలను పాటించాలని సూచించారు. దీనికోసం ప్రత్యేకంగా పనిచేసే రెగ్యులేటరీ వ్యవస్థలు నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సేవలు, ఉత్పత్తులు నిర్దిష్టమైన ప్రమాణాలను పాటించడం ద్వారా వినియోగదారులకు భద్రత కలుగుతుందని చెప్పారు. యువత చైతన్యవంతంగా ఉంటూ ప్రమాణాలు అమలు చేయడం, ప్రమాణాలను పాటించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె. రాంబాబు మాట్లాడుతూ ప్రమాణాలు పాటించడం ఒక అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. ఇటువంటి కీలకమైన అంశాలపై విద్యార్థి దశలోనే అవగాహన పొందడం ఎంతో అవసరమని చెప్పారు. ప్రతి ఉత్పత్తి బి ఐ ఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని చెప్పారు. ప్రమాణాలు కాలానుగుణంగా మార్పు చెందడం, మరింత




మెరుగుపరచుకోవడం మనం చూస్తున్నామని చెప్పారు. సివిల్ఇంజనీరింగ్ నిపుణుడిగా నిర్మాణ రంగంలో బిఐఎస్ ప్రమాణాలను అనుసరించడం, పాటించడం యొక్క ప్రాధాన్యతలను పలు ఉదాహరణలతో వివరించారు.బి ఐ ఎస్ నోడల్ అధికారి ఆచార్య సి.ఎన్.వి సత్యనారాయణరెడ్డి తన ప్రసంగంలో భాగంగా విద్యార్థి విభాగాలు ఏర్పాటు చేయడం వెనుక ప్రధాన ఉద్దేశాన్ని వివరించారు.విభాగాధిపతి ఆచార్య బి.వి శైలజ మాట్లాడుతూ విద్యార్థులలో అవగాహన కల్పించే విధంగా సుస్థిర అభివృద్ధికి ప్రమాణాలు అనే అంశంపై ఒకరోజు సదస్సును నిర్వహించడం జరిగిందని చెప్పారు. విద్యార్థులను భాగస్వాములను చేసే విధంగా ప్రత్యేకంగా వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హెచ్.పైలోరీ బ్యాక్టీరియాను లక్ష్యంగా చేసుకునే కొత్త ఔషధం

## అణువును (డ్రగ్ మోలేకలే) కనుగొన్నందుకు గాను డాక్టర్ రవికిరణ్ యేడిది

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** హెచ్. పైలోరీ బ్యాక్టీరియాను లక్ష్యంగా చేసుకునే కొత్త ఔషధ అణువును (డ్రగ్ మోలేకలే) కనుగొన్నందుకు గాను డాక్టర్ రవికిరణ్ యేడిది మరియు ఆయన విద్యార్థిని మధుమిత అగ్గున్నలకు భారత ప్రభుత్వం పేటెంట్ను మంజూరు చేసింది. ఆంధ్ర యూనివర్సిటీలో ఇంక్యుబేట్ అవుతున్న టీ క్యాబ్స్ –ఈ లాబొరేటరీస్ వ్యవస్థాపకులు డాక్టర్ రవికిరణ్ యేడిది మాట్లాడుతూ.. తన పర్యవేక్షణలో మధుమిత ఈ ఔషధాన్ని (ఏం ఏ 01027) రూపొందించి, విశ్లేషించినట్లు తెలిపారు. ఈ ఔషధం ముఖ్యంగా హెచ్. పైలోరీ బ్యాక్టీరియాలోని సి ఏ జి – ఏ ప్రోటీన్ను మాత్రమే లక్ష్యంగా చేసుకుంటుందని, మానవులలో ఉండే ఇతర ఉపయోగకరమైన గట్ బ్యాక్టీరియాపై ఎటువంటి ప్రభావం చూపదని ఆయన వివరించారు.టీ సి ఏ బి ఎస్– ఈ లాబొరేటరీస్లో 2–3 ఏళ్ల సుదీర్ఘ పరిశోధనల తర్వాత డాక్టర్ రవికిరణ్ యేడిది మరియు మధుమిత అగ్గున్నలు ఈ పేటెంట్ను సాధించారు.

# గిన్నీస్ బుక్ లో చోటు దక్కించుకున్న గంటా జిష్ణు ఆర్యన్

**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** బి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మనవడు గంటా జిష్ణు ఆర్యన్ గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్నాడు. కేవలం 60 సెకన్ల వ్యవధిలో 216 దశాంశాల (డెసిమల్స్) స్వర్ణ నిష్పత్తి (గోల్డెన్ రేషియో) ని చెప్పడం ద్వారా హైదరాబాద్ లో ఈ రికార్డు సృష్టించాడు. ఆర్యన్ కు అఖిల్ కోచ్ గా వ్యవహరించారు. 8 ఏళ్ల వయసులో ఇంతటి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, మానసిక క్రమశిక్షణ సాధించడం అరుదు. ఆర్యన్ తండ్రి గంటా రవితేజ – భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కుమారుడు కాగా.. తల్లి శరణి మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె. గంటా రవితేజ, శరణి ఇద్దరూ నారాయణ విద్యాసంస్థలకు డైరక్టర్లుగా వ్యవహరిస్తున్నారు. అరుదైన రికార్డు సాధించిన ఆర్యన్ ప్రతిభను ప్రశంసిస్తూ పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత విమ్స్ డైరెక్టర్ కే. రాంబాబు



**ఆరిలోవ, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్ :** కాలుష్య నివారణ పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద కార్యక్రమాన్ని విమ్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటి విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల థీమ్ అయిన పర్యావరణ పరిరక్షణకు అవకాశం అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి ఆవరణంలో రోగులకు పర్యావరణం పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించటం, ప్రజా రవాణాను వినియోగించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం రోగులకు వివరించారు. స్వచ్ఛమైన గాలి పొందేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణంలో బయో మెడికల్ మేనేజ్మెంట్ వ్యర్థాలను ఎలా వేరు చేస్తున్నారో పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పచ్చదనం పరిశుభ్రత మానవ మనుగడకు అత్యవసరం




**నరసన్నపేట, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛ స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞను చేశారు. మన పరిసరాలలోని, ఘన ద్రవ వ్యర్థాలను సక్రమమైన విధానం ద్వారా నిర్వహిస్తే ఉపాధితో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా కలుగుతుందని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని, యువతకు శిక్షణ ఇవ్వడం ద్వారా వ్యర్థాల నిర్వహణతో ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చునని ప్రిన్సిపల్ పి.లత అన్నారు. పచ్చదనం – పరిశుభ్రత మానవ మనుగడకు అత్యవసరమని, దేశ అభ్యున్నతికి మూల స్తంభాలుగా నిలుస్తాయని వైస్ ప్రిన్సిపల్ శాంతి హేమ్ అన్నారు. అన్ని గ్రహాలలోకెల్ల మానవ నివాసయోగ్యమైన భూమిని అందరూ సమిష్టితో అందరూ కలిసి కాపాడుకోవాలని ఎన్ ఎస్ ఎస్ పి ఓ ఢిల్లేశ్వరావు సూచించారు. అధ్యాపకులు అన్నాజీ రావు, త్రినాధరావు, నాగరాజు, పవిత్ర, శ్రీవిద్య, కృష్ణవేణి, పాల్గొన్నారు.

# "లాసా" 13వ అంతర్జాతీయ సమావేశాలు ముగింపు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వేదికగా జరుగుతున్న లేబొరేటరీ యానిమల్ సైంటిస్ట్స్ అసోసియేషన్ (లాసా) 13వ అంతర్జాతీయ సమావేశాలు శనివారం విరించి హస్పటల్స్ ఛెయిర్‌పర్సన్ మేనేజింగ్ డెయిరక్టర్ కొంపెల్లి మాదవి లత ముగింపు కార్యక్రమానికి మఖ్యఅతిధిగా హజరయ్యారు. ఈ సందర్భంగా పరిశోధకలను అమె అభినందించారు. జీవ వైద్య శాస్త్రాల్లో ప్రగతికి ప్రీ క్లీనికల్ జంతు అధ్యయనాలు ఏంతో కీలకమైనవని అయితే ఆ అధ్యయనాలు సరైన విధంగా రూపకల్పన చేయకపోతే వనరుల వృధాతో పాటు ఔషధ పరిశోధనల శాస్త్రీయ పురోగతిలో అలస్యం జరగవచ్చునని శాస్త్రవేత్తలు హెచ్చరించారు. యునెస్కో ప్రాంతీయ బయోటెక్నాలజి కేంద్రం పరిశోధకుడు డాక్టర్ రాజేంద్రర్‌కె.మోతియాని మాట్లాడుతూ మానవ వ్యాధుల పై మనకు ఉన్న ప్రస్తుత అవగాహనకు ప్రీ క్లినికల్ జంతు అధ్యయనాలు ఎంతో దోహదపడ్డాయని అయితే ఈ అధ్యయనాలు చేస్తున్నప్పుడు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, శాస్త్రీయ ప్రమాణాలు మరియు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) ఫార్మాకాలజీ విభాగానికి చెందిన శాస్త్రవేత్త డాక్టర్ అజయ్ గాడ్విన్ పొట్నూరి మాట్లాడుతూ ఇటీవల ఔషధ ప్రయోగాలకు జంతువులను వాడకుండా ప్రత్యామ్నాయ పద్దతులను నాన్-యానిమల్ న్యూ అప్‌రోచ్ మెథడాలజీస్ (నామ్స్) పేరిట అభివృద్ధి చేశారని అవి గుండెకు సంబంధించిన భద్రతా పరీక్షల రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాయని తెలిపారు. ఇవి జంతు ప్రయోగాల పై ఆధారాన్ని తగ్గిస్తూ, మెరుగైన అంచనాలకు సహాయపడుతున్నాయని చెప్పారు. సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యూలర్ బయాలజీ (సిసిఎమ్‌బి) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్, మొహమ్మద్ ఇద్‌రిస్ మాట్లాడుతూ తాము అభివృద్ధి చేసిన ప్రత్యామ్నాయ జంతు నమూనాలు ప్రాధమిక జీవశాస్త్రం వైద్య వినియోగాల మధ్య వారిధిగా పనిచేస్తున్నాయని తెలిపారు. ఇవి పునరుత్పత్తి వైద్యం మరియు వ్యాధి నివారణకు కొత్త మార్గాలను తెరుస్తున్నాయని చెప్పారు. శ్రీలంకలోని కొలంబో విశ్వవిద్యాలయానికి చెందిన రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డాక్టర్ ప్రసాది నయునాశని డి.సిల్వా మాట్లాడుతూ జీబ్రాఫిష్‌లకు మనుషులకు మధ్య జన్యుపరమైన సారూప్యత కారణంగా వైద్య పరిశోధనల్లో అవి ముఖ్యమైన మోడల్‌గా మారాయని తెలిపారు. పరిశోధనల్లో నమ్మదగిన ఫలితాల కోసం అరోగ్యకరమైన జీబ్రా



ఫిష్ కాలనీల నిర్వహణ చాలా అవసరమని ఆమె పేర్కొన్నారు. ఆంకోసిక్ బయో వ్యవస్థాపకుడు మరియు వ్యాస్ క్యాన్సర్ రీసెర్చ్ పార్క్ సలహదారుడు డాక్టార్ సురేష్ పూసాల మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు (ఎఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎమ్ఎల్)ల పరిజ్ఞానం ఔషధాల ఫలితాల విశ్లేషణ కొత్త ఔషధాల విజయావకాశాల అంచనాలకు సహాయపడుతున్నాయని వివరించారు. జంతు క్వారంటైన్ మరియు సర్టిఫికేషన్ సర్వీసెస్ డిప్యూటీ కమీషనర్ డాక్టర్ సోనియా శర్మ మాట్లాడుతూ అంతర్జాతీయ వాణిజ్యం ప్రయాణాలు పెరగడంతో ప్రమాదకరమైన వ్యాధులు దేశంలోకి వచ్చే అవకాశం ఉన్న కారణంగా ప్రముఖ పట్టణాలలో క్వారంటైన్ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, దేశంలోకి పరిశోధనల నిమిత్తం దిగుమతి అయ్యే జంతువులను ఈ కేంద్రాలలో పరీక్షించిన మీదటే పరిశోధనలకు అనుమతి ఇస్తున్నామని వెల్లడిరచారు. ముగింపు సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో లాసా జాతీయ అధ్యక్షుడు, సిఎస్ఐఆర్ శాస్త్రవేత్త డాక్టర్ విజయపాల్‌సింగ్, ఈ సమావేశాల కమిటి ఛెయిర్మన్ ప్రొఫెసర్ ఎల్.శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ ఆర్.కె.శక్తి దేవన్, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ జి.సుహసిన్, కన్వీనర్లు డాక్టర్ నేమాని హరిశంకర్, డాక్టర్ నితిన్ యాదవ్ తదితరులు పాల్గొని సర్టిఫికేట్లు అందజేశారు. ఈ అంతర్జాతీయ సమావేశాలకు దేశ విదేశాలకు చెందిన జంతు శాస్త్రవేత్తలు, ఔషధరంగ నిపుణులు, వెటర్నరీ సైన్స్ పరిశోధకులు దేశంలోని కేంద్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు మొత్తం ఆరు వందల మందికి పైగా ప్రతినిధులు, వంద మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# దేశంలోని అరుదైన రాజనీతిజ్ఞుల్లో వాజ్ పేయిా ముందుంటారు

– దేశం పట్ల నిబద్ధత రాజకీయాల్లో విశ్వసనీయత వాజపేయి సొంతం..

– అటల్ బిహారి వాజ్ పేయి కాంస్య విగ్రహావిష్కరణ సభకు హాజరైన విశాఖ ఎం.పి. ఎం.శ్రీభరత్...





**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** దేశంలో అతికొద్ది మంది రాజనీతిజ్ఞుల్లో అటల్ బిహారి వాజ్ పేయి ని ప్రముఖంగా చెప్పుకోవాలి..దేశ హితం కోసం నిరంతరం పరితపించే నాయకుడుగా వాజ్ పేయి ఎప్పటికీ గుర్తుండిపోతారని విశాఖ పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ అన్నారు...అటల్ – మోడీ సుపరిపాలన యాత్ర పేరుతో విశాఖలోని బీచ్ రోడ్ లో జరిగిన కార్యక్రమంలో హెూమ్ వ్యవహారాల శాఖ సహాయమంత్రి బండి సంజయ్ తో కలిసి అటల్ బిహారి వాజపేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు..ఈ సందర్భంగా విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలు నేడు ఐటీ పరంగా అభివృద్ధి చెందాయంటే అది వాజ్ పేయి కృషే నని కొనియాడారు..వాజ్ పేయి గారితో కలిసి మా తాతగారు ఎం.వి.వి.ఎస్ మూర్తి 13 వ లోక్ సభలో 1999 నుంచి 2004 వరకూ సమకాలికులుగా వుండటం మాకుటుంబానికి ఎంతో గర్వకారణమన్నారు...ఎన్డీఏ ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో సలహాలను వాజపేయ్ కి ఇచ్చినప్పుడు వాటిని దేశవ్యాప్తంగా అమలు చేశారన్నారు..... టెలికామ్, విద్యుత్తు సంస్కరణలతో పాటు ఐటీ రంగ అభివృద్ధి అప్పటి వాజపేయి ప్రభుత్వం సానుకూలంగా వుండటం వల్లే సాధ్యమయ్యాన్నారు...తెలుగురాష్ట్రాలకు ఇంతటి పేరుప్రఖ్యాతలు రావడానికి ఆయన కృషి ఎంతైనా వుందన్నారు...

హైదరాబాద్ లో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రిని 25 ఏళ్ల క్రితం వాజపేయి ప్రారంభించారన్నారు. ఇప్పుడు దేశంలో ఉండే అన్ని కేన్సర్ ఆసుపత్రిల్లో అత్యుత్తమంగా నిలిచి ఐదింటి లో ఒకటిగా నిలిచిదంటే అది ఆ మహనీయుని ఆశీస్సుల వల్లే అని భావిస్తున్నాన్నారు.... అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 21 ఎకరాల స్థలాన్ని కేటాయించారని...దానికోసం 800 కోట్లు పెట్టుబడి పెట్టబోతున్నట్లు తెలిపారు... దానికి కూడా వాజ్ పేయి అనుగ్రహం పైనుంచి లభించాలన్నదే మా ఆకాంక్షన్నారు పేద ప్రజలకు అత్యుత్తమ క్యాన్సర్ చికిత్సను తక్కువ ఖర్చుకే అందించాలన్నదే బసవతారకం కేన్సర్ ఆసుపత్రి ట్రస్ట్ ఉద్దేశమన్నారు మన దేశంలో రాజకీయాలంటే తిట్టుకోవడం గొడవపడడమే అన్నరీతిలో మారిపోయాయి ప్రత్యర్ధులను శత్రువులుగా చూసే దుస్థితి ఏర్పడింది కానీ ఆ రోజుల్లో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడానికి ఐరోపా,ఐక్యరాజ్యసమితిల్లో ప్రసంగించడానికి ప్రతిపక్షంలో ఉన్న వాజ్ పేయిని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పంపించడం సామాన్యమైన విషయం కాదు ఇది వాజపేయి కి వున్న విశ్వసనీయతను తేటతెల్లం చేస్తుంది. దేశం దాటి బయటకు వెళితే రాజకీయాల గురించి కాకుండా దేశం గురించి మాట్లాడే మహనీయుడుగా ఆయన చరిత్రలో నిలిచిపోతారన్నారు.తెలుగుదేశం పార్టీ తరపున మాకు ఎంతో ఆనందంగా ఉంది ఆయన విగ్రహాన్ని విశాఖలో ఏర్పాటు చేసుకోవడం ఆయన ఆశయాలు రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అనుసరించదగినవేనన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా విశాఖను పరిశుభ్రతతో ఉంచుదాం

– ఘన ,ద్రవ వ్యర్థాల నిర్వహణలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలి –విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు






**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లక్ష్యంగా విశాఖ నగరాన్ని మరింత పరిశుభ్రపరచుకుంటూ అభివృద్ధి పథంలో నడిపించుకుందామని, ఘన ద్రవ వ్యర్థాల నిర్వహణలో ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తద్వారా మంచి పర్యావరణ నగరంగా శాఖను తీర్చిదిద్దగలమని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం ఆయన ఆర్ కె బీచ్ సమీపంలో జీవీఎంసీ నిర్వహించిన స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ లతో కలసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పరిశు భ్రత దిశగా మరింత అభివృద్ధి పరిచేందుకు రాష్ట్రమంతటా స్వర్ణాంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. డిసెంబర్ నెల కు సంబంధించి పర్యావరణంలో అవకాశాలు, పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు అనే నేపథ్యంలో కార్యాచరణ మార్గదర్శకాలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఆ కార్యాచరణలో భాగంగా విశాఖ నగరంలో ఘన & ద్రవ వ్యర్థాల నిర్వహణలో నైపుణ్యాభివృద్ధి అవకాశాలు.సేకరణ, రవాణా, వనరుల పునరుద్ధరణ, రీసైక్లింగ్ మరియు అప్‌సైక్లింగ్‌లో స్వయం ఉపాధి కార్యకలాపాలు,పర్యావరణ సంబంధిత సమస్యలకు పరిష్కారాలను కనుగొనడానికి యువత కోసం నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లు, ఆవిష్కరణల సవాళ్లు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పాటిస్తూ ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి స్వస్తి పలికి పర్యావరణహితమైన వస్తువులను వినియోగించుకుంటూ విశాఖ నగర పరిశుభ్రతకు అభివృద్ధికి సహకరించాలని మేయర్ విశాఖ నగర ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అందరితో కలిసి నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు వ్యర్థాలు సేకరణ, రవాణా వనరుల పునరుద్ధరణ రీసైక్లింగ్ చేయడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు .నగరంలో వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా చిన్నచిన్న స్మాల్ స్కేల్ ప్లాంట్లు పెట్టుకోవడానికి అవకాశం ఉందని మనం ఎన్నో ఎలక్ట్రికల్ పరికరాలు, మెటల్స్ పడవేస్తున్నామని వాటిని రీసైకిలింగ్ చేసి రియూజ్ చేయవచ్చునని ఆ విధమైన ఆలోచన అందరూ కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. తదుపరి జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పనికిరాని వ్యర్థాలను, ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం, వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పచ్చని పర్యావరణం, ఆర్థిక అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు . విశాఖ నగరంలో శుద్ధి చేసిన నీటిని సరఫరా చేయటం ద్వారా దేశంలోనే విశాఖ ఐదవ స్థానంలో ఉందన్నారు. స్టార్ట్ అప్ ఇండియా ప్రోగ్రాం , అలాగే ఎం ఎస్ ఎం ఈ లో శిక్షణ ఇవ్వడం ద్వారా క్యాపిటల్ సబ్సిడీ ,లోన్ సబ్సిడీ పథకం తీసుకురావడం జరిగిందన్నారు .ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్తీ బిజిలి యోజన పథకం ద్వారా ప్రతి ఒక్క ఇంటికి సోలార్ కనెక్షన్ ఇవ్వడం ద్వారా ఆర్థిక అధిక అభివృద్ధి జరుగుతుందన్నారు. పర్యావరణ రంగాలలో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు ద్వారా ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చునని, ఉపాధి అవకాశాలను యువత పొందవచ్చునన్నారు. "పచ్చదనాన్ని పెంచుకుందాం, డబ్బు ఆదా చేద్దాం, పర్యావరణాన్ని కాపాడటంతో పాటు ఆదాయాన్ని సంపాదిద్దాం, పచ్చని నైపుణ్యాలను పెంచుకుందాం, మంచి భవిష్యత్తును నిర్మించుకుందాం అని స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ధ్యేయంగా కమిషనర్ ప్రజలకు,యువతకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్ ఎస్ వర్మ, జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ శివప్రసాద్, సహాయ వైద్యాధికారి బి .ప్రసాదరావు, ఏపీడీలు, సచివాలయ వార్డు కార్యదర్శులు, పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్న సన్నిధిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి. విశ్వనాథన్

- ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అధికారులు
- వేద మంత్రోచ్ఛారణలతో 'వేద ఆశీర్వచనంలతో న్యాయమూర్తి కి అందించారు





**సింహాచలం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.వి. విశ్వనాథన్ శనివారం సింహాచల పుణ్యక్షేత్రాన్ని సందర్శించారు.అనంతరం శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు.రాష్ట్ర అతిథి హొదాలో ఆలయానికి విచ్చేసిన ఆయనకు అధికారులు ప్రోటోకాల్ ప్రకారం ఘన స్వాగతం పలికారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. సుజాత ఆదేశాల మేరకు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు, పర్యవేక్షణ అధికారి కె. వెంకటేశ్వరరావు, న్యాయమూర్తి పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానం పలికారు.ఆలయ సంప్రదాయం ప్రకారం, న్యాయమూర్తి కు ముందుగా భక్తుల కోర్కెలు తీర్చే 'కప్పస్తంభాన్ని' ఆలింగనం చేసుకున్నారు.అనంతరం అంతరాలయంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామివారి ప్రాశస్త్యాన్ని వివరించారు.ఆలయ మండపంలో వేద పండితులు ఆయనకు వేద మంత్రోచ్ఛారణలతో 'వేద ఆశీర్వచనం' అందజేశారు.ఈ సందర్భంగా ఏఈఓ తిరుమలేశ్వరరావు న్యాయమూర్తిని స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, జ్ఞాపికగా స్వామివారి దివ్య పటాన్ని మరియు ప్రసాదాలను అందజేశారు.న్యాయమూర్తి పర్యటన దృష్ట్యా గోపాలపట్నం పోలీస్ సిఐ సన్యాసినాయుడు మరియు ట్రాఫిక్ పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. సుఖమయ దర్శనం కోసం ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వీరితో పీఆర్వో నాయుడు, మరియు సీనియర్ సహాయకులు సూర్యనారాయణ ఉన్నారు.

# సింహగిరిపై భారత్ క్రికెటర్ సందడి

- స్వామివారిని దర్శించుకున్న శ్రీ చరణి

**సింహాచలం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** భారత యువ క్రికెటర్ శ్రీచరణి శనివారం సింహాచల క్షేత్రాన్ని సందర్శించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయానికి చేరుకున్న క్రికెటర్ శ్రీచరణి కు ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు.ఆలయ సంప్రదాయాలను అనుసరిస్తూ, శ్రీచరణి ముందుగా భక్తుల నమ్మకమైన 'కప్పస్తంభాన్ని' ఆలింగనం చేసుకున్నారు.అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి విశిష్టతను ఆమెకు వివరించారు.దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు ఆమెకి వేద మంత్రోచ్ఛారణలతో 'వేద ఆశీర్వచనం' అందజేశారు.ఈ సందర్భంగా



ఏఈఓ కె. తిరుమలేశ్వరరావు శ్రీచరణి కు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, ఆలయ ప్రసాదాలను అందజేశారు. భారత జట్టులో రాణించి దేశానికి మరిన్ని విజయాలు అందించాలని ఆలయ పండితులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ప్రాపర్టీ ఎక్స్‌పోలో గృహ కొనుగోలుదారుల ఆసక్తి



**విశాఖపట్నం, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** 11వ క్రెడాయ్ ప్రాపర్టీ ఎక్స్‌పో రెండో రోజున సందర్శకులతో కిటకిటలాడింది. గృహ కొనుగోలుదారులు, పెట్టుబడిదారులు పెద్ద సంఖ్యలో హాజరై నివాస, వాణిజ్య ప్రాజెక్టులను పరిశీలించారు. ఒకే వేదికపై విభిన్న ప్రాజెక్టులను పోల్చుకోవడంతో పాటు డెవలపర్లు, బ్యాంకర్లు, రియల్ ఎస్టేట్ నిపుణులతో నేరుగా చర్చించారు. ఎక్స్‌పోకు తుది వినియోగదారులు, పెట్టుబడిదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందని నిర్వాహకులు తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీ ఇపిడిసిఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పృథ్వీ తేజ్ ఇమ్మడి, విద్యుత్ ఖర్చులను తగ్గించి గృహ ఇంధన భద్రతను పెంచే పరిష్కారం రూఫ్‌టాప్ సోలార్ అని తెలిపారు. పీఎం సూర్య ఘర్: ముఫ్ట్ బిజిలి యోజన ద్వారా ఒకసారి పెట్టుబడి పెడితే సుమారు 20 సంవత్సరాల పాటు విద్యుత్ అవసరాలు తీర్చుకోవచ్చని, మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపి ఆదాయం పొందవచ్చని చెప్పారు. ఈ పథకం కింద ప్రత్యక్ష సబ్సిడీలు, నెలకు 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, డైరెక్ట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని పేర్కొన్నారు. రూఫ్‌టాప్ సోలార్‌కు రూ.78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.పరిధిలోని 11 జిల్లాల్లో సుమారు 31 వేల గృహాలు దాదాపు 100 మెగావాట్ల సామర్థ్యంతో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేసుకున్నాయని, ఇందులో విశాఖపట్నంలోనే సుమారు 4,500 గృహాలు ఉన్నాయని వెల్లడించారు. ఎక్స్‌పోలో జరిగిన ప్యానెల్ చర్చలో గృహ రుణాలు, అర్హతలు, తిరిగి చెల్లింపు విధానం, నిర్మాణ నాణ్యతపై చర్చించారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సహా పలు బ్యాంకులు వడ్డీ రేట్లు, వేగవంతమైన రుణ ఆమోదాలు, ప్రత్యేక ఎక్స్‌పో ఆఫర్లను ప్రకటించాయి. సరఫరాదారులు నాణ్యత పెంచే పరిష్కారాలను ప్రదర్శించగా, డెవలపర్లు అభివృద్ధి చెందుతున్న వృద్ధి కారిడార్‌లలో ఆమోదం పొందిన ప్రాజెక్టులను వివరించారు. విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు అనుమతులను వేగవంతం చేసే చర్యలు, అభివృద్ధి ప్రాధాన్యతలను వివరించారు. దీంతో నగర రియల్ ఎస్టేట్ భవిష్యత్తుపై విశ్వాసం పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు తొలిసారి గృహం కొనుగోలు చేసే వారు వేదిక వద్దే సూత్రప్రాయ గృహ రుణ ఆమోదాలు పొందారు.

# త్వరితగతి సేవలకు అంగన్వాడీలకు 5జి చరవాణిలు పంపిణీ




**కోటబొమ్మాళి, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు మరింత వేగంగా, సమర్థవంతంగా సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు 5జీ చరవాణిలు అందిస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. కోటబొమ్మాళి ఎన్టీఆర్ భవన్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్లకు 5జీ చరవాణిలు మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లకు రూ.75 కోట్ల వ్యయంతో 5జీ ఫోన్లు అందిస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం అందించిన 4జీ ఫోన్లు సరిగా పనిచేయక అంగన్వాడీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆ సమస్యను గుర్తించిన కూటమి ప్రభుత్వం ఆధునిక సాంకేతికతతో కూడిన 5జీ నెట్‌వర్క్ ఫోన్లను పంపిణీ చేస్తోందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు నమ్మకం, విశ్వాసంతో తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం, పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు.ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంగన్వాడీ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా చిన్నారులకు విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపట్టామని, గత వైసీపీ ప్రభుత్వం అంగన్వాడీ వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. అంగన్వాడీ ఉద్యోగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వేతనాలు పెంచామని గుర్తు చేశారు. రూ.10 వేల కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరిస్తామని వెల్లడించారు. కేంద్రాలకు వచ్చే చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.

**పల్స్ పోలియో విజయవంతం చేయాలి:**

ఈనెల 21న రాష్ట్రవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని వీటి కొరకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. డీఎంహెచ్‌వోలు, ఇమ్యూనైజేషన్ అధికారులు, ఇతర వైద్యాధికారుల ఆధ్వర్యంలో జిల్లా, మండల, పట్టణ, గ్రామీణ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయి సిబ్బందిని అప్రమత్తం చేయాలని ఆదేశించారు. 21న పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలకు 22, 23 తేదీల్లో ఇంటింటికి వెళ్లి చుక్కలు వేయడానికి ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణమూర్తి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ తో పలాస ఎమ్మెల్యే శిరీష భేటీ



**పలాస, డిసెంబర్ 20, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష భేటీ అయ్యారు.మంగళగిరి లో గల మంత్రి క్యాంప్ కార్యాలయంలో పలాస నియోజకవర్గ తెదేపా సమన్వయకర్త వెంకన్న చౌదరితో కలిసి ఎమ్మెల్యే శిరీష శనివారం మంత్రి లోకేష్ ను కలిశారు.ఈ సందర్భంగా పలాస నియోజకవర్గంలో గల పలు సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.ఇటీవల ఎమ్మెల్యే శిరీష ప్రారంభించిన వాట్సాప్ గవర్నెన్స్ అంశాన్ని మంత్రి లోకేష్ తెలుసుకొని ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్ పలాస నియోజకవర్గంలో గల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.